తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
16-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 75, పేజీలు : 10+4 వెల : 8.00





పూర్తిగా కాలిన బస్సు

# టైరు పేలి బస్సు దగ్ధం: ప్రయాణికులు క్షేమం

**శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శింగనమల మరువకొమ్మ సమీపంలో శనివారం తెల్లవారు జామున ఒక ప్రైవేట్ బస్సు టైరు పేలి పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికుల తెలిపిన వివరాల మేరకు.. బెంగుళూరు నుంచి బనగానపల్లికి వెళ్తుండగా శింగనమల పరిధిలో తాడిపత్రి ప్రదాన రహదారిపై అకస్మాత్తుగా టైరు అంటుకోవడంతో బస్సు డ్రైవర్ గమనించి తెల్లవారు జామున 3:45 సమయంలో బస్సులో ఉన్న 29 మంది ప్రయాణికులను సురక్షితంగా బస్సు నుంచి దించేశారు. అనంతరం ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు.

# సిఎం జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారు..

≫ సిఎం జగన్‌కు దమ్ముంది,తన పాలనపై నమ్మకం ఉందందన్నారు. అందుకే ఏడు లక్షల మంది సర్వేలో పాల్గొంటున్నా రన్నారు. ప్రజలంతా మాప్రభుత్వానికి మద్దతు తెలపుతున్నారన్నారు.గృహసారధులు జగనన్న సైనికుల మాదిరిగా పని చేస్తున్నారన్నారు.సీఎం జగన్ మీదనమ్మకంతో అన్ని వర్గాల వారు ఉన్నారన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ పట్ల ప్రజల్లో మంచి నమ్మకం ఉందన్నారు.వాలంటీర్ల సేవలను వారు మెచ్చుకుంటున్నారన్నారు.గతంలో ఏఆఫీసు చుట్టూ తిరిగినా పనిజరగలేదని ప్రజలు చెప్తున్నా రన్నారు. జగనన్న పాలనలో గడప దాటకుండానే అన్ని పనులు వాలంటీర్లు ద్వారా జరుగుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.జగనన్న స్టిక్కర్లు మీద చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇక్కడ కూడా కుళ్ళుతో పడిచస్తున్నారన్నారు.ఓ 10ఇళ్ళకు టీడీపీ, జనసేన కార్యకర్తలు వెళ్ళి స్టిక్కర్లు అంటించి. వాటిని తమ ప్రసారమాధ్యమాల్లో చూపించి విషప్రచారానికి పాల్పడుతున్నారు.తమ సెల్ఫ్‌గోల్‌ను తామే చేసుకుంటున్నారన్నారు.రాష్ట్రానికి పట్టిన రాచపుండు చంద్రబాబు అన్నారు.ఓటుకు నోటు కేసులో ఇరుక్కుని హైదరాబాద్‌నుంచి పారిపోయి వచ్చాడన్నారు.యువతకు నిరుద్యోగ భృతి,రైతులకు రుణమాఫీ పేరుతో మోసం చేసాడన్నారు.జగన్ తనపాలనలో అందరికి న్యాయం చేసాడన్నారు.అందుకే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు.

# గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మాద్ హత్య

## ఆస్పత్రికి తీసుకెళ్తుండగా ఆగంతకుల కాల్పులు : ముగ్గురు షూటర్ల అరెస్ట్

**లఖ్నో, ఏప్రిల్ 15:** ఉత్తర్‌ప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్య కేసులో నిందితుడు గ్యాంగ్‌స్టర్ అతీక్‌అహ్మద్ హత్యకు గురయ్యాడు. అతీక్‌తోపాటు అతని సోదరుడు అష్రఫ్‌ను కూడా ఆగంతకులు కాల్చి చంపారు. జైలు నుంచి మెడికల్ చెకప్ కోసం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా..గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం ఈ సంఘటన జరిగింది. కాల్పులు జరిపిన ముగ్గురు షూటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో మాన్‌సింగ్ అనే పోలీస్ కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అతీక్ కుమారుడు అసద్‌ను గురువారం పోలీసులు ఎన్‌కౌంటర్‌లో హతమార్చిన విషయం తెలిసిందే. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో అతీక్ అహ్మద్ కుమారుడు అసద్‌తోపాటు అతీక్ అనుచరుడు గుల్హామ్ కూడా హతమయ్యాడు. ఝాన్సీలో రాష్ట్ర స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టిఎఫ్) పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో వారిద్దరూ హతమయ్యారు. ఆ సమయంలో అతీక్ అహ్మద్‌ను ప్రయాగ్‌రాజ్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు.

# రాష్ట్రంలో 3ఐటి కాన్సెప్ట్ సిటీలు

≫ జాతీయ స్థాయిలో కీలక గుర్తింపును పొందామన్నారు.ఎలక్ట్రానిక్స్ రంగంలోను మంచి ఫలితాలను సాధించే దిశలో మనం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.కొపర్తి ఎలక్ట్రానిక్ పార్కును వేగవంతంగా అభివృద్ధి చేసే దిశలో కార్యాచరణ ఉండాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రం నుంచి ఐటీ నిపుణులను, ఎలక్ట్రానిక్స్‌లో నిష్ణాతులను జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో కార్పొరేట్ రంగాలు గుర్తించే రీతిలో తీర్చిదిద్దాల్సి వుందన్నారు.దీంతో పాటుగా రాష్ట్రీయ మార్కెటింగ్ పెరగాలన్నారు.తద్వారా రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి చెందడం జరుగుతుం దన్నారు.మన యువతకు అనుహ్యంగా ఉపాధిరంగంలో గుర్తింపు లభిస్తోందన్నారు.ఈ క్రమంలో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్ విస్తృతి చెందాలన్నారు.అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు.గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ,కొత్తగా వస్తున్న ఐటీ,ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించే దిశలో ఏర్పాట్లు జరగాలన్నారు.ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణలో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు.గ్రామంలోని సచివాలయాలు, ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు.దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు.గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థనుపూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబటి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు.అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్కు ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ వరకు .సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కెబుల్ తీసుకుని వెళ్ళేవిధంగా ఆలోచన చేసి ముందుకు సాగాలన్నారు. విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్, ఆర్టిపియల్ ఇంటిలిజెన్స్.క్లౌడ్‌కంప్యూటింగ్,బ్లాక్ చైన్ టెక్నాలాజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం,నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు.దేశంలోనిఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు తెలిపారు.

# పద్మావతి వైద్యకళాశాల అభివృద్ధికి రూ.53.62కోట్లు

≫ఈ అనుమతి 2020 జనవరికి ముగిసిం దన్నారు. రెన్యువల్ చేసుకోవడానికి టిటిడి దరఖాస్తుచేసింది. ఎప్‌సిఆర్ఎ,రాష్ట్ర దేవాదాయశాఖ చట్టాల మధ్యఉన్న సాంకేతిక కారణాల వల్ల విరాళాల డిపాజిట్లపై వచ్చే వడ్డీని చూపించడంలో కొన్ని అభ్యంతరాలు తెలిపారు. ఇది సాంకేతిక కారణమని, లైసెన్స్ రెన్యూవల్‌కు చెల్లించిన 3కోట్ల రూపాయలు నిధులను తిరిగి పొందడానికి కేంద్ర హోంశాఖ ద్వారా కృషి చేస్తున్నామని ఛైర్మన్ వివరించారు. ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మేనెల 3నుండి 13వతేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇక టిటిడి అవసరాలకు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 12రకాల ఉత్పత్తులతో శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యం సమర్పించడం జరుగుతోందన్నారు. ఇకపై నిత్యాన్నప్రసాదాలకు ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల ఉత్పత్తులు కొనుగోలు చేస్తామని, ఇందుకు ధరల నిర్ణయంపై రైతుసాధికారసంస్థ, మార్క్‌ఫెడ్‌తో చర్చించేందుకు టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సనత్‌కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కమిటీ ఏర్పాటు చేశారు. వేసవిలో భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు వస్తారని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. వేసవి సెలవుల్లో సామాన్యభక్తులకు సర్వదర్శనం సంతృప్తికరంగా కల్పించడమే తమ ధ్యేయమని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూ సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు కేటాయింపు కుదిస్తామన్నారు. తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతువారధి పనులకు ఇప్పటివరకు టిటిడి వాటాగా 287కోట్ల రూపాయలు విడుదలచేశామని, అవసరమైన నిధులను మంజూరుచేయడానికి బోర్డు ఆమోదించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డితెలిపారు. జూన్‌నెల 15తేదీకి శ్రీనివాససేతు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# బిజెపిని ఓడించడమే అసలైన దేశభక్తి

≫మ్యానికి నాలుగు మూల స్తంభాలైన లౌకిక వాదం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం అనే ఈ నాలుగు అంశాలకు ముప్పు వాటిల్లిందని చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన గవర్నర్ వ్యవస్థ, సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వంటి వ్యవస్థలను రాజకీయ అంగాలుగా మారిపోయాయని చెప్పారు. తమకు అనుకూలంగా ఎవరు లేకపోయినా వారికి వ్యతిరేకంగా ఇవి పనిచేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను సైతం బిజెపిపై వాటిని వినియోగించుకుని తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కర్ణాటక, గోవా, మధ్యప్రదేశ్,

మహారాష్ట్ర రాష్ట్రాల్లో మైనార్టీ ప్రభుత్వంగా ఉన్నప్పటికీ ఇతర పార్టీల నేతలను తీసుకుని అధికార పగ్గాలను చేపట్టిందని గుర్తు చేశారు. ఆర్థిక విధానాల్లోనూ కేంద్రం పేదలకు కొట్టి పెద్దలకు కట్టబెట్టే చర్యలు చేపడుతోందని విమర్శించారు. పేదలపైన భారాలు పెంచుతూ కార్పొరేట్ సంస్థలకు ఈ ఏడు సంవత్సరాల కాలంలో రూ.11 లక్షల కోట్లు మాఫీ చేసిందని గుర్తు చేశారు. పేదల ఆదాయాలు గణనీయంగా పడిపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఎనిమిది సంవత్సరాల్లో ఒకసారి కూడా కనీస వేతనాల్లో పెరుగుదల లేదని చెప్పారు. నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోయిం దన్నారు. ఇంత పెద్ద ఎత్తున అసమానతలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ప్రజల మధ్య మత విద్వేషాన్ని రగిల్చే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోందన్నారు. కర్ణాటకలోనూ ఇదే రకంగా మత విద్వేషాగ్నిని రగిల్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే బిజెపిని ఓడించడమే మార్గమని చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఉమేష్, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు వరలక్ష్మి, ప్రకాష్, చిక్‌బళ్లాపురం, జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 284236
2nd Prize Rs.7000/- 43196
3rd Prize Rs.3500/-
09979 22083 28343 47577 49643
52776 70999 85321 96320 99215
4th Prize Rs.200/-
0036 3368 4292 4376 4612 5135 8334
9143 9441 9535
5th Prize Rs.100/-
0627 2608 4076 4299 5037 5695 8139
8706 9151 9518
6th Prize Rs.50/-
0156 1837 3347 4802 6145 8145 9141
0278 1979 3354 5006 6341 8201 9164
0358 2047 3417 5070 6497 8265 9228
0559 2069 3423 5186 6712 8363 9350
0565 2156 3455 5374 6834 8434 9529
0648 2344 3537 5407 7504 8482 9533
0706 2401 3684 5562 7539 8615 9553
0928 2576 3781 5581 7575 8648 9614
1165 2578 3802 5584 7596 8697 9803
1353 2649 3845 5698 7605 8727 9868
1542 2898 3847 5703 7926 8901
1562 3013 4022 5790 7928 8914
1660 3092 4476 6032 8000 9080
1806 3228 4560 6049 8022 9113
1811 3241 4708 6109 8031 9120

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 128648
2nd Prize Rs.7000/- 46057
3rd Prize Rs.3500/-
05405 05847 12004 13842 30503
32227 32414 54142 67308 87338
4th Prize Rs.200/-
0960 1628 1861 2887 2940 3869 7085
8363 8677 9812
5th Prize Rs.100/-
1229 2573 3299 3478 3958 5020 6525
8546 9212 9298
6th Prize Rs.50/-
0224 2111 3317 5475 6567 8049 9232
0310 2174 3350 5484 6596 8105 9236
0752 2274 3601 5486 6614 8239 9328
0772 2334 3762 5602 6701 8334 9337
0983 2473 4088 5784 6823 8385 9395
1081 2581 4129 5901 7166 8399 9508
1194 2596 4179 5948 7227 8443 9526
1292 2635 4587 6141 7249 8516 9635
1380 2706 4620 6174 7365 8767 9893
1406 2782 4632 6219 7416 8790 9955
1496 2800 4709 6298 7440 8854
1504 2841 4744 6329 7502 8967
1571 2909 5041 6403 7581 8981
1783 2982 5181 6457 7607 9014
2100 3129 5189 6516 7617 9120

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 314795
2nd Prize Rs.7000/- 20227
3rd Prize Rs.3500/-
14032 16730 27586 28385 57819
58224 60307 65826 83786 93931
4th Prize Rs.200/-
1253 3474 3950 4804 6462 6467 7987
8324 9016 9412
5th Prize Rs.100/-
0478 0951 2406 2876 3250 5458 5985
6342 7034 7387
6th Prize Rs.50/-
0012 1207 2018 3811 5126 7424 8762
0271 1278 2037 3840 5177 7530 8993
0327 1301 2133 3851 5263 7581 8995
0379 1316 2183 3874 5349 7607 9049
0422 1362 2300 3903 5635 7728 9072
0429 1363 2449 4023 5793 7944 9155
0454 1588 2453 4098 5921 7997 9272
0625 1597 2505 4124 6128 8104 9695
0655 1624 2590 4265 6172 8226 9809
0752 1639 2638 4288 6186 8274 9966
0810 1654 2713 4811 6279 8280
0831 1745 2854 4854 6331 8334
0890 1866 3344 4960 6337 8338
0938 1921 3525 5084 6831 8353
1097 1986 3710 5100 6918 8535

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 573587
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
04215 23877 35193 35479 44005
58381 59353 65490 69976 95111
4th Prize Rs.200/-
0038 0089 0816 1863 5969 6850 8418
8939 9078 9334
5th Prize Rs.100/-
0278 0559 2415 2486 3110 5272 6527
6948 7550 8093
6th Prize Rs.50/-
0033 2124 3913 5126 5966 7455 9159
0035 2125 4033 5241 6272 7888 9347
0252 2387 4223 5291 6285 8022 9437
0462 2431 4266 5312 6414 8181 9463
0499 2446 4454 5361 6490 8189 9569
0728 2641 4532 5414 6565 8343 9596
1025 2648 4560 5429 6899 8359 9653
1079 2669 4591 5486 7057 8395 9674
1184 2825 4606 5528 7075 8762 9808
1222 2968 4648 5538 7149 8844 9943
1600 3029 4659 5552 7163 8884
1662 3364 4866 5617 7193 8979
1677 3641 5038 5683 7278 8982
1897 3788 5061 5685 7371 9077
1940 3814 5117 5783 7447 9094

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 452639
2nd Prize Rs.7000/- 42503
3rd Prize Rs.3500/-
08394 34930 59450 66614 69906
72262 73097 78604 79202 94819
4th Prize Rs.200/-
0388 1447 3201 4701 6317 6645 6859
7252 7735 9313
5th Prize Rs.100/-
1631 1804 2939 4055 5399 5814 6402
6628 6896 8879
6th Prize Rs.50/-
0032 1140 2574 4438 6558 7634 8453
0064 1232 2805 4461 6562 7643 8531
0110 1285 2847 4480 6564 7676 8692
0329 1437 3136 4672 6617 7717 8761
0449 1784 3643 4700 6664 7789 9271
0494 1794 3651 4808 6832 7847 9395
0554 1855 3668 4813 6854 7852 9423
0570 1936 3705 4847 6934 7853 9620
0638 2014 3719 4975 7308 7880 9649
0652 2015 3818 5089 7407 7948 9995
0733 2125 3908 5119 7546 7952
0747 2185 4107 5149 7553 8183
0832 2214 4138 5312 7555 8187
0879 2368 4396 5603 7570 8368
1085 2490 4404 5896 7614 8382

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 827452
2nd Prize Rs.7000/- 46715
3rd Prize Rs.3500/-
01315 12109 13912 30530 39253
46251 59689 80210 90244 95156
4th Prize Rs.200/-
0475 0776 1303 2699 5391 5625 6687
7441 8604 9902
5th Prize Rs.100/-
0401 1515 2307 4153 7321 8260 8523
8634 9089 9622
6th Prize Rs.50/-
0138 1928 3018 4784 6169 7391 8253
0166 2000 3085 4847 6184 7410 8450
0221 2034 3117 4969 6254 7467 8589
0335 2072 3186 5061 6277 7482 8639
0511 2134 3352 5063 6365 7526 8830
0575 2191 3368 5222 6373 7678 9017
0647 2237 3605 5229 6505 7682 9235
0674 2396 3818 5407 6837 7768 9609
0750 2491 4122 5469 6842 7804 9859
0899 2564 4355 5518 6871 7818 9914
1418 2642 4403 5525 6905 7906
1477 2644 4518 5667 6960 7965
1634 2696 4536 6008 7043 8073
1677 2773 4634 6135 7155 8117
1766 3010 4732 6138 7192 8161

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 985175
2nd Prize Rs.7000/- 88304
3rd Prize Rs.3500/-
03157 36916 39360 64964 69087
72191 77324 78849 89883 94659
4th Prize Rs.200/-
0780 0830 1839 2179 3208 3714 4501
7079 7085 9922
5th Prize Rs.100/-
1022 1203 1822 3389 3816 3941 4235
4653 8242 8806
6th Prize Rs.50/-
0026 1255 2848 4296 5819 7883 9201
0108 1353 3134 4339 5853 8016 9233
0274 1385 3172 4489 5869 8051 9256
0275 1631 3262 4601 6620 8153 9392
0308 1709 3267 4691 7041 8160 9444
0369 1730 3299 4711 7083 8364 9482
0439 1752 3374 4830 7119 8435 9623
0717 2065 3394 4891 7155 8711 9631
0720 2076 3674 5027 7361 8794 9701
0824 2099 3696 5051 7406 8846 9815
0919 2538 3819 5117 7532 8866
0959 2611 3942 5192 7657 8994
0987 2612 4046 5200 7765 9112
1071 2661 4081 5236 7815 9178
1121 2843 4176 5465 7860 9184

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 551760
2nd Prize Rs.7000/- 81885
3rd Prize Rs.3500/-
00537 04022 16605 31008 39346
39459 55939 69023 85406 97483
4th Prize Rs.200/-
0206 2331 3656 4381 4724 6317 6416
6708 7050 8674
5th Prize Rs.100/-
0525 1489 4632 4877 5612 5778 8004
8722 9084 9365
6th Prize Rs.50/-
0376 1555 2919 3909 5169 7585 9136
0500 1560 3185 4203 5362 7640 9168
0514 1608 3213 4332 5450 7691 9292
0587 1920 3248 4343 5657 7727 9298
0672 2361 3397 4449 5686 7765 9379
0817 2362 3471 4506 5713 7775 9394
0850 2435 3513 4575 5826 7800 9457
0887 2500 3520 4642 5899 7874 9709
1002 2645 3526 4666 5991 8329 9981
1011 2754 3570 4829 6105 8822 9984
1064 2774 3576 4845 6581 8844
1074 2794 3595 4952 6632 8857
1126 2800 3642 4958 6900 8871
1349 2812 3764 5097 7006 8885
1453 2857 3797 5129 7154 9114

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 858544
2nd Prize Rs.7000/- 77965
3rd Prize Rs.3500/-
09376 29119 34360 61641 76447
87429 87793 89410 92121 98339
4th Prize Rs.200/-
0257 4083 4454 5525 6496 6527 7971
8040 9341 9525
5th Prize Rs.100/-
0518 2702 3502 3562 3817 4189 6735
7575 7997 8787
6th Prize Rs.50/-
0027 2152 3077 5216 6082 7377 9031
0118 2271 3139 5228 6123 7531 9092
0211 2495 3207 5424 6137 7973 9108
0230 2501 3305 5465 6429 8026 9134
0260 2528 3439 5470 6467 8080 9136
0349 2554 3653 5552 6534 8166 9385
0672 2610 3803 5571 6721 8171 9396
0865 2619 4064 5611 6738 8211 9507
0937 2669 4115 5639 6787 8308 9929
1203 2706 4574 5715 6857 8399 9954
1240 2906 4644 5781 7024 8468
1795 2952 4704 5907 7028 8566
1910 2997 4733 5934 7097 8577
2073 3005 4852 5980 7152 8630
2122 3058 5141 6046 7187 8676

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 734204
2nd Prize Rs.7000/- 46668
3rd Prize Rs.3500/-
06998 08168 09985 28402 29278
37186 39279 49941 56078 65008
4th Prize Rs.200/-
1314 1735 2094 2239 3987 6661 6688
7440 8176 8618
5th Prize Rs.100/-
0352 1969 2127 4177 4396 4699 7421
7874 8232 9026
6th Prize Rs.50/-
0029 1586 3114 4250 5588 6921 8735
0038 1685 3118 4335 5686 7005 8862
0146 1881 3122 4439 5721 7042 8872
0276 2132 3155 4549 5778 7355 8906
0319 2143 3258 4740 5790 7373 8908
0431 2191 3317 4758 6184 7523 9081
0566 2300 3363 4796 6270 7891 9354
0819 2401 3497 4799 6400 7897 9730
0870 2516 3596 4916 6422 7973 9890
0913 2552 3662 5054 6495 7975 9983
1283 2606 3712 5108 6581 8018
1467 2754 3725 5118 6585 8085
1484 2773 3772 5124 6655 8334
1486 2944 3927 5283 6818 8355
1517 2997 4037 5291 6891 8651

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 735809
2nd Prize Rs.7000/- 81719
3rd Prize Rs.3500/-
13665 24619 35348 46707 57513
68206 79519 79919 81428 92135
4th Prize Rs.200/-
2362 2429 3018 3800 4383 5848 5913
5987 6803 7050
5th Prize Rs.100/-
0485 1101 1650 2454 2716 3039 3717
4086 8564 9219
6th Prize Rs.50/-
0002 1114 2223 4023 6031 7696 8882
0005 1239 2236 4031 6140 7748 8920
0212 1468 2329 4188 6172 8058 8943
0428 1486 2334 4223 6689 8068 8984
0433 1488 2440 4224 6784 8074 9114
0651 1539 2534 4357 6796 8211 9277
0661 1636 2755 4663 6832 8281 9305
0668 1711 2978 4721 6961 8373 9729
0688 1764 3456 4986 7065 8379 9940
0689 1770 3489 5045 7257 8470 9944
0776 1829 3597 5395 7327 8496
0795 1899 3720 5738 7348 8508
0866 2109 3757 5866 7427 8574
0872 2147 3758 5916 7562 8694
0891 2210 3780 6018 7591 8751

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 434826
2nd Prize Rs.7000/- 67607
3rd Prize Rs.3500/-
12670 23275 23601 34569 45121
56522 56877 78322 89631 91332
4th Prize Rs.200/-
1256 1966 2972 3240 3548 4872 6856
7735 8226 9838
5th Prize Rs.100/-
0415 1101 1489 2907 3798 5709 5986
6167 6861 9255
6th Prize Rs.50/-
0229 1632 2865 4342 6357 7723 8864
0327 1730 2947 4398 6560 7728 8869
0403 1751 3017 4746 6770 7803 8995
0446 1777 3128 4787 6880 8052 9077
0465 1795 3132 5236 6889 8135 9387
0662 1846 3136 5265 6977 8194 9571
0856 1938 3201 5284 6993 8218 9638
0921 2354 3284 5399 7017 8295 9816
0967 2361 3421 5447 7032 8390 9849
1012 2445 3441 5570 7365 8397 9951
1064 2512 3461 5573 7394 8466
1089 2564 3937 5611 7415 8474
1440 2596 3965 5644 7460 8624
1511 2659 4301 5933 7467 8703
1619 2792 4321 5975 7623 8760

# బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి... హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్15:** హైదరాబాద్ నగరం నడిబొడ్డున అత్యంత ఎత్తైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తూ... దేశ వ్యాప్తంగా ప్రశంసల పరంపర కొనసాగుతుంది. బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగి ఒక్కరోజైనా కాలేదు. ఇంతలో అవార్డును సొంతం చేసుకుంది. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నమోదు అయింది. ఇందుకు సంబంధించిన సర్టిఫికేట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేరు మీద రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సమర్పించారు. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం స్థానం పొందటం అభినందనీయమని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. దేశ,విదేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులు ప్రసార మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు చెబుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ప్రపంచ టూరిజం స్పాట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ,జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ హరిచరణ్, హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ డైరెక్టర్స్ శ్రీకాంత్, సుమన్ పల్లె తదితరులు పాల్గొన్నారు.



# లలితా జ్యుయెలరీలో బ్రహ్మాండమైన వజ్రాభరణాల ఎగ్జిబిషన్

## హైదరాబాద్, సోమాజిగూడలో తయారీ ధరకే వజ్రాభరణాలు, క్యారెట్‌కు రూ.4వేలు తగ్గింపు

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** హైదరాబాద్ కనీవిని ఎరుగని స్థాయిలో అతిపెద్ద వజ్రాభరణాల ప్రదర్శన ఇది బ్రేస్‌లెట్ జుమ్కీలు, ఉంగరాలు, వివాహసెట్ నగలు కొలువుతీరాయి కస్టమర్లు నాణ్యమైన వజ్రా భరణాలను తక్కువధరకు కొనుగోలు చేసేవిధంగా లలితా జ్యువెల్లరి ఈ వెసులుబాటును కల్పిస్తోంది. అరుదైన కలెక్షన్లు కలిగిన ఈ ఎగ్జిబిషన్ మిమ్మల్ని అమితంగా ఆకర్శిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రదర్శన ప్రత్యేక ఏంటంటే వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ. 4వేల తక్కువ అంతేకాకుండా ఇప్పటికే ఉన్న అతి తక్కువ వీఏ ఛార్జీలను ఇంకా తగ్గించాం వీఏ రూ. 999 మాత్రమే చిన్న ఉంగరాలు నుంచి పెద్ద నెక్లెస్ వరకు అలాగే చెవిపోగులనుంచి బ్రెస్‌లెట్ గాజుల వరకు ప్రతి ఆభరణం ఎంతో ప్రత్యేకంగా తయారు చేసినవే హైదరాబాద్ కే మణిమాణిక్యంగా నిలిచే ప్రదర్శన ఇది. అన్ని నగలు వీవీఎస్ 1 క్వాలిటీ మరియు వీవీఎస్ క్వాలిటీతో ఉన్నవే ఈ-ఎఫ్ కలర్‌గ్రేడ్ కలిగినవి జి-హెచ్ వంటి తక్కువ గ్రేడ్ వజ్రాభరణాలను విక్రయించడం లేదు. లలితా జ్యువెల్లరి కస్టమర్ల కోసం స్నేహపూర్వకంగా బై బ్యాక్ పాలసీని అందిస్తోంది. వజ్రాభరణాలను 100 శాతం మార్చుకొవచ్చు. నగలుగా అయితే 90 శాతం నగదుగా 85 శాతం బైబ్యాగ్ వసతి కలదు.

# ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు

≫ అలానే టెక్కలిలో అప్‌షోర్ పనులు పూర్తిగా నిధులు కేటాయింపు, పాతపట్నం పరిధిలో గొట్టా బ్యారేజ్ వద్ద వినియోగించుకునేలా ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసిన వైనం. ఇవన్నీ కూడా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, పిరియా విజయ, పార్టీ పరిశీలకులు, పలు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

**సిఎం పర్యటన విజయంతం చేయాలి:** అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి మరియు ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ పేర్కొన్నారు. ఈ నెల 19న జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద నిర్మించనున్న పోర్టు శంకుస్థాపనకు బుధవారం విచ్చేస్తున్న సంగతి విధితమే. ఇందులో భాగంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా కలెక్టర్, ఎస్పిలతో కలిసి శనివారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, అదనపు ఎస్‌పి టిపి.విఠలేశ్వర్, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్ డాక్టర్ జి.జయదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటియాజమాన్య సంస్థ, మెప్మా పథక సంచాలకులు డాక్టర్ డి.వి. విద్యాసాగర్, జి.వి.చిట్టిరాజు, ఎం.త్రినాధరావు, రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కె.కాంతిమతి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త డాక్టర్ ఆర్.జయప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ కుడికాలువకు నేటి నుంచి నీరు విడుదల

## -మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.. గత నాలుగు రోజులుగా ఈ విషయంపై సిఎం కార్యాలయ అధికారులు, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, తెలంగాణ అధికారులతో చర్చలు జరిపామన్నారు.. రెండు సార్లు సిఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిసి మాట్లాడారన్నారు. పంట ఎండిపోతే, రైతులు ఆవేదన చెందుతారని, రైతుమోము మాడిపోతే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని , రైతుల పక్షపాత ప్రభుత్వం అన్నారు.. రైతులు నష్టపోతే విలవిలలాడతామని అన్నారు. ప్రతిపక్షాలు వ్యక్తిగత విమర్శలు చేశారని ఆయన మండిపడ్డారు..ఆనాటి సిఎం చంద్రబాబు నోటుకు ఓటు కేసులో భయపడి మన భక్కులను వదిలేశారని విమర్శించారు. కొందరు కావాలని విమర్శిస్తున్నట్టు నేను మౌనంగా లేనని, కృష్ణా నీటి విడుదల అనేది రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. నీటి విడుదల కొంత ఇబ్బందికర పరిస్థితులు తలెత్తటంతో చర్చలు సఫలం అవ్వటానికి కొంత సమయం పట్టిందన్నారు. ఎల్లపుడూ రైతులకు అండగా ఉంటామన్నారు.. మంత్రితోపాటు రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్లం విజయభాస్కరరెడ్డి, పార్టీ రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, పల్నాడు జిల్లా వైకాపావాణిజ్యవిభాగం అధ్యక్షుడు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, మర్రి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

# బండి సంజయ్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్15:** తెలంగాణ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. దేశంలోనే అత్యంత ఎత్తులో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకున్న సందర్భంగా బండి చేసిన విమర్శలు అర్థరహితమన్నారు. తనకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక... పిచ్చి పిచ్చి విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. టెన్త్ పేపర్ లీకేజీ ఘటనలో పట్టపగలు పట్టుబడిన దొంగ బండి సంజయ్ అని,దళితుల జనోద్ధారణ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించే నైతిక అర్హత ఆయనకు లేదన్నారు.

## వారం - వర్జ్యం

16-4-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం

చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని

ఏకాదశి సా.05-01; శతభిషం తె.03-11

వర్జ్యం ఉ.11-30 ల 12-59

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సమస్యలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** వృధా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**మిథునం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**సింహం:** విద్యార్థులకు విజయం. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యం.

**ధనుస్సు:** విద్యార్థులకు విజయం. క్రయ-విక్రయాలు యథాతథం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులుంటాయి.

**కుంభం:** పని వత్తిడి ఉంటుంది. శుభ వార్తలు వింటారు.

**మీనం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

16-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 75, పేజీలు : 10+4 వెల : 8.00

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం, 13 మంది మృతి

జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

5లో



## బిజెపిని ఓడించడమే అసలైన దేశభక్తి

### రాజ్యాంగ వ్యవస్థలన్నీ రాజకీయ అంగాలుగా మారాయి

### సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో :** బిజెపి హయాంలో ప్రజాస్వామ్యం రద్దు చేయబడుతోందని సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బిజెపిని ఓడించి దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో జరుగుతున్న అసెంబ్లీ ఎ న్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం ఉదయం బాగేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి డాక్టర్ అనిల్‌కుమార్ సిపిఎం అభ్యర్థిని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బాగే పల్లి పట్టణంలో నేషనల్ కాలేజీ నుంచి కెబిహెచ్(గ్రౌండ్స్) వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనకు నియోజకవర్గం పరిధిలని అనేక గ్రామాల నుంచి పిల్లలు, 80 ఏళ్ల ముసలి వాళ్ల వరకు ఎర్రజెండాలను చేతపట్టుకుని కదం తొక్కారు. సిపిఎంకు జై అంటూ.. అనిల్ కుమార్‌ను గెలిపించుకుందామంటూ నినాదాలుచేస్తూ సాగిన ప్రదర్శనతో బాగేపల్లి పట్టణం ఎరుపెక్కింది. అనంతరం సిపిఎం చిక్‌బళ్లాపూర్ జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో జెడిఎస్ రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి, మహ్మద్ నూరుల్లా సభల్లో పాల్గొని మద్దతునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏచూరి మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో నున్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా రద్దుచేసే విధంగా ముందుకు పోతోందని విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వా

≫2

## రాష్ట్రంలో 3ఐటి కాన్సెప్ట్ సిటీలు

### పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో ఏర్పాటు

### భారీగా పెట్టుబడులకు ముందుకు వస్తున్న దేశ, విదేశీ సంస్థలు

### విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వర్సిటీ నిర్మాణం: సిఎం జగన్



**విజయవాడ.ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో ఐటి కాన్సెప్ట్ సిటీల నిర్మాణానికి సంబంధించి ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం పురోగతి దిశలో ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వీటిలో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై దృష్టి సారిం చింది. విశాఖపట్టణం,తిరుపతి,బెంగుళూరుకు సమీపంలో ఉండే ప్రాం తంలోను ఈ సిటీలు ఏర్పాటు చేస్తున్నారు.రాష్ట్రంలో ఐటిరంగంలో యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేదిశలో మూడు ఐటీ కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు.అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల యువతకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో ఐటి సిటీలను ఏర్పాటు చేస్తున్నారు.ఇందుకు సంబంధించి ఐటి,పారిశ్రామిక రంగా లకు చెందిన అధికారులకు సీఎం జగన్ మౌలికాదేశాలు జారీ చేసారు. విశాఖ నగంలో ఇటీవల రెండురోజుల పాటు జీఐసీ సందర్భంలో పలు రాష్ట్రాలు, దేశాలకు చెందిన సంస్థలు ఐటి రంగంలో పెట్టుబడులకు ముందుకు వచ్చారు.ఆ దిశలో ఆయా సంస్థలు అవగాహన ఒప్పందాలకు సైతం సిద్ధపడ్డాయి, అందువలన ఐటి సిటీలు ఏర్పాటు చేసే మూడు చోట్ల రెండు వేల ఎకరాల విస్తీరణలో స్థలాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులతో ఇంటార్ట్ అయిన సందర్భాలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందించారు.ఈ క్రమంలో అధికారులతో సీఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు.నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు. ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబందించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. ఐటి పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు.అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం అమలు చేస్తున్నామనే విషయం అందరికి తెలియాలన్నారు. వర్క్ ఫ్రం హోమ్ కాన్సెప్ట్‌పై ఇప్పుడు అవరెనెస్ పెరిగిందన్నారు,ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి,సదరు అంశాలను ఏ విధంగా పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు. రాష్ట్రం పారిశ్రామీకంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్నివిధాలుగా సహకారమందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో జీఐసీలో భారీగా పెట్టుబడుల పెట్టేందుకు విదేశీ,దేశీయ సంస్థలు ముందుకు వచ్చాయన్నారు.గ్రీన్ ఎనర్జీ రంగంలోను, ఐటి రంగంలోను,ఇతర ప్రాధాన్యత రంగాల్లో ఎంఓయులు జరిగాయన్నారు. పర్యాటక రంగాల్లోను పెట్టుబడులకు ముందు వచ్చారన్నారు. ఏరంగంతోనైనా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలాజీ రంగం అనుసంధానమయ్యే సందర్భాలున్నాయన్నారు.నూతన పరిశ్రమలో 75శాతం అవకాశాలు స్థానికలకు కల్పిస్తున్నారు.కేంద్రం పారిశ్రామికరణ దిశలో మనం చేస్తున్న కృషిని అభినందించిన విషయాన్ని గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం 45నెలల వ్యవధిలో మనం అనేక రంగాల్లో

≫2



## ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు

### మా విధానంలో మార్పేమీ లేదు

### ప్రజాప్రయోజనాలకే పెద్దపీట

### మీడియాతో మంత్రి బొత్స

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ విషయంలో మా పార్టీ, ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్య నారాయణ స్పష్టం చేశారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని ఆనందమయి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్, శాసనసభాపతి తమ్మినేని సీతారాం, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు హాజరయ్యారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ వద్దని కోరుతూ ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ పలుమార్లు కేంద్రానికి నివేదించారని అన్నారు. పక్క రాష్ట్రం వాళ్లు హడావిడి చేయగానే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గిందంటూ అసత్య ప్రచారాలు చేయడంలో విపక్షాలకు విజ్ఞత ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌పై గతంలో జరిగిన హత్యాయత్నంపై కోడికత్తి పేరుతో చంద్రబాబునాయుడు, ఎల్లోమీడియా మళ్లీ కథలు అల్లి ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. గతంలో చంద్రబాబుపై అలిపిరిలో మావోయిస్టులు దాడి చేశారని చెబితే మేము ఏమైనా కాదన్నామా? మీకు మీరుగా బాంబులు వేయించుకున్నారన్నామా? పదవుల కోసం, అధికారం కోసం కొత్తకథలు అల్లే మీకు ఆ సానుభూతి ఏమైనా పని చేసిందా?అని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తుంటారని ఎవరు తమకు మేలు చేస్తారో? ఎవరు కీడు చేస్తారో వివేకంతో గ్రహించి ఎన్నికల్లో ఓట్లు వేస్తారని అందువల్లే గత ఎన్నికల్లో మీకు ఘోర పరాజయం తప్పలేదన్నారు. భావనపాడు పోర్టుని ఈ ప్రభుత్వం ఆదానికి అప్పగించేస్తోందని ఎల్లో మీడియాలో రాయిస్తున్న రాతలకు చంద్రబాబు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పోర్టు గురించి ఎందుకు బాధ్యతగా ఆలోచించలేదని అన్నారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం ఆలస్యం అవుతుందనే రైతులు ప్రయోజనాల కోసం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయిస్తుంటే దానిపై కూడా అవగాహన లేకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా కలతలతోనే అధికారాన్ని సాధించడానికి అలవాటు పడిపోయిన చంద్రబాబుకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కలవరపాటుకు గురి చేస్తున్నాయని అన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసం నిరుపమానమైనదని, అందువల్లే జగనన్న మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వే అప్రతిహతంగా కొనసాగుతోందని అన్నారు. తమ ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించే కార్యక్రమం ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమే చేస్తుందని కృష్ణదాస్ అన్నారు. అంతకు ముందు పార్టీ ముఖ్యులతో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఈ నెల 19న సిఎం వైఎస్ జగన్ ఈ జిల్లాలో రెండు బృహత్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్నారని అన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి లేదు లేదు అని పదే పదే విపక్షాల ప్రచారం చేస్తున్నాయని, దీనిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇవాళ మనం మాట్లాడకపోతే తప్పు చేసిన వారమవుతామని అన్నారు.ఇప్పటికి జిల్లాలో ఇచ్ఛాపురం మొదలుకుని రణస్థలం వరకు వివిధ రూపాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇచ్ఛాపురంలో డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు, పలాసలో ఢిర్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు,

≫2



## కృష్ణా కలెక్టరుగా పి.రాజాబాబు

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా కలెక్టరుగా పి,రాజాబాబు నియమితులచ్చారు. ఇటీవల ఐఎఎస్ అధికారుల బదిలీల సందర్భంలో విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పని చేస్తున్న రాజాబాబును కృష్ణాజిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసింది.కలెక్టర్‌గా ఆయనకు ఇది తొలిపోస్టింగ్, రాజాబాబు శనివారం మచిలీపట్టణం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత గలకృష్ణాజిల్లా కలెక్టరుగా తొలిసారి బాధ్యతలు తీసుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలైన నవరత్నాలు, సంక్షేమ కార్యక్రమాలుఅమలులో అర్హులందరికి లబ్ది చేకూర్చేలా కృషిచేస్తానన్నారు.ప్రజాప్రతి నిధులు అధికారులను సమన్వయం చేసుకుని కృష్ణాజిల్లా అన్ని రంగాల్లో ఉన్నతస్థానంలో నిలబెట్టుటకు తన శాయశక్తులా కృషిచేస్తామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమరంగాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.

## భావనపాడు పోర్టుతో ఉత్తరాంధ్ర వెలుగులు

### 19న సిఎం జగన్‌చే నిర్మాణ పనులు ప్రారంభం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా భావనపాడు సాగరతీరాన చేపట్టనున్న పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం కానుందని అభివృద్ధి వెలుగులు మరింతగా విరజిమ్ముతాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. పోర్టు నిర్మాణంతో భావనపాడుపోర్టు ఐదు రాష్ట్రాల ఎగుమతులు దిగుమతులకు కేంద్రం కానుందని అన్నారు. తొలిదశలో రూ.4,361,91కోట్ల వ్యయంతో నాలుగు బెర్తులు నిర్మించనున్నట్లు తెలిపారు. దీంతో తొలిదశలో 23.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో పోర్టుపూర్తిస్థాయిలో సేవలందించనుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచే ఈనెల 19 నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. దేశ అత్యుత్తమ పంటల బీమా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని దేశంలో అత్యుత్తమ పంటల బీమా పథకంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ క్రాస్ ప్రామాణికంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమాకింద యూనివర్సిటీలో కవరేజ్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన తెలిపారు.నోటిఫైడ్ పంటలకు 100శాతం బీమా, పంటబీమాలో పూర్తి అంకిత భావంతో జగన్ ప్రభుత్వం సేవలందిస్తోందని అన్నారు. ఏపీ స్ఫూర్తితో జాతీయస్థాయిలో ఫసల్ బీమాలో మార్పులు చేసినట్లు కేంద్రం వెల్లడించిందని అన్నారు. ఇన్నోవేషన్ కేటగిరిలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించినట్లు తెలిపారు.

**గుం టూరు మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి:** గుంటూరు మిర్చికి అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకొని మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డ ఏర్పాటు చేయాలని ఈమేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కోరుతున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. గుంటూరు మిర్చిలో బ్యాడిగి, తేజ, సన్నం రకాలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో రైతుల ఆదాయం 20 శాతం పెరిగిందన్నారు. ప్రత్యేక బోర్డు ఏర్పాటు ద్వారా గుం టూరు మిర్చి అభివృద్ధి ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.



**వడగాలులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:** దేశంలో వివిధ ప్రాంతాల్లో వడగాలులు ఇప్పటికే ప్రభావం చూపుతున్నాయని ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయసాయిరెడ్డి కోరారు. వడదెబ్బ తగలకుండా డాక్టర్లు సూచించిన జాగ్ర త్తలు పాటించాలని ప్రత్యేకించి చిన్నారులు, వయోధికులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

## సిఎం జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారు..

### వాగ్దానాల అమలులో సిఎం మెగా సర్వే చేపట్టారు: మంత్రి రోజా



**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఎంతో విశ్వసనీయత్తో అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దని ఏపీ క్రీడా పర్యాటక,సాంస్కృతిక శాఖల మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేసారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసారు కనుకనే మెగా సర్వేని చేపట్టారన్నారు.ఇందుకు అనుహ్యంగా జనాదరణ లభిస్తోందన్నారు.ఇది చారిత్రాత్మక ప్రజా మద్దతు అన్నారు. విపక్షనేత తమ ప్రభుత్వానికి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేని స్థితిలో ఉన్నాడన్నారు. చంద్రబాబు స్వార్థపరుడు,తన స్వప్రయోజనాలను తప్ప ఇతరు సంక్షేమాన్ని ఆయన ఆకాంక్షిం చడన్నారు. అందుకే ప్రజలు ఆయన తిరస్కరించారన్నారు. భవిష్యత్తులో ఆయన అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు.శనివారం వైఎస్సాసీపీ కేంద్రకార్యాలయంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమంపై జరిగిన మీడియా సమావేశం సందర్భంగా ఆమె పలువురు మహిళా కార్యకర్తలతో ముచ్చటించారు. వారితో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం గురించి ఆరా తీసారు.అనంతరం రోజా మాట్లాడుతూ చంద్రబాబు తన కార్యక్రమాల్లో సీఎం జగన్‌ను ఉద్దేశించి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు.అక్కసుతో పిచ్చిపట్టినట్లు వ్యహరిస్తున్నాడన్నారు.రాష్ట్రానికి పట్టిన దరిద్రం,చీడ ఎవ్వరో ప్రజలకు తెలుసునన్నారు.అందుకే చంద్రబాబును, ఆయన కొడుకును ప్రజలు వదిలించుకున్నారన్నారు. గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలన్నింటి దాదాపుగా సీఎం జగన్ పూర్తి చేసారన్నారు. చంద్రబాబు 2014లో అధికారంలోకి వచ్చే సందర్భంలో ఏమీ వాగ్దానాలు చేసారు,ఎన్నింటి అమలు చేసారో చెప్పాలన్నారు.దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబు తన ఎన్నికల మానిఫెస్టో తీసుకుని రావాలన్నారు. తమ మ్యానిఫెస్టో ఆయన ముందుం చుతామన్నారు.రెండు కలిపి ప్రజల ముందు ఉంచితే, అప్పుడు ఎవరితో సెల్ఫీ తీసుకుంటారో చూద్దామన్నారు. తమ సవాల్‌ను స్వీకరించే కలిగే స్థయిర్యం చంద్రబాబుకు ఉందా? అన్నారు. మెగాసర్వే చేయడానికి దమ్ముండలన్నారు.

≫2

## పద్మావతి వైద్యకళాశాల అభివృద్ధికి రూ.53.62కోట్లు

### ఢిల్లీలోని ఎస్వీకళాశాల ఆడిటోరియంకు రూ.4కోట్లు

### ఎపిపిఎస్‌సి ద్వారా శాశ్వత అధ్యాపకుల నియామకం

### టిటిడి బోర్డు నిర్ణయాలు



శనివారం తిరమల అన్నమయ్యభవనంలో సమావేశమైన టిటిడి బోర్డు

**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని దేశరాజధాని ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాలలో ఆడిటోరియం అభివృద్ధి పనులకు 4కోట్ల రూపాయలు మంజూరుకు పాలక మండలి ఆమోదం తెలిపింది. తిరుపతిలో స్విమ్స్ ఆస్పత్రి పరిధిలోని పద్మావతి మహిళ వైద్యకళాశాలలో టిబి, చెస్ట్,స్కిన్ ఇతర ఔసోలేషన్ వార్డులు ఏర్పాటుకు, స్టాఫ్‌క్వార్టర్స్,హాస్టళ్ళ నిర్మాణానికి 53.62కోట్లు రూపాయలు మంజూరు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుస్తున్న అన్ని విద్యాసంస్థల్లో శాశ్వతంగా బోధన సిబ్బంది నియామకాలను ఏపిపిఎస్‌సి ద్వారా చేపట్టేందుకు ఆమోదించారు. ఇప్పటికే కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న బోధన సిబ్బందిని కొనసాగిస్తూనే రెగ్యులర్ పోస్టులను భర్తీచేయడానికి ఆమోదం. శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పోకల అశోక్‌కుమార్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. దాదాపు ఐదుగంటలకుపైగా జరిగిన పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వైద్యకేంద్రంగా మారిన తిరుపతిలోని స్విమ్స్‌కు అనుబంధంగా ఉన్న పద్మావతి వైద్య కళాశాలను పూర్తిస్థాయిలో వైద్యఅవసరాలకు తగ్గట్లు సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వైద్యకళాశాలలో టిబి, చెస్ట్, స్కిన్ ఇతర ఔసోలేషన్ వార్డులు ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరుచేయడం జరిగిందన్నారు. తిరుపతి అలిపిరి వద్ద మార్కెటింగ్ గోదాముల నిర్మాణానికి 18కోట్ల రూపాయలు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి 14కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కొత్తఢిల్లీలోని ఎస్వీకళాశాలలో ఆడిటోరియం అభివృద్ధి చేయడానికి అవసరమైన పనులకు 4కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఆమోదించారు. ఎఫ్‌సిఆర్ఎ విదేశీవిరాళాల స్వీకరణ చట్టం ప్రకారం విదేశీభక్తులనుండి విరాళాలు స్వీకరించడానికి టిటిడికి అనుమతి ఉందని,

≫2



## 13 ప్రాంతీయ భాషల్లోనూ సిపిఎఫ్ పరీక్ష

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** హిందీ, ఇంగ్లీష్‌తోపాటు మరో 13 ప్రాంతీయ భాషల్లోనూ కేంద్ర సాయుధ పోలీస్ బలగాల(సిపిఎఫ్) కానిస్టేబుల్(జనరల్ డ్యూటీ) పరీక్ష నిర్వహణకు కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపింది. సిపిఎఫ్‌ల్లో స్థానిక యువతకు అవకాశాలు కల్పించడంతోపాటు ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా చొరవతో ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు హోంశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. హోంశాఖ తాజా నిర్ణయంతో అభ్యర్థులు ఇప్పటికే ఉన్న హిందీ, ఇంగ్లీష్‌తోపాటు తెలుగు,అస్సామీ, బెంగాలీ, గుజరాతీ,మరాఠీ, మలయాళం, కన్నడ, తమిళం, ఒడియా, ఉర్దూ,పంజాబీ, మణిపురి, కొంకణి భాషల్లో పరీక్ష రాసేందుకు వీలుంటుంది.

2024,జనవరి 1నుంచి ఇది అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాదిమంది అభ్యర్థులు తమ మాతృభాష(ప్రాంతీయ భాష)లో పరీక్ష రాసేందుకు వీలుంటుంది. దాంతో, వారి ఎంపిక అవకాశాలు మెరుగుపడ్తాయని హోంశాఖ పేర్కొంది. సిపిఎఫ్ కింద సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఐటిబిపి,ఎస్ఎస్‌బి,ఎన్ఎస్‌జి,అస్సాం రైఫిల్స్ వస్తాయి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే పరీక్షల్లో సిపిఎఫ్ కానిస్టేబుల్(జనరల్ డ్యూటీ) ఒకటి.

మొత్తం మీద విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఏపీ, తెలంగాణా నాయకుల నడుమ మాటల యుద్ధంజోరుగా సాగుతుంది. ఈ పరిణామాలు ఎటుదారి తీస్తాయో తెలుసుకోవాల్సి ఉంది. ఈ పరిణామాల మధ్య విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం మరోసారి కీలక ప్రకటన చేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపలేదని కేంద్రం స్పష్టం చేసింది. విశాఖ ప్రైవేటీకరణను ఆపినట్లు వచ్చిన వార్తలను కేంద్రం కొట్టివేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహారణ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం కంపెనీ సహకారంతో ప్రైవేటీకరణ కొనసాగుతుందని కేంద్రంస్పష్టం చేసింది. ఆర్ఐఎన్ఎల్ ప్రక్రియలో ఎలాంటి ప్రతిష్టంబన లేదని స్పష్టం చేసింది. అయితే ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియ తాత్కాలికంగా ఆగుతుం



దని బిజెపి ఎంపీ జీవిఎల్ నరసింహారావు అంటున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణాంశంలో కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే అవకాశం ఉందని జనసేన పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. స్టీల్‌ప్లాంటుకు సంబంధించి వైజాగ్‌లో బీఆర్ఎస్,బీజెపీల నడుమ జెండాల యుద్ధం జరుగుతుంది. ప్లాంట్ ప్రవేటీకరణ విషయంలో బిఆర్ఎస్ తాము విజయం సాధించామంటూ విశాఖలో జెండాలు ఫ్లెక్సీలు కట్టింది. దాంతో బీజెపి ఆ జెండాలను పీకి తన జెండాలను కట్టింది. ఈ విషయంలో ఈ పార్టీల నడుమ వివాదం తీవ్రస్థాయిలో ఉంది. అయితే స్టీల్‌ప్లాంట్ కార్మికులు ప్రైవేటీకరణపై ఉద్యమం కొనసాగిస్తూనే ఉన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగనట్లేనా?

**ఘంటా విజయకుమార్**

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణాంశానికి తాత్కాలికంగా తెరపడింది. ఇప్పట్లో ఆ ప్రైవేటీకరణ ఆలోచన లేదని కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రకటించారు. ఇదే సందర్భంలో రెండు తెలుగు రాష్ట్రాల నడుమ రాజకీయంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇది క్రమంగా ఎటుదారి తీస్తుందోననే సందేహాలకు ఆస్కారం కల్పిస్తూ ముందుకు సాగుతుంది. సుమారు రెండేళ్ల క్రితం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ అంశాన్ని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం తీవ్రంగానే స్పందించిందనే చెప్పాలి. ఈ అంశాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ నేరుగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణాంశంపై ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది. కేంద్రానికి కొన్ని ప్రతిపాదనలు చేసింది. ప్లాంట్ నిర్వహణ బాధ్యతను రాష్ట్రానికి అప్పగించాలని సూచింది. దాదాపు రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్ అంశంపై కార్మిక సంఘాలు, వామపక్షాలు ఉద్యమాలు సాగిస్తున్నాయి. అధికార వైకాంగ్రెస్ పార్టీ, విపక్షం టీడీపీ ఈ అంశంపై తమదైన శైలిలో స్పందిస్తున్నాయి. ఇక సీఎం ఢిల్లీ వెళ్ళి ప్రధానిని కలిసిన సందర్భంలోను ఇదే విషయాన్ని ప్రస్తావించింది. స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేసిన పరిస్థితి. అయితే ప్రభుత్వం కేంద్రంతో ఘర్షణ వైఖరితో కాకుండా మెతక వైఖరిని అనుసరిస్తున్నందునే కేంద్రం స్టీల్ ప్లాంట్ అంశంలో వెనక్కితగ్గడం లేదని విపక్షాలు తీవ్ర ఆరోపణ చేస్తున్నాయి. ఈ క్రమంలో విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఈవోఐ) ను ఆహ్వానించారు. దాని బిడ్డింగ్‌లో పాల్గొనాలని తెలంగాణా ప్రభుత్వం భావించింది. తద్వారా విశాఖ ప్రైవేటీకరణను నియంత్రిస్తామని తెలంగాణా మంత్రి కెటిఆర్ ప్రకటించారు. ఇంతవరకు బాగున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్న నిబంధనలను అనుసరించి బిడ్డింగ్‌లో పాల్గొన కూడదు. అందుకని సింగరేణి సంస్థలో అత్యధిక వాటాలున్న తెలంగాణా ఆ సంస్థద్వారా బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధపడింది. వాస్తవానికి బిడ్డింగ్ ఈనెల 15లోపల పూర్తి చేయాల్సి వుంది. ఈ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగకుండా తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ రాష్ట్ర ఆర్థికమంత్రి హరీష్‌రావు ప్రకటించడం తోపాటు కొన్ని వివాదస్పద వ్యాఖ్యలు చేసారు. పైపైచ్చు స్టీల్ ప్లాంటును చెందిన వాళ్ళు తెలంగాణాలో ఆధారకార్డులు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ మాత్రమే కేంద్రం చర్యలను ప్రతిఘటించింది. విశాఖస్టీల్‌ను ప్రైవేటీకరించకుండా అడ్డగించన్నారు. ఈ ప్రకటనలపై ఆంధ్రామంత్రులు, ఎంపీలు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై సీఎం జగన్ విస్పృత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తమ వ్యవహారంలో తెలంగాణా జోక్యం అవసరంలేదన్నారు. ముందు సింగరేణి ప్రైవేటీకరణను నియంత్రించుకోవాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల




హక్కు అని ఏపీ పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు. ఈ ప్లాంటును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సీఎం జగన్ కేంద్రానికి లేఖలు రాసారన్నారు. ఏపీ అసెంబ్లీ సైతం ఈ అంశంపై తీర్మానం చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై అమర్నాథ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేతల ఏమీ మాట్లాడుతున్నారో, వారికైనా అవగాహన ఉందా అన్నారు. ఆ పార్టీ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు అనుకూలమో, వ్యతిరేకమో స్పష్టం చేయాలన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకమైతే బిడ్డింగ్‌లో ఎలాపాల్గొంటారన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్‌కు సంబంధించి నిబంధనలను అతిక్రమించి విశాఖ ఉక్కుపరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా జరిగే ఈవోఐల్లో ఎలా పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ చీప్ ట్రిక్స్‌కట్టిపెట్టాలన్నారు. ఏపీలో రాజకీయాలు చేద్దామనుకుంటే చూసి ఊరుకునే స్థితిలో లేమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదనే విషయంపై బిఆర్ఎస్‌కు అసలు అవగాహన ఉందా అన్నారు. ఐందుకుసంబంధించి ఏడాదిన్నర క్రితమే కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ మెమోరాండం జారీ చేసిందని తెలిపారు. ప్రైవేటీకరణకు తమ పార్టీ, ప్రభుత్వం తాము వ్యతిరేకమన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే తమ ప్రభుత్వ నినాదమన్నారు. సీఎం జగన్, మా ప్రభుత్వానికి విశాఖ ఉక్కుకు సంబంధించి తమ విధానాలు తమకున్నాయన్నారు. విశాఖకు మైన్స్ కేటాయింపు అంశం తదితరాలపై తమకు ఒక విధానం ఉందన్నారు. ప్లాంట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానాలున్నాయన్నారు. ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రభుత్వ విధానాలపై ఆరోపణలు అవగాహన రాహిత్యమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం జగన్ నిర్మాణాత్మక ప్రతిపాదనలు చేసారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఐందుకు సంబంధించి సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటుగా, ప్రధాని మోడీతో కూడా చాలాసార్లు సీఎం జగన్ చేసిన ప్రతిపాదనలనే ఇవాలా కేటీఆర్ కూడా చెప్తున్నారు. విశాఖ స్టీల్ బిడ్డింగ్‌లో తెలంగాణా పాల్గొంటేకుందా? అని ఆయన ప్రశ్నించారు. తాము స్టీల్ ప్లాంట్ వయబులిటి గురించే ఆలోచిస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ టెండర్‌లో చాలా పరిమితులున్నాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో తెలుగు ప్రజల సెంటిమెంట్ అని సజ్జల అన్నారు. సంక్షేమ పథకాలను విపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై విపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగానే స్పందించారు. విశాఖ స్టీలు ఆంధ్రుల సెంటిమెంటన్నారు. చవకబారు ఎత్తుగడలతో ఈ వ్యవహారంలోచోటు చేసుకోవద్దని కెటీఆర్, హరీష్‌రావులను హింసించారు. తెలంగాణా అంశాలను పరిష్కరించుకోవాలన్నారు. ఆ రాష్ట్రం నుంచి భారీగా ఇక్కడకు వలస వస్తున్న తెలంగాణీయులకు అండ కల్పించడంటున్నారు. పశుసంవర్ధక శాఖామంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర పద జాలంతోధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో వైజాగ్‌స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి ఫగ్గన్‌సింగ్ కలస్తే కీలక వ్యాఖ్యలు చేసారు. విశాఖ పోర్టు కళావాణిలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాకు హాజరైన ఫగ్గన్ సింగ్ కులస్తే " ఇప్పటికిప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయాలని అనుకోవడం లేదని స్పష్టం చేసారు. దీనిపై ప్రస్తుతానికి ముందుకెళ్ళడం లేదని తెలిపారు. దానికంటే ముందు రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటడ్ (ఆర్ఐఎన్ఎల్)ను బలోపేతం చేసే పనిలో ఉన్నట్లు వివరించారు. స్టీల్‌ప్లాంట్‌లో కొన్ని కొత్త విభాగాలు ప్రారంభి స్తున్నట్లు వెల్లడించారు. ముడిసరుకు పెంపొందించే ప్రక్రియపై దృష్టిపెట్టామన్నారు. పూర్తిస్థాయి సామర్థ్య మేరకు ప్లాంట్ పనిచేసే ప్రక్రియ జరుగుతోందన్నారు. దీనిపై ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం, కార్మిక సంఘాలతో చర్చిస్తామన్నారు. ఆర్ఐఎన్ఎల్ అధికారులతో బేటీ అవుతున్నామన్నారు. తెలంగాణా ప్రభుత్వం బిడ్డింగ్‌లో పాల్గొనడం ఓ ఎత్తుగడ మాత్రమేనన్నారు. ఆయన ప్రకటనతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు సంబంధించిన ఒక ప్రక్రియ తాత్కాలికంగా నిలిచినట్లయింది. ఈ నేపథ్యంలో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నడుమ అగ్గిరాజుకునే విధంగా మాటల యుద్ధం ఆరంభమైంది. భారత రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) ఎత్తుగడ ఫలితంగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందంటూ ఆ పార్టీరాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. షరామాములే తంతులో కెటీఆర్, హరీష్‌రావు స్పందించారు. కేంద్రంతో కొట్లాడే శక్తి తమ ముఖ్యమంత్రి కెసీఆర్‌కుమాత్రమే ఉందనివారు వ్యాఖ్యానించారు. తమ కొట్లాట ఫలితంగా విశాఖ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కుతగ్గిందని వ్యాఖ్యానించారు. దీనిపై ఆంధ్రామంత్రులు తీవ్రస్థాయిలోధ్వజమెత్తారు. ఈ విషయంలో తాము తీవ్రంగానే వ్యవహరించామన్నారు. ప్రైవేటీకరణను నియంత్రించేందుకు అండగా నిలిచామని, స్టీలుప్లాంటుఉద్యోగుల ఆందోళనకు ప్రభుత్వం నేరుగా మద్దతునిచ్చిందని తెలిపారు. తమరాష్ట్రప్రజల ఆత్మబలిదానంతో నిర్మించిన ప్లాంట్‌నుప్రైవేటీకరణకు ఎన్నడూ అంగీకరించమని స్పష్టంచేసారు. మాజీమంత్రి పేర్ని వెంట్రామయ్య ఈ వ్యవహారంపై తెలంగాణా దిగజారి మాట్లాడుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టు విషయంలో తీసుకున్న స్థిరమైన వైఖరి కారణంగా కేంద్రం స్టీల్ ప్రాజెక్టు ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గిందన్నారు. ●

---

రాజస్థాన్

# 'పైలట్' తంత్రం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇద్దరు 'రాజ' యోధులు మళ్లీ కత్తులు దూసుకుంటున్నారు. ఒకరు ప్రస్తుత సిఎం అశోక్ గెహ్లాట్, మరొకరు సిఎం పదవి కోసం కలలుకంటున్న సచిన్ పైలట్. ఒకవంక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో వారిద్దరు ఇలా కలహించుకోవడం కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పిని తెస్తోంది. పైలట్, గెహ్లాట్‌ల మధ్యవైరం కొత్తది కాకపోయినా, ఇప్పుడు కొత్త కోణంలో కనిపిస్తోంది. గెహ్లాట్ ధోరణిని పైలట్ ప్రశ్నించడం కాంగ్రెస్ వర్గాలలో కలవరం కనిపిస్తోంది. ముఖ్య మంత్రి పదవిలో ఉన్న గెహ్లాట్ గతంలోను ఇటువంటి అసమ్మతులను ఎదుర్కొన్నా, పైలట్ రూపంలో ఎదురవుతున్న అసమ్మతి ఆయనకు కొరకరాని కొయ్యగా మారింది. అవినీతి నాయకులపై తగిన చర్యలు తీసు కొనడంలో గెహ్లాట్ అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారనీ, ముఖ్యంగా మాజీ సిఎం వసుంధారా రాజె అవినీతి విషయంలో గెహ్లాట్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ పైలట్ ఆరోపణ. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెహ్లాట్ కొన్ని ఆరోపణలు చేశారు. అప్పటి అధికార బిజెపి నేతలు దాదాపు 45వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడినట్లుగా ఆరోపిస్తూ, తాము అధికారంలోకి వస్తే ఆస్కామ్‌లపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. నాలుగున్నరేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి గెహ్లాట్ సిఎం అయ్యారు కానీ, ఇచ్చిన హామీలు చేసిన ప్రకటనలు అమలు కాలేదనీ, బిజెపి నేతల విషయంలో గెహ్లాట్ మెత్తగా వ్యవహరిస్తున్నారనీ విమర్శిస్తున్న పైలట్ ఈ మధ్య దూకుడు పెంచి ప్రతి రోజు గెహ్లాట్ లక్ష్యంగా ఏదోఒక ఆరోపణ చేస్తున్నారు. గెహ్లాట్ బిజెపి నేతలతో కుమ్మక్కవుతున్నారనేది పైలట్ ప్రధాన ఆరోపణ. కానీ రాహుల్, సోనియా గాంధీల అభిమానం సంపాదించుకొన్న గెహ్లాట్ బిజెపి నేతలతో కుమ్మక్కవుతారా? అనేది పెద్ద సందేహం. గతవారం ప్రధాని మోడీ రాజస్థాన్‌లో మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌నుప్రారంభిస్తూ 'గెహ్లాట్ నాకు మంచి ఫ్రెండ్' అనడంతో ఇప్పుడు అది కూడా అందరిలో సందేహాలను రేకెత్తిస్తోంది.

పైలట్ ఆరోపణలు పెంచిన సమయానికి ప్రధాని అలా అనడం కాకతాళీయమే అయినా, గెహ్లాట్ విషయంలో అందరిలోను సందేహాలు పెరుగుతున్నాయనే అనిపిస్తుంది. గెహ్లాట్‌కు వ్యతిరేకంగా పైలట్ ఆందోళనలుఎంతవరకు వెళ్లాయంటే గతసోమవారం (10,ఏప్రిల్) ఆయన జైపూర్‌లో నిరసనదీక్ష కూడా చేశారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు, గ్రూపుతగాదాలు, మామూలే అయినా, ఇలాంటి ఆందోళనలు కొంత విచిత్రమే అని చెప్పాలి. అధిష్టానం వద్దని వారించినా పైలట్ ఈ దీక్షను చేపట్టడం గమనించవలసిన అంశం. జైపూర్‌లోని షహీద్ స్మారక్ వద్ద పైలట్ చేపట్టిన ఈ దీక్షను పార్టీలోని ఇతరులెవరూ మద్దతు ప్రకటించకపోవడం కూడా గమనించవలసిన అంశం. ఆయనకు మద్దతు నిచ్చే



సచిన్ పైలట్

ఎమ్మెల్యేలు కూడా దీక్షా స్థలి వద్దకురాలేదు. అయితే వారిని రావొద్దని పైలట్ చెప్పారంటూ కొందరు ప్రకటనలు చేశారు కానీ అవి అంతనమ్మశక్యంగా లేవు. రాజస్థాన్ నాయకత్వ సమస్యను పరిష్కరించాలంటూ తనదీక్ష ద్వారా పైలట్ కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేప్రయత్నం చేశారని పార్టీవర్గాలు భావిస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం నుంచి ఒక్క ప్రకటనకూడా పైలట్ దీక్షపై రాలేదంటే, ఆయనను పార్టీ అంతగా పట్టించుకోవడం లేదనే అనిపిస్తుంది. అటు బిజెపి కూడా పైలట్ కంటె గెహ్లాట్‌కే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నట్లుగా కనిపిస్తోంది. గత సంవత్సరం కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో పైలట్–గెహ్లాట్ వివాదం మరోసారి రచ్చకెక్కింది. గెహ్లాట్‌ను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుని చేస్తారనీ, ఆ వెంటనే పైలట్‌ను రాజస్థాన్‌లో పార్టీపగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జరిగింది. కానీ తాను సిఎం పదవి నుంచి వైదొలగితే, దానిని ఆక్రమించే పైలట్ తనకు మరింత సమస్యగా మారుతాడని భావించిన గెహ్లాట్ అధిష్టానాన్ని ఒప్పించి రాజస్థాన్‌లోనే ఉండిపోయారు. తర్వాత మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ అధ్యక్షుని చేశారు. ఆ సందర్భంలోనూ పైలట్‌కు 'పదోన్నతి' లభించకపోవడంతో, ఆయనలో అసంతృప్తి మరింతగా పెరిగిపోయి గెహ్లాట్ పట్ల వ్యతిరేకతను అనేక రెట్లు పెంచింది. గెహ్లాట్, పైలట్ విషయంలో ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రశ్న తలెత్తినప్పుడు కాంగ్రెస్ మొగ్గు గెహ్లాట్‌వైపే ఉంటుందనడంలో సందేహంలేదు. గెహ్లాట్ తమ ఎరకుచిక్కనప్పుడు, ఆయనను బలహీనపరచడమే లక్ష్యంగా బిజెపి వ్యూహం పన్నిందనీ, పైలట్‌ను అందుకు పావుగా ఉపయోగించుకొంటున్నదనీ వినిపిస్తోంది. గెహ్లాట్ బిజెపివైపు రాకపోయిన పక్షంలో, ఆయన విజయావకాశాలను దెబ్బతీయడానికి పైలట్‌ను ఆపార్టీ ఉపయోగించుకొంటున్నదనే వాదన కూడా బలంగానే వినిపిస్తోంది. గత ఎన్నికలలో కోల్పోయిన అధికార పీఠాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలన్నదే బిజెపి లక్ష్యం. అయితే అది గెహ్లాట్ బలహీనపడితేనే సాధ్యమవుతుంది. చాలా సీనియర్ నేతగా గెహ్లాట్‌కురాజస్థాన్‌లో విశేషమైన ఆదరణే ఉంది. అందుకే ఆయను తమవైపు తిప్పుకొనడమో, కాని పక్షంలోబలహీనపరచడమో లక్ష్యంగా బిజెపి వ్యూహం నడుపుతోంది. దీక్ష చేపట్టిన పైలట్ కాంగ్రెస్ అధిష్టానం చర్యతీసుకుంటే, ఆయన్ని ఆహ్వానించడానికి ఆప్, ఆర్ఎల్‌పి ఎదురుచూస్తున్నాయి. పైలట్ బిజెపిలోకి వెళ్తే ఆయన చాలా వెనుకబడవలసి వస్తుంది గనుక ఆయన ఆప్రయత్నం చేయక పోవచ్చు. కానీ గెహ్లాట్‌ను బలహీనపరచడంలో బిజెపికి ఆయన అవసరం ఎక్కువఉంటుంది. ఈ ఎత్తుగడలు రాబోయేరోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతాయో చూడాలి. బిజెపికికూడా అగ్రనేతలు పలువురు ఉన్నారు. కాంగ్రెస్, బిజెపిమధ్య జరిగేపోరును ఉపయోగించుకొని ప్రయోజనం పొందాలనుకునే ఆప్‌వంటి పార్టీలు ఎంతవరకు విజయవంతమవుతాయో చూడాలి. ●

---

బొలీవియా

# లిథియం ట్రయాంగిల్ కోసం అగ్రరాజ్యాల పోటీ!

**గన్ని మోహన్**

ప్రపంచంలోని అత్యంత ఆధునిక టెక్నాలజీ పోకడలు అమలవుతున్న దేశాల్లో అమెరికా, చైనా దేశాలే ముందుంటాయి. ఆ తర్వాతనే దేశాలైనా వాటితో పోటీపడుతుంటాయి. ఇపుడు విద్యుత్‌కార్లలో వినియోగించే లిథియమ్ ఖనిజ నిల్వలకోసం ఈ దేశాలు పోటీ పడుతున్నాయంటే రానున్న కాలంలో చైనా మరింత దూకుడుగా లిథియమ్ వనరులున్న దేశాలపై ఫోకస్ పెడుతుందన్నది నిష్కర్షగా చెప్పుకోవచ్చు. బొలీవియా, అర్జెంటీనా, చిలీ ఈ మూడుదేశాల్లోనే ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 60శాతం ఉన్నట్లు భూగర్భఖనిజవనరుల సర్వేలు వెల్లడించడంతో ఇపుడు పెద్దదేశాలన్నీ ముఖ్యంగా బొలీవియాపై ఫోకస్‌పెట్టాయి. విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీకోసం వినియోగించే ఈ ఖనిజం భవిష్యత్ ఇంధన అవసరాలను సులువుగా తీరుస్తుందని నిపుణులు విశ్లేషించడమే ఈ పెద్దదేశాల ఆరాటానికి కారణం. అన్నింటికంటే చైనా ఈ లిథియం నిక్షేపాలపైనే కన్నేసింది. ప్రపంచంలో దొరికే 60 శాతం నిక్షేపాలు లాటిన్ అమెరికా దేశాల్లోనే ఉన్నాయి. వీటిలో బొలీవియాలో మరింత అదనంగా ఉన్నాయి. అర్జెంటీనా, చిలీ, అమెరికా, ఆస్ట్రేలియా, మెక్సికో ఆ తర్వాతస్థానాల్లో ఉన్నాయి. భారత్‌లోని జమ్ము కాశ్మీర్‌లో కూడా 5.9 మిలియన్ టన్నుల లిథియం నిల్వలున్నట్లు సర్వేల్లో వెల్లడిఅయింది. దీన్నిబట్టిచూస్తే ఇపుడు పెద్ద దేశాలన్నీ కూడా బొలీవియాపైనే దృష్టి పెట్టాయి. లిథియం తవ్వకాలు భారీ ఉత్పత్తిలో బొలీవియా మొదటిస్థానంలో ఉంది. వాస్తవానికి బొలీవియాలో 21మిలియన్ టన్నులంటే 2.1 కోట్లటన్నులున్నాయి. అర్జెంటీనాలో 1.93 కోట్ల టన్నులు, చిలీలో 96లక్షల టన్నులు లభిస్తున్నట్లుఅంతర్జాతీయ సర్వేలు గుర్తించాయి. ఆతర్వాత స్థానాల్లోనే ఆస్ట్రేలియా, చైనా, కాంగో, కెనడా, జర్మనీ, మెక్సికో, బ్రెజిల్ దేశాలున్నాయి. రానున్న కాలంలో సుస్థిర ఇంధన లక్ష్యాల సాధన కోసం ప్రత్యామ్నాయ ఇంధన వనరులకు ప్రాధాన్యత ఏర్పడింది. వీటిలో భాగంగానే ఇపుడు ఈ మూడు లాటిన్ అమెరికా చిన్నదేశాలపై అమెరికా, చైనా దేశాలు కన్నేశాయి. ఈ వరుసలో ప్రస్తుతం అమెరికాకంటే చైనా ముందంజలో ఉంది. రానురాను టెక్నాలజీ సాయం, పెట్టుబడులు ఒప్పందాలతో చైనా మరింత దూకుడుగా వ్యవహారిస్తుండటంతో ఇపుడు అమెరికాకు మరింత ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఈ మూడు దేశాలను లిథియం ట్రయాంగిల్‌గా చెపుతుంటారు. వీటిపైనే ఇపుడు అమెరికాకంటే చైనా మరింత దూకుడుగావ్యవహారిస్తోంది. వాస్తవానికి లిథియం ఇంధన వనరులకోసం చైనావిదేశాలపై ఎక్కువ ఆధారపడుతోంది. ఆర్థికభద్రత, జాతీయభద్రతపైనా ప్రభావంచూపించే అవకాశం ఉన్న చిన్నదేశాలు తమ అర్థికసుస్థిరతకు చైనాను అంగీకరించక తప్పడం లేదు. ఇపుడు అదేకోవలో ఈ మూడుదేశాల్లో వెలువడే లిథియం ఇంధనం వెలికితీతకు ఆదేశాల కంపెనీలతో చైనా ఒప్పందాలు చేసుకోవడంతోపాటు జాయింట్ సెక్టార్ కంపెనీలు కూడా



లిథియం

ఏర్పాటుచేస్తోంది. అందుకోసమే ఈ ఏడాది ప్రారంభంలోనే బొలీవియా ప్రభుత్వంతో లిథియం మైనింగ్ కోసం రెండు చైనా కంపెనీలు 100కోట్ల డాలర్ల విలువైన ఒప్పందాలుచేసుకుంది. మరోవైపు ఇదే ఖనిజం కోసం అర్జెంటీనా, చైనాలమధ్య దౌత్య, స్నేహ, వాణిజ్యబంధం కూడా రానురాను బలపడుతోంది. మరోపక్క భౌగోళికంగా అమెరికా, కెనడాకు దగ్గరగా ఉన్న మెక్సికోలో బ్యాటరీ కార్ల తయారీ కంపెనీలు అటు అమెరికా ఇటుచైనాలు రెండూ కూడా భారీ సంఖ్యలో పెట్టుబడులు పెట్టడంలేదా అక్కడే కంపెనీలను స్థాపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయి. టెస్లా, బిఎండబ్ల్యు వంటి కంపెనీలు కూడా మెక్సికోలో విద్యుత్‌కార్ల తయారీ కంపెనీలు ఏర్పాటుచేసాయి. ఇదేకోవలో ఇపుడు చైనాకూడా ముందంజలో నిలిచింది. ఈమూడు దేశాల లిథియంముడి ఖనిజవనరులపై చైనా రెండు దశాబ్దాల క్రితం నుంచే ఫోకస్‌పెంచింది. ఆదేశాలను ముందునుంచే మచ్చికచేసుకుంటున్నది. రానురాను చైనా పెట్టుబడులవరకూ అయితే హేతుబద్ధమే అయితే రానురాను ఆదేశాలను ఆక్రమించుకుంటే పరిస్థితి ఏమిటన్నదే ఇపుడు అగ్రదేశాల్లో ప్రధాన మీమాంసగా నలుగుతోంది. లాటిన్ అమెరికా దేశాలు, కరేబియన్ దేశాల్లో చైనా ఆర్థికంగా, ద్వైపాక్షికంగా తన పరిధిని విస్తృతం చేస్తోంది. సాంకేతికత, సమాచారం, సాయుధ బలగాలపరంగానే కాకుండా ఇపుడుఆదేశాల్లో లభిస్తున్న లిథియం ఖనిజవనరులపైనే అగ్రరాజ్యాలు ఫోకస్‌పెట్టాయి. బొలీవియా తర్వాత చిలీలోకూడా ఇదే తరహా ఒప్పందాలు జోరందుకుంటున్నాయి. చిలీలో లభించే ఈ ముడిలిథియం సమీపంలోనే ఉన్న మెక్సికోకు వెళుతున్నది. అందువల్లనే అమెరికాకు కూడా సరిహద్దుగా ఉంటున్నమెక్సికోకు విద్యుత్‌కార్ల తయారీ పరిశ్రమలు భారీ ఎత్తున వెళుతున్నాయి. కొన్ని కొత్తవి ఏర్పాటుచేస్తున్నాయి. ప్రపంచం మొత్తం ఇపుడు కర్బన ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతోపనిచేస్తున్నాయి. సుస్థిర లక్ష్యాల సాధన దిశగా ఇపుడు పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యమైన అంశం. కర్బనఉద్గారాలను తగ్గించేందుకు ప్రధానంగా విద్యుత్, ప్రత్యామ్నాయ విద్యుత్ వనరులను ఎక్కువ వినియోగించాలన్నది ప్రధాన లక్ష్యంగా ప్రపంచదేశాలు ఒప్పందాలకువచ్చాయి. అందువల్లనే ఇపుడు ఈ మూడుదేశాల్లో లభించే అత్యధిక లిథియం ఖనిజవనరులకోసం అగ్రరాజ్యాలన్నీ పోటీ పడుతున్నాయి. పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయి. ఈ విధానం ఈ మూడు చిన్నదేశాలకు మంచిదే అయినా రానున్న కాలంలో ఆమూడు దేశాల సార్వభౌమత్వం, జాతీయ భద్రతకు ముప్పువాటిల్లితే పరిస్థితి ఏమిటన్నది ఆదేశాలు గుర్తించడంలేదు. పెట్టుబడులతో ఆర్థిక స్వావలంబనవైపే దృష్టిపెట్టిన ఈ మూడు లాటిన్ దేశాలు తమకు ఎదురయ్యే ముప్పునుకూడా పరిగణనలోనికితీసుకుని ఆదిశగా ఈలిథియం ఖనిజవనరుల ఎగుమతులుచేస్తే అగ్రరాజ్యాల మద్దతు వాటికిమరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

---

# సింగరేణిలో ఎన్నికలంటే ఉలుకెందుకు?



మెరుగు రాజయ్య

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ప్రజలకు ఉన్నది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న మెజారిటీ అభ్యర్థులపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నది. అయినప్పటికీ గుడ్డిలోమెల్ల అన్న చందంగా అయిష్టంగానే ఓట్లేస్తున్నారు. నచ్చని అభ్యర్థులు పోటీలో ఉన్నప్పుడు 'నోటా (నన్ ఆఫ్ ది ఎబౌ)ఓటు వేయొచ్చు కదా? అన్న ప్రశ్న రావడం సహజం. కాని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోకు, వాగ్దానాలకు చట్టబద్ధత లేనట్లుగానే నోటా ఓటుకు కూడా ఎటువంటి ఎన్నికలవిలువలేదు. సింగరేణిలో ఎన్నికలను పెట్టాలని కార్మికులు ఏనాడూ డిమాండ్ చేయలేదు. హక్కులకు కలబడుతూ బాధ్యతలకు నిలబడుతూ ఐక్యపోరాటాల మార్గాన్నే కొనసాగించారు. నాటి నిజాం హైదరాబాద్ స్టేట్‌లో రజాకార్లు, కాంట్రాక్టర్లు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ఎదుర్కోవడానికి సర్వదేవభట్ల రామనాథం, మగ్దుం మెహియుద్దీన్, డాక్టర్ రాజ్ బహదూర్ గౌర్ మొదలైన నాయకులు కలిసి1935లో సింగరేణి కాలరీస్‌వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేశారు. 1942 మే 1న హేమచంద్రాపురం అడవుల్లో జరిగిన మొదటి మహాసభ అనంతరం దేవూరి శేషగిరిరావు నాయకత్వాన పోరాటాలు ఉధృతం అయ్యాయి. పోరాటాలను నిలువరించే కుట్రలో శేషగిరిరావును అరెస్ట్‌చేసి చంచల్‌గూడ జైలులో బంధించారు. విడుదల అనంతరం రహస్య జీవితం గడుపుతూ పోరాటాలను విస్తృతం చేస్తున్న క్రమంలో1948 ఫిబ్రవరి 15న దేవూరి శేషగిరి రావు, ఒంటెద్దు రంగయ్య, కంగాల పాపయ్యను కాల్చి చంపారు. అట్లా సింగరేణి కార్మికుల హక్కుల సాధనకై జరిగిన పోరాటాల్లో అనేకమంది అమరవీరులైనారు. తెలంగాణలో బొగ్గు ఉత్పత్తిని చేయడానికి 1886లో హైదరాబాద్ స్టేట్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు అయింది. 1889 నుండి బొగ్గుఉత్పత్తి ప్రారంభమైంది. హైదరాబాద్ కంపెనీల చట్టం కింద 1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌గా నమోదైంది. సింగరేణిలో కార్మికులు అనుభవిస్తున్న హక్కులన్నీ పోరాటాలు, సమ్మెలు చేసి సాధించుకున్నారు. బొగ్గు గనుల పనిస్థలాల్లో రక్షణ సౌకర్యాలను, తాగు నీరు, గాలి, సరఫరాను కల్పించాలని ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక చేయూతను, నాణ్యమైన పనిముట్ల ను, నివాసం ఉండటానికి గుడిసె జాగను ఇవ్వాలని, వైద్యసౌక ర్యాలను మెరుగుపరచాలని, కాలనీల్లో రక్షిత మంచినీటిని సర ఫరా చేయాలని, డిస్పెన్సరీలను, పాఠశాలలను, వంట చెరుకుకై బొగ్గుడిపోలను స్థాపించాలని మొదలగు అనేక సమస్యల పరిష్కారానికై వామపక్ష, విప్లవజాతీయ వృత్తికార్మిక సంఘాలు దాదాపు 98సంఘాలు వివిధ సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేశాయి. అప్పుడు ప్రభుత్వ దురాలోచనతో ఐక్యపోరాటాల స్ఫూర్తిని, ఐక్యతను నీరుగార్చడానికి, పోరాటాలను నిలువరించే కుట్రతో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రక్రియను తెరమీదికి తెచ్చింది. దాదాపుగా మెజారిటీ కార్మిక సంఘాలు సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు అనగానే సంబరాన్ని ప్రకటించారు. కార్మిక చట్టాలను, ఇతర ప్రభుత్వ పరిశ్రమల్లో కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ సాధక, బాధకాలను పరిగణనలోకి తీసుకోకుండా గుడ్డెద్దు చేనులో పడినట్లుగా పోటీలో పాల్గొన్నారు. 1998 సెప్టెంబర్ 9న 1,08,212 మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేసినప్పుడు జరిగిన సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల్లో ఎఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా, సాజక్ (వృత్తి సంఘాల కూటమి), హెచ్ఎమ్మెస్, ఐఎన్టీయుసి, టిఎన్టీయుసి ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలుపొందినవి. అప్పుడు యాజమాన్యం కోడాఫ్ డిసిప్లేన్ పేరుతో కార్మిక సంఘాలకు బాధ్యతల పరిధులను, పరిమితులను నిర్ణయించింది. సింగరేణి వ్యాప్తంగా మెజారిటీ ఓట్లను సాధించిన సంఘానికి గుర్తింపుహోదాను ఇచ్చింది. 11 డివిజన్లలోని కార్మికుల సమస్యలను చర్చించి మెమోరాండం ఆఫ్ సెటిల్మెంట్ చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. అలాగే పారిశ్రామిక వివాదాలచట్టం 1947సెక్షన్ 12(3) ప్రకారంగా త్రైపార్టీయేట్ ఒప్పందాలను చేసుకునే అవకాశాన్నిఇచ్చింది. డివిజన్ స్థాయిలో మెజా



రిటీ ఓట్లను సాధించిన కార్మిక సంఘానికి ప్రాతినిధ్యం హోదాను ఇచ్చి కేవలం డివిజన్ స్థాయి సమస్యలను చర్చించడానికి మాత్రమే అవకాశం ఇచ్చింది. 2001 ఫిబ్రవరి 19న 1,03,904 మంది కార్మికులు పనిచేసినప్పుడు రెండవసారి జరిగిన ఎన్నికల్లో ఎఐటియూసీ గుర్తింపు కార్మిక సంఘంగా, ఐఎఫ్‌టియు, హెచ్ఎమ్మెస్, టిఎన్టీయుసిలు ప్రాతినిధ్య కార్మికసంఘాలుగా గెలిచినవి. 2003 మే 14న 93,470 మంది కార్మికులు పనిచేసినప్పుడు మూడవసారి జరిగిన ఎన్నికల్లో ఐఎన్టీయుసి గుర్తింపు కార్మిక సంఘంగా, ఎఐటీయూసీ, ఐ.ఎఫ్.టి.యు హెచ్ఎమ్మెస్, టిబిజికెఎస్‌ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలిచినవి. 2007 ఆగస్టు 9న 75,376 మంది కార్మికులు పనిచేసినప్పుడు నాలుగవసారి జరిగిన ఎన్నికల్లో ఎఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ, హెచ్ఎమ్మెస్, టిబిజికెఎస్ ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలిచినవి. 2012జూన్ 28,63,827 మంది కార్మికులు పనిచేసినప్పుడు అయిదవసారి జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ, హెచ్ఎమ్మెస్ ప్రాతినిధ్యకార్మిక సంఘాలుగా గెలిచినవి. 2017 అక్టోబర్ 5న 49,877 మంది పనిచేసినప్పుడు టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ ప్రాతినిధ్య కార్మిక సంఘంగా గెలిచినవి. 2017అక్టోబర్ 5న జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గుగనికార్మిక సంఘం) ను గెలిపించుకోవడానికి సాక్షాత్తు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రచారం చేశారు. టిఆర్ఎస్‌కు అనుబంధ సంఘంగా ప్రకటించుకున్నారు. కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా వ్యవహరించారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు అక్టోబర్ 3న ప్రత్యక్ష ప్రసారం చేసిన మీడియా సమావేశంలో కెసిఆర్ పార్టీ అధ్యక్షుడిగా సింగరేణి కార్మికులకు అనేక హామీలను ఇచ్చారు. ఎన్నికలకు ముందు టిబిజికెఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. 2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్న 'ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయడానికి కార్మికులకు ఉచితంగా చెల్లించిన వేతనాలు, డ్యూటీ చేసిన కార్మికులకు చెల్లించిన ప్లేడే వేతనాలు, బస్ చార్జీలు, ఆహార పాకెట్లు, మజ్జిగ పాకెట్లు, బ్యానర్లు, కటౌట్స్, బెలూన్‌లకు మొత్తంగా దాదాపు రూ.14,5381,540 సింగరేణి సంస్థ డబ్బులను ఖర్చు చేశారు. ఈఖర్చు సింగరేణి సంస్థాగత విధానాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యంపెరిగింది అనడానికి చిన్న ఉదాహరణ మాత్రమే. సింగరేణి యాజమాన్యం జారీ చేసిన 'కోడాఫ్ డిసిప్లేన్' మార్గదర్శకాల ప్రకారంగా గుర్తింపు కార్మిక సంఘం టిబిజికెఎస్‌తో ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్పోరేట్ స్థాయిలో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేటివ్ అండ్ వెల్ఫేర్ మిగతా డైరెక్టర్‌ల అధికారుల భాగస్వామ్యంతో కార్మికుల సమస్యలపై సంస్థాగత విధానాలపై చర్చలు జరిపి పరిష్కరింపచేయాలి. కాని గడచిన ఐదేళ్ల కాలంలో కేవలం రెండే రెండు సమావేశాలు మొక్కుబడిగా జరిగినవి. కార్మికుల సమస్యల పరిష్కారానికై అన్ని సంఘాలకు చర్చించే అవకాశం ఇవ్వాలని లేదా గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలను నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖ అధికారులను విజ్ఞప్తులు చేశారు. దానితో సెంట్రల్ ఇండస్ట్రియల్ రిలేషన్ మెషినరీ డిప్యూటీ డైరెక్టర్ స్పందించి క్రమశిక్షణ నియమావళి ప్రకారం రెండు సంవత్సరాల వ్యవధిలో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ప్రాంతీయ లేబర్ కమిషనర్ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి రెండు సంవత్సరాల కాలానికి గుర్తింపు ఇవ్వాలని సింగరేణి సంస్థ సిఅండ్ ఎండికి సూచించారు. దానికి సింగరేణి సిఅండ్ఎండి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి కొవిడ్ మహమ్మారి కారణంగా సకాలంలో ఎన్నికలు నిర్వహించలేదని బదులుఇచ్చారు. కాని అదే కొవిడ్‌సమయంలో రాష్ట్రశాసన తెలంగాణలో హుజురాబాద్, మునుగోడు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలను మరచిపోయారు. అంటే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ రాష్ట్రప్రభుత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం అవుతోంది. ఇక 2023ఏప్రిల్ 2ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్రకార్మిక శాఖ ప్రకటించే సమయంలో సింగరేణి యాజమాన్యం ఎన్నికలను ఇప్పుడే నిర్వహించలేమని హైకోర్టులో కేసు దాఖలుచేసింది. సింగరేణిలో టిబిజికెఎస్‌ను గెలిపించుకోవడానికి కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేరలేదు. గతంలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2018 డిసెంబర్7న ఎన్నికలు జరిగినవి. దాదాపు 2023డిసెంబర్‌లో జరిగే అవకాశాలున్నవి. కానీ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించినట్లయితే టిబిజికెఎస్‌కు ప్రతికూలపరిస్థితులు ఎదురయ్యేఅవకాశాలున్నాయి. దానితో కోల్‌బెల్ట్ జిల్లాల శాసనసభ నియోజకవర్గాల్లో కూడా ప్రతికూల ఫలితాలొచ్చే అవకాశం ఉన్నదనే దురాలోచనతో నేటి బిఆర్ఎస్ ఇప్పుడు ఎన్నికలను నిర్వహించలేమని హైకోర్టులో కేసుదాఖలు చేయించిందని కార్మికులు చర్చించుకుంటున్నారు. ●

**(రచయిత: కేంద్ర కార్యదర్శి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్)**

# యోగి కులం వారైతే చాలు అందరికీ రక్షణ



## ఎన్‌కౌంటర్లపై సమాజ్‌వాది అధినేత అఖిలేష్‌యాదవ్

**లక్నో, ఏప్రిల్ 15:** రాష్ట్రంలో రాజ్‌పుత్ కులానికి చెందినవారు అనేకమంది క్రిమినల్‌కేసుల్లో ఉన్నారని, ఇప్పటివరకూ ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదని, వారంతా ఇపుడు యధేచ్ఛగా మాఫియాగా వ్యవహారిస్తున్నారని, నేరసిండికేట్లు నడుపుతున్నారని అయినా ఇవన్నీ ముఖ్యమంత్రి దృష్టికి రాలేదా అని మాజీ సిఎం సమాజ్‌వాది అధ్యక్షుడు అఃలేష్‌యాదవ్ ఆరోపించారు. వీరంతా కూడా ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ కులానికి చెందినవారు కావడంవల్లనే వారికి చట్టాలనుంచి రక్షణ లభిస్తోందని ఆయన ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో నేరచరిత్ర ఉన్న రాజకీయనేతగా ఎదిగిన ఆతిక్ అహ్మద్ కుమారుడు అసద్ ఎన్‌కౌంటర్ అనంతరం ఎస్‌పినేత భారీ ఎత్తునయుపి లోని యోగిప్రభుత్వంపై విమర్శలతో నిప్పులు చెరిగారు. యుపిలోముఖ్యమంత్రి కులానికి చెందినవారు ఎలాంటి ఆగడాలుచేసినా వారిపై కేసులుండవని, వారికి చట్టాలనుంచి రోణ లభిస్తోందని,అదే మైనార్టీ వర్గాలయితే వారిని యధేచ్ఛగా ఎన్‌కౌంటర్లుచేస్తారని అఃలేష్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి కొందరు నేరచరిత్ర ఉన్న రాజ్‌పుత్‌నేతల జాబితాలను విడుదలచేసారు. మాజీ బిజెపి ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్‌షెంగార్; ఎమ్మెల్యే రాజాభయ్యాఅలియాస్ రఘురాజ్‌ప్రతాప్‌సింగ్, బ్రిజేష్‌సింగ్, మాజీ లోక్‌సభ ఎంపి ధరంజయ్ సింగ్; ఎమ్మెల్సీ వినీత్‌సింగ్; లోక్‌సభ ఎంపి బ్రిజ్‌భూషన్‌సింగ్‌ల పేర్లను ఈసందర్భంగా ప్రస్తావించారు. వీరంతా యోగికి స్పెషలా అని ఆయన ప్రశ్నించారు. వాస్తవానికి వారంతా యోగి కులానికి చెందినవారేనని అందువల్లనే వారు ఇప్పటికీ చట్టాలనుంచి రక్షణ పొందగలుగుతున్నారన్నారు. వీరు నేరాలు, హత్యలు, అత్యాచారం, దోపిడీ, కిడ్నాపులు వంటి వాటికి పాల్పడు తున్నారని అఃలేష్ ఆరోపించారు. ఇలాంటి భూటకపు ఎన్‌కౌంటర్ల సాయంతో వాస్తవ సమస్యలను పక్కదారిపట్టిస్తోందని ఆరోపించారు. ఇటీవలికాలంలోని ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తుజరగాలని, నిందితులను ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించకూడదని డిమాండ్‌చేసారు. అధికారంఉన్నంత మాత్రాన ఏది తప్పు ఏది రైటు అనేది నిర్ధారించే హక్కులేదని, న్యాయస్థానాలున్నాయని ఆయన అన్నారు.

# వాతావరణమార్పులపై కృషి ప్రతి పౌరుడిబాధ్యత

## ప్రపంచ బ్యాంకు సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** వాతావరణ మార్పులపై కృషిచేయాల్సిన బాధ్యత ప్రపంచంలోని ప్రతిపౌరుడిపైనా ఉందని, ఇపుడు పర్యావరణ ఉద్యమం ప్రపంచ వ్యాప్తం కావడం వల్లనే కర్బన ఉద్గారాలను సాధ్యమైనంతగా తగ్గించుకో గలుగు తున్నామని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రపంచబ్యాంకు ఆధ్వర్యంలో వాతా వరణ మార్పులపై నిర్వహించిన సదస్సులో అయన వర్చువల్‌గా ప్రసం గించారు. వాతావరణ పరిరక్షణ బాద్యత ప్రతి ఒక్క పౌరుడి బాద్యత అని కేవలంప్రభుత్వంపైనే వదిలివేయ కూడదన్నారు. మన భూగోళంలో వ్యక్తులు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారన్నారు. నిత్యజీవనశైలిలో



చేపట్టే మార్పులే వాతావరణ మార్పులకుసైతం దోహదంచేస్తాయన్నారు. 2015 ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధుల సభలోనే వ్యకిత్వంలో మార్పులు అవసరమని, జీవనశైలి మార్పులతోనే వాతావరణ మార్పులు జరుగు తాయని నిర్ణయించిందని, ఆదిశగా పిలుపు నిచ్చిందన్నారు. 2022 అక్టోబరులో సమితి సెక్రటరీజనరల్ లైఫ్ మిషన్‌ను ప్రారంభించారన్నారు. కాప్27కు ముందుగా విడుదలచేసిన ఈ లైఫ్‌మిషన్‌తోనే సుస్థిర వాతావరణ జీవనశైలి మార్పులు, వినియోగ మార్పులవల్లనే సాధ్యం అవుతుందనిమోడీ పేర్కొన్నారు. సదస్సులు సమావేశాలద్వారా వాతావరణ మార్పులపై పోరాడలేమని ప్రతి కుటుంబంలోని భోజన టేబుళ్లనుంచి కూడా సాధ్యం అవుతుందన్నారు. అప్పుడే అదొక భారీ ఉద్యమంగా మారుతుందని ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు వారివారి చర్యలద్వారానే వాతావరణపరిరక్షణ చర్యలుచేపట్టగలుగు తారన్నారు. ప్రపంచ వ్యాప్తంగాచేపట్టిన లైఫ్‌మిషన్‌వల్ల వాతావరణ మార్పులపై జరిగే ఉద్యమాన్ని ప్రజాస్వామ్యబద్ధం చేయగలుగుతామని మోడీ అన్నారు. రోజువారి జీవితాల్లో చేపట్టే చిన్నచిన్న మార్పులే వాతావరణంపై శక్తివంతంగా పనిచేస్తాయని, దీనితో పర్యావరణంపై భారీ సానుకూల మార్పులుచూపిస్తాయని ప్రధాని అన్నారు. గడచిన కొన్నేళ్లుగా అనేక వాతావరణ మార్పులపై అనేక ఉద్యమాలు నడిచాయని, లింగనిష్పత్తి, సామూహిక పరిశుభ్రత కార్యాచరణ, లెడ్ బల్బుల వినియోగం వంటివాటి ద్వారా 39 మిలియన్ టన్నుల బొగ్గుపులుసువాయువు ఉద్గారాలను తగ్గించగలిగాయని మోడీ పేర్కొన్నారు. సూక్ష్మనీటి పారుదలతో సుమారు 7లక్షల హెక్టార్లలో వ్యవసాయ భూమిని సాగుచేయగలిగామన్నారు. లైఫ్ కార్యా చరణ ద్వారా భూగోళంలోనే ఎక్కువప్రాంతాలకు వాతావరణ పరిరక్షణ కార్యాచరణ విస్తృతం అయిందని మోడీ అన్నారు. స్థానిక సంస్థల్లోకూడా పర్యావరణ స్నేహపూర్వక చర్యలు చేపట్టాయని, జలవనరుల సంరక్షణ, ఇంధన పొదుపు, వృధా అదుపు ఈవేస్టేజి విధానం అనుసరణ, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రకృతి వ్యవసాయం చిరుధాన్యాల సంరక్షణ వంటివి ఎక్కువ చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యాచరణతోనే సుమారు 22 బిలియన్‌యూనిట్ల ఇంధనం ఆదా అయిందని, తొమ్మిది లక్షలకోట్ల లీటర్లజలనవరులు ఆదాచేయగలిగామన్నారు. 375 మిలియన్ టన్నుల వేస్టేజిని కూడా తగ్గించుకోగలిగామని అన్నారు. ఒక మిలియన్ టన్నుల ఈవేస్టేజిని రీసైకిల్‌చేయగలుగుతున్నామని, 2030 నాటికి ఈచర్యల ద్వారా 170 మిలియన్ డాలర్ల అదనపు వ్యయం ఆదాచేయగలుగుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 15 బిలియన్ టన్నుల ఆహార వృదాను అరికట్టగలుగుతామని, ప్రపంచ వ్యాప్తంగా 2020లో ఆహార వ్యవసాయ ఉత్పత్తులు 900 కోట్ల టన్నులుగా ఉందని ఆయన గుర్తుచేసారు. అలాగే వాతావరణ మార్పులపై అందించే సాయం కూడా ప్రపంచ బ్యాంకు 26 నుంచి 35శాతానికి పెంచుతోందని, సాంప్రదాయ పద్దతుల్లో ఇంధనవనరుల సంరక్షణద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించుకోగలుగుతామని అన్నారు. ప్రజల వ్యవహారశైలిలో మార్పులవల్లకూడా ఇంధన వనరుల ఆదాతోపాటు వాతావరణ మార్పులతో సంరక్షణకు మార్గం ఏర్పడుతుందనిమోడీ గుర్తుచేసారు.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

## 13మంది మృతి, 27మందికి గాయాలు

**ముంబయి, ఏప్రిల్ 15:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున రాయ్‌గఢ్ జిల్లాలోని ఓల్డ్ ముంబయి.. పుణె హైవే మీదుగా వెళ్తున్న బస్సు లోయలో పడింది. ఈ ఘటనలో 13మంది మృతి చెందగా, 27మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రైవేట్ బస్సులో ఓ సంగీత బృందం పుణె నుంచి ముంబయికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధితులంతా ముంబయిలోని గొరెగావ్‌కు చెందినవారు. మృతులంతా 25 యేళ్లలోపువారే. పుణెకు సమీపంలోని పింప్రి చింద్వాడ్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రిలో చేర్చారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోడి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.



మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేల చొప్పున ప్రధాని పరిహారం ప్రకటించారు.

# బీహార్‌లో కల్తీ మద్యం సేవించి 20మంది మృతి

**పాట్నా, ఏప్రిల్ 15:** బీహార్‌లో మరోసారి కల్తీ మద్యం కాటేసింది. తూర్పు చంపారన్ జిల్లా కేంద్రం మోతీహారికి సమీపంలోని గ్రామాల ప్రజలు శుక్రవారం రాత్రి కల్తీ మద్యం తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిలో 20మంది చనిపోగా, ఆరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులంతా లక్ష్మీపూర్, పహార్‌పూర్,సుగావులి, హార్‌సిద్ధి గ్రామాలకు చెందినవారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై బీహార్ సిఎం నితీశ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. జరిగిన విషాదంపై పూర్తి సమాచారమివ్వాలని అధికారులను కోరానని ఆయన తెలిపారు. కల్తీ మద్యం అమ్మకాలతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వం 2016లో మద్యంపై నిషేధం విధించింది.

దాంతో, కల్తీ మద్యం అమ్మకాలకు అవకాశం ఏర్పడింది. గతేడాది డిసెంబర్‌లో సరన్ జిల్లాలో కల్తీ మద్యం కారణంగా 72మంది చనిపోయారు. ఈ యేడాది జనవరిలో సివాన్‌లో కల్తీ మద్యం సేవించి నలుగురు చనిపోయారు.

# నాకు టికెట్ ఇవ్వకపోతే సీట్లు గల్లంతే

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్

**బెంగళూరు, ఏప్రిల్ 15:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ బిజెపిలో టికెట్ల రగడ నానాటికీ ముదురుతోంది. అటు మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ అభ్యర్థిత్వంపై పార్టీ ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంతో అసమ్మతిని పెంచుతోంది. ఈ నేపథ్యంలో శెట్టర్ మరోసారి బిజెపి హైకమాండ్‌కు హెచ్చరికలు జారీ చేశారు. తనకు టికెట్ ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో పార్టీ కనీసం 20,25 సీట్లను కోల్పోవాల్సి వస్తుందన్నారు. బిజెపి ఇప్పటివరకు రెండు విడతల్లో అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా ఇంకా 12 స్థానాలకు అభ్యర్థులను కేటాయించలేదు. ఇందులో మాజీ సిఎం శెట్టర్ పోటీ చేయాలని భావిస్తున్న హుబ్బళి,



ధార్వాడ్ నియోజకవర్గం కూడా ఉంది. ఈ నేపథ్యంలో తనకు టికెట్ కేటాయింపు అంశంపై ఇప్పటికే ఢిల్లీ వెళ్లిన శెట్టర్ బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో సమావేశమయ్యారు. అయినప్పటికీ పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన పార్టీ హైకమాండ్‌ను హెచ్చరిస్తూ వ్యాఖ్యలు చేశారు. నాకు టికెట్ కేటాయింపుపై పార్టీ నిర్ణయం కోసం ఎదురు చూస్తా. ఆ తర్వాత భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. సీనియర్లకు టికెట్లు నిరాకరించడంపై బిజెపి పునరాలోచించుకోవాలి. ఇది వచ్చే ఎన్నికల్లో బిజెపిపై ప్రతికూల ప్రభావం పడుతుందని మాజీ సిఎం యడియూరప్ప కూడా హైకమండ్ దృష్టికి తీసుకెళ్లారు. నాకు టికెట్ ఇవ్వకపోతే బిజెపి 20 నుంచి 25 సీట్లు కోల్పోయే అవకాశముంది రాష్ట్రమంతటా కూడా ఆ ప్రభావం ఉంటుంది అని శెట్టర్ వ్యాఖ్యానించారు. యువ నాయకులకు అవకాశం ఇచ్చేందుకు వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలగాలని పార్టీ హైకమాండ్ తనకు సూచించినట్లు శెట్టర్ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు తాను అంగీకరించలేదని, టికెట్ దక్కకపోతే రెబల్‌గా పోటీ చేస్తానని ఆయన హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి ఇప్పటికే 212 స్థానాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మిగతా 12 స్థానాలకు అభ్యర్థులను కేటాయించాల్సి ఉంది. అయితే ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్లను పక్కనబెట్టి కొత్తవారికి అవకాశం ఇవ్వడం పార్టీలో అసమ్మతి రాజేసింది. ఇప్పటికే కీలక నేత లక్ష్మణ్ సవది సహా పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడిని విషయం తెలిసిందే.

# 5 ఎల్పీజి సిలిండర్లు ఫ్రీ

## జెడిఎస్ మేనిఫెస్టో విడుదల

## మహిళా సాధికారతకు పెద్దపీట



**బెంగళూర్, ఏప్రిల్ 15:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జెడిఎస్ మేనిఫెస్టోను మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ శనివారం విడుదల చేశారు. 12 అంశాల్ని తమ ఎన్నికల ప్రణాళికలో జెడిఎస్ ప్రధానంగా పేర్కొన్నది. మహిళా సాధికారత, రైతు సంక్షేమానికి జెడిఎస్ ప్రాధాన్యత ఇచ్చింది. స్త్రీశక్తి గ్రూపులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. యేడాదికి ఐదు ఎల్పిజి సిలిండర్లను ఉచితంగా ఇస్తామని, గర్భిణీలకు నెలకు రూ.6000 చొప్పున ఆరు నెలలపాటు ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొంది. వితంతు పెన్షన్లను రూ.900 నుంచి రూ.2500కు పెంచుతామని తెలిపింది. రైతులకు ఎకరాకు రూ.10,000 సబ్సిడీ కింద ఇస్తామని, వ్యవసాయ కూలీలకు నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చింది. రైతు కుటుంబాల యువకులను వివాహమాడిన యువతులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థినులకు 6 లక్షల 80 వేల సైకిళ్లు, 60,000 ఇవి మోపెడ్లను ఉచితంగా ఇస్తామని జెడిఎస్ హామీ ఇచ్చింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,747, మృతులు 21

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,08,022

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,747 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,08,022కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,23,211మంది కోలుకోగా 53,720మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,091కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,54,529కి చేరగా,80,00,126మంది వరకు కోలుకున్నారు.1,48,475మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,63,603కి చేరింది.అందులో 67,73,259మంది కోలుకున్నారు.

# యేడాదిపాటు ఆఫీసుకెళ్లకుండానే జీతం

## కంపెనీ లక్కీ డ్రాలో ఉద్యోగికి బంపరాఫర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** ఉద్యోగులకు కంపెనీ పది రోజుల పాటు సెలవులు ఇస్తేనే ఎగిరి గంతేస్తారు. అలాంటిది ఓ కంపెనీ తన ఉద్యోగికి ఏకంగా 365 రోజులు వేతనంతో కూడిన సెలవులను ఇచ్చింది. దీంతో ఏడాది పాటు ఎలాంటి విధులు నిర్వహించకుండానే అతడు నెలనెలా జీతం పొందే అవకాశం లభించింది. అదెలా అంటే అదంతా కంపెనీ నిర్వహించిన లక్కీ డ్రా పుణ్యమే? చైనాలోని గ్వాంగ్‌డాగ్ రాష్ట్రం షెన్‌జెన్ పట్టణంలోని ఓ కంపెనీ కరోనా కారణంగా మూడేళ్ల తర్వాత ఇటీవల వార్షిక విందును ఏర్పాటు చేసింది. తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం కల్పిస్తూ వారిలో నైతిక



స్థైర్యాన్ని పెంపొందించడం కోసం ఆ విందులో లక్కీ డ్రాను నిర్వహించింది. ఓ గాజు కుండీలో కొన్ని చిట్టీలు రాసి డ్రా తీయమని ఉద్యోగులను కోరింది. అందులో అధిక వేతనం, పెనాల్టీలు, ఇతర బహుమతులతో పాటు ఏడాది పాటు వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా చిట్టీలు రాసి పెట్టింది. ఇందులో మేనేజర్ స్థాయిలో ఉన్న ఓ ఉద్యోగి ఏకంగా బంపర్‌ప్రైజ్ అందుకున్నాడు. డ్రాలో అతడు ఏడాది పాటు వేతనంతో కూడిన సెలవులను బహుమతిగా గెలుచుకున్నాడు. దీంతో అతడు ఆనందంతో ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కంపెనీ అందించిన చెక్కును పట్టుకున అతడితో పాటు ఓ మహిళ, ఇద్దరు పిల్లలు కూర్చున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా దీనిపై అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన చెన్ అనే ఉద్యోగి మాట్లాడుతూ ఆ విజేత తన సెలవులను ఉపయోగించుకోవచ్చు. లేదంటే నగదుగా మార్చుకునే వెసులుబాటు కూడా ఉందని తెలిపారు. దీనిపై యాజమాన్యం అతడితో చర్చింస్తుందన్నారు. ఇది చూసిన నెటిజన్లు తమ కంపెనీల్లో ఇలాంటి డ్రాను నిర్వహిస్తే బాగుంటుందని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆ కంపెనీలో ఇంకా ఖాళీలు ఉన్నాయా? అంటూ పోస్టులు పెడుతున్నారు. అయితే చైనా నిబంధనలు గురించి తెలిసిన కొందరు మాత్రం అదంతా ఫేక్ అని కొట్టిపారేస్తున్నారు. ఒకవేళ అతడు యేడాది తర్వాత తిరిగొస్తే అతడి స్థానంలో మరో వ్యక్తి ఉంటాడని, లేదంటే ఈ బంపరాఫర్‌కు అతడు శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని వ్యంగ్యాస్త్రాలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా ఇలా పని చేయకుండానే జీతం వస్తే ఎవరికైనా ఆనందమే కదా!

# సూడాన్‌లో ఘర్షణలు

## బయటకు రావద్దంటూ భారతీయులకు హెచ్చరికలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** ఆఫ్రికా దేశం సూడాన్ మరోసారి అల్లర్లతో అట్టుడుకుతోంది. ఆర్మీ, పారామిలిటరీ బలగాల ఘర్షణలు చెల రేగడంతో పలు చోట్ల కాల్పులు, బాంబు పేలుళ్ల చోటు చేసుకుంటున్నాయి. దీంతో అక్కడి భారతీయులకు ఇండియన్ ఎంబసీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించింది. పలు



ప్రాంతాల్లో కాల్పులు, ఘర్షణలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి. బయటకు వెళ్లకండి. ఇంట్లోనే సురక్షితంగా ఉండండి. ఆందోళన చెందకుండా తదుపరి అప్‌డేట్స్ కోసం ఎదురుచూడండి అని సూడాన్‌లోని భారత ఎంబసీ ట్విటర్ వేదికగా దేశ పౌరులను హెచ్చరించింది. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన ఆర్మీ, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది. ఈ విషయమై సైన్యాధినేత అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, పారామిలిటరీ కమాండర్ మహ్మద్ హందాన్ డగ్లో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు ఇప్పుడు తీవ్రస్థాయికి చేరాయి. ఈ క్రమంలోనే సూడాన్ రాజధాని ఖార్టూమ్ సహా పలు ప్రాంతాల్లో ఆర్మీ, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఇరు వర్గాలు పరస్పరం కాల్పులు, బాంబు దాడులకు పాల్పడ్డారు. దీంతో పౌరులు భయాందోళనలకు గురై వీధుల నుంచి పరుగులు పెట్టారు. ఇదిలా ఉండగా సూడాన్ అధ్యక్ష భవనం, బుర్హాన్ నివాసం, ఖార్టూమ్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో రానున్న గంటల్లో ఈ దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**జమ్ము,ఏప్రిల్ 15:** దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర దర్శనం కోసం సాగే వార్షిక యాత్ర జులై 1నుంచి మొదలై ఆగస్టు 31 వరకు కొనసాగుతుందని అధికారులు వెల్ల డించారు. ఏప్రిల్ 17నుంచి యాత్రికులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) మనోజ్‌సిన్హా అధ్య క్షతన రాజ్‌భవన్‌లో జరిగిన శ్రీ అమర్ నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డు 44వ సమావేశంలో యాత్ర షెడ్యూల్‌ను నిర్ణయించారు. షెడ్యూల్‌ను ప్రక టించిన సందర్భంగా ఎల్‌జి మాట్లాడుతూ.. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా యాత్ర సాఫీగా సాగేలా చూస్తామన్నారు.

# జపాన్ ప్రధానిపై బాంబుదాడి యత్నం

## తప్పిన ప్రమాదం, నిందితుడి అరెస్ట్

**టోక్యో, ఏప్రిల్ 15:** జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదాకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆయన పాల్గొన్న ఓ వేదికకు సమీపంలో బాంబు పేలుడు జరిగింది. అధికారులు అప్రమత్తమై ఆయణ్ని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. కిషిదా శనివారం వకయామలో పర్యటించారు. కొద్ది సేపట్లో ప్రధాని ప్రసంగించాల్సి ఉండగా.. వేదికకు సమీపంలో పేలుడు శబ్దం వినిపించింది. దాంతో, ఒక్క సారిగా అంతా ఉలిక్కిపడి



అక్కడి నుంచి పరుగులు పెట్టారు. గందరగోళం మధ్య ప్రధానిని భద్రతా సిబ్బంది అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటనలో ప్రధానికి ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. పేలుడు జరగ్గానే ఘటనా స్థలం నుంచి పారిపోతున్న ఓ యువకుడిని భద్రతాసిబ్బంది పట్టుకున్నారు. అందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ యువకుడే ప్రధాని ఉన్న వేదికపైకి స్మోక్ బాంబు విసిరాడని అధికారులు తెలిపారు.

# 44యేళ్లపాటు ఏలిన నేర సామ్రాజ్యం

## 103 కేసులు: 1400 కోట్లఆస్తులు

## 48రోజుల్లోనే కుప్పకూల్చిన యోగి సర్కార్

**లక్నో, ఏప్రిల్ 15:** నేరసామ్రాజ్యంనుంచి చట్టసభలకు ఎన్నికవుతూ అటుప్రజాప్రతినిధిగాను ఇటు మాఫియాడాన్‌గాను ఎదిగిన ఆతిక్ అహ్మద్ సామ్రాజ్యాన్ని ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ కూకటివేళ్లతో పెకలించారు. కేవలం 48 రోజుల్లోనే ఆతిక్ అహ్మద్‌సామ్రాజ్యం భూస్థాపితం అయింది. ఆతిక్‌అహ్మద్ ఆతడి అనుచరులకు చెందిన 1400 కోట్లఆస్తులను జప్తుచేసారు. నేరాలతోనే ఈ ఆస్తులు సంపాదించారని పోలీసులు తెలిపారు. ఈడీ కూడా రంగంలోకి దిగి 100 కోట్లకుపైగా ఆస్తులు, 50 డొల్లకొంపెనల గుట్టును బయటపెట్టింది. ఈ డొల్లకంపెనీలను ఉపయోగించుకుని ఆతిక్ నేరాలుచేసి సంపాదించిన నల్లధనాన్ని వైట్‌గా మార్చుకునేవాడని తేలింది.ఆతిక్ అహ్మద్‌తోపాటు ఆతడి ఇద్దరు కొడుకులు జైలులో ఉండగా మూడో కుమారుడు అసద్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఇద్దరు మైనర్‌కుమారులు జువైనల్ హోంలో ఉండగా ఆతడిభార్య షైస్టాపర్వీన్‌పరారీలో ఉంది. ఆతిక్‌సోదరుడు అష్రఫ్‌సైతంజైలు జీవితంలో ఉన్నాడు. 1400 కోట్ల విలువైన ఆతిక్ గ్యాంగ్ ఆస్తులు జప్తుకాగా ఇడికి చెందిన1 5 బృందాలు 108 కోట్ల విలువైన ఆస్తులు బయటపెట్టాయి. ఆతిక్‌పై మనీలాండరింగ్‌కేసులు విచారణ ముమ్మరంచేసాయి. 50కిపైగా డొల్లకంపెనీలు వేరే వ్యక్తులపేరిట నడుస్తున్నప్పటికీ ఆతిక్ ఆతడి గ్యాంగ్ ఆకంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లుచూపించారని ఈడీ గుర్తించింది. ఆతిక్‌ముఖ్య అనుచరులందరికీ ఇడి నోటీసులు జారీచేసింది.

# 43మంది అభ్యర్థులతో కాంగ్రెస్ 3వ జాబితా

**బెంగళూర్, ఏప్రిల్ 15:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 43మంది అభ్యర్థులతో కూడిన మూడవ జాబితాను కాంగ్రెస్ శనివారం విడుదల చేసింది. టికెట్ రాకపోవడంతో బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఉపముఖ్యమంత్రి లక్ష్మణ్‌సవాడేకు అథానీ స్థానాన్ని కేటాయించారు. కోలార్ స్థానాన్ని కొత్తూరు జి.మంజునాథ్‌కు కేటా యించారు. కోలార్ నుంచి పోటీ చేయాలనుకున్న సిద్ధరామయ్యకు ఇప్పటికే మైసూర్ జిల్లాలోని వరుణ స్థానాన్ని కేటాయించారు.

# 68.58 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు - 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 15:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 68.58 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.42 లక్షలమందిచనిపోయారు. మరో 39,519 మందిపరిస్థితి విషమించింది. ప్రతి పదిలక్షల జనాభాలో 87,954 మందికి కరోనాసోకుతుంటే 878 మంది చనిపోతున్నారు. రికవరీలపరంగా చూసప్తే 65.83 లక్షలవరకూ ఉన్నాయి. మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ఆరోగ్యసంస్థ ప్రకటించింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికికరోనాసోకి 20.34 లక్షలమంది చనిపోయారు. మరో 6417 మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదుకాగా 21.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగారో 27.10 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.59 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,509 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.01 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండామరో 1.42 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.67 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,74,359 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 26,940 మంది చని పోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,56,703 మంది ఇప్పటికీ ఆసు పత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవు తున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలు వరించాయి.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
**OPERATION CIRCLE : ELURU**

**OPEN-TENDER NOTICE No: T2/01/ 2023-24**

Open tenders are invited from the registered contractors from 15.04.2023 for "Providing of labour charges for loading & unloading of DTRs, CTPT Sets, CTs, PTs and other O&M Materials at SPM Center, Eluru in Operation Circle, Eluru for Rs.5Lakhs" For downloading detailed tender notice explore website **www.apeasternpower.com** or contact O/o the Superintending Engineer, Operation, Eluru. The last date for receipt of Tender is **29-04-2023 at 15:00Hrs.**

**Ph : 9440902927** Advt-12 **Superintending Engineer**

# ఇక వడివడిగా రాకెట్ అనుసంధానం

## సమయం తగ్గించడమే ఇస్రో లక్ష్యం

## పిఎస్ఎల్వి సి-55తో ఇది ప్రారంభం

## 22న సింగపూర్ ఉపగ్రహంతో నింగికి దూసుకెళ్లనున్న రాకెట్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎప్పటికప్పుడు సరికొత్త సాంకేతిక వ్యవస్థను సమకూర్చుకుంటోంది. ఇస్రోకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతెచ్చిన పిఎస్ఎల్వి సిరీస్ రాకెట్లు ఇక వడివడిగా అనుసంధానం జరుపుకునే అవకాశం వచ్చింది. నాలుగు దశల ఈ తరహా రాకెట్‌ను రెండు చోట్ల అనుసంధానం చేసుకొని సమయం తగ్గించుకునేందుకు శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నం ఫలించింది. ఈ నెల 22న శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్న పిఎస్ఎల్వి సి-55 రాకెట్‌తోనే ఈ ప్రక్రియ మొదలవుతోంది. పూర్తి కమర్షియల్ ప్రయోగంగా సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి చేర్చనున్నారు. అయితే రాకెట్ లోని వివిధ దశల అనుసంధానానికి పట్టే సమయాన్ని తగ్గించడానికి సమాంతర ఇంటిగ్రేషన్ ప్రక్రియను ఇస్రో ఈ ప్రయోగం ద్వారా ఉపయోగిస్తోంది. ఇంతకు ముందు



షార్‌లో పిఎస్ఎల్వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనం



షార్ మొదటి ప్రయోగ వేదిక వద్ద పిఎస్ఎల్వి సి-55

ప్రయోగాల మాదిరి కాకుండా ఈ రాకెట్‌లోని వివిధ దశలను అనుసంధానం చేసి ఏకీకృతం చేయడానికి ఉపయోగించిన ప్రక్రియ ఇది. పిఎస్ఎల్వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి(పిఐఎఫ్) అనే నూతన అనుసంధాన భవనాన్ని ఇప్పటికే షార్‌లో నిర్మించారు. గత ఏడాది ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దీన్ని స్వయంగా ప్రారంభించారు. ఈ భవనంలో మొట్టమొదటిసారి పిఎస్ ఎల్వి సి-55లోని మొదటి రెండవ దశలను అనుసంధానం చేశారు.

**గతానికి భిన్నంగా:** గతంలో పిఎస్ఎల్వి రాకెట్ల దశలన్నీ మొదటి ప్రయోగ వేదిక మీద మొబైల్ సర్వీస్ టవర్ సహాయంతో అనుసంధానం చేసేవారు. ఇప్పుడు పిఐఎఫ్ భవనంలో మొదటి, రెండు దశలు కొత్త మొబైల్ లాంచ్ ఫెడస్టల్‌పై కలిపి నిర్మిస్తున్నారు. పిఐఎఫ్‌లో తొలి రెండు దశలు కలిపే సమయాన మొదటి ప్రయోగ వేదికపై ఇతర సాంకేతిక కార్యక్రమాలను పూర్తి చేసుకునే అవకాశం కలిగింది. మొబైల్ లాంచ్ ఫెడస్టల్‌పై అనుసంధానించబడిన దశలను పిఎస్ఎల్వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి నుంచి రైలు పట్టాలపై మొదటి ప్రయోగ వేదికకు చేర్చడం ఈ సారి నూతన ప్రక్రియ. తరువాత రెండవ దశపైన మూడు, నాలుగు దశల మాడ్యూల్‌ను అమర్చి చివరిగా ఎక్విప్‌మెంట్ వేపై ఉపగ్రహాన్ని అమర్చి హీట్‌షీల్డ్‌ను బిగిస్తారు. ఈ సరికొత్త ప్రక్రియవలన సమయం గణనీయంగా ఆదా అవుతుంది. ఈ కారణంగా సంవత్సరంలో ప్రయోగించే పి ఎస్ఎల్వి రాకెట్ల ప్రయోగాలసంఖ్య మరింత పెరుగుతుంది. ఇప్పటికే ఈ మూడవ తరహా రాకెట్ అయిన పిఎస్ఎల్వి మన ఇస్రోకు అత్యధిక ప్రయోగ విజయాలను అందించింది. స్వదేశీ విదేశీ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చి భారత్‌కు వాణిజ్య లాభాల రుచి చూపించిన రాకెట్ ఇది. 33 దేశాలకు సంబంధించిన సుమారు 300 కస్టమర్ శాటిలైట్లను అంతరిక్షంలోకి చేర్చిన ఘనత మన పిఎస్ఎల్విలదే. ఈ సరి కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ఇకపై పిఎస్ఎల్విల ప్రయోగాల సంఖ్య పెరుగుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు చెప్తున్నారు. మరో వారంరోజుల్లోనే పిఎస్ఎల్వి సి-55 రాకెట్‌ను ప్రయోగిస్తున్న కారణంగా శ్రీహరికోటలో ఏర్పాట్లు జోరందుకున్నాయి.



మీడియా సమావేశంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, జోగిరమేష్, రోజా, ఎంపీ మోపిదేవి వెంకటరమణ

# జగన్‌కున్న ప్రజాదరణ చూసి చంద్రబాబుకు మతిభ్రమించింది

### మంత్రులు ఆదిమూలపు సురేష్, జోగి రమేష్

విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి: సీఎం జగన్‌కున్న ప్రజాదరణను చూసి టీడీపీ నేత చంద్రబాబు తట్టుకోలేక మతిభ్రమించి,అసహనంతో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్, జోగి రమేష్,ఎంపీ మోపీదేవి వెంకటరమణలు అన్నారు.శనివారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సహ మంత్రి రోజాతో కలిసి మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమంపై మీడియా సమావేశంలో మాట్లాడారు.వచ్చే ఎన్నికల్లో తిరిగి గెలవగలననే నమ్మకం చంద్రబాబు కోల్పోయాడన్నారు.ఆయన,ఆయన కుమారుడు లోకేష్‌లు తమ,తమ నియోజకవర్గాల్లో తీవ్ర పరాజయాలను ఎదుర్కొంటారని వారు జోస్యం చేప్తారు.ఐదేళ్ళ పాలనా కాలంలో చంద్రబాబు తాను ఇది చేసానని చెప్పుకునే స్థితిలో లేదన్నారు.గత నాలుగేళ్ళ సీఎం జగన్ పాలనలో ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను 95శాతానికిపైగా అమలు చేసారన్నారు.ప్రజలకు మంచి చేసారు కాబట్టే జగనన్న ఏడు లక్షల మంది సైన్యం ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్తున్నారన్నారు.వారం రోజుల్లో 63లక్షల కుటుంబాలను సర్వే చేయగా,సీఎంకు మద్దతు తెలుపుతూ 47లక్షల మిస్ట్‌కాల్స్ వచ్చాయని వెల్లడించారు.ఇది ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకమన్నారు.ఇదొక చారిత్రాత్మక ప్రజామద్దతుగా పేర్కొన్నారు.పాదయాత్రలో వైఎస్ జగన్ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని నేరుగా మేనిఫెస్టోలో పెట్టారన్నారు.అవన్ని పరిష్కరించారన్నారు.ప్రజలు జగనన్న సైన్యం దృష్టికి మెగా సర్వేలో తీసుకుని వచ్చే కొత్త సమస్యలను సైతం సీఎం జగన్ పరిష్కరిస్తారన్నారు.మేము ప్రజలకు మేలు చేసాం కాబట్టే వాటిని ప్రజలకు గణాంకాలతో చూపించి వివరిస్తున్నామన్నారు. మాకు ఓటు వేయని వారికి కుడా సాయం చేసామన్నారు. అందరికి మేలు చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు.టీడీపీ కోటలు బద్దలవుతున్నాయన్నారు.ఏడు లక్షల మంది జగనన్న సైనికులు చేస్తున్న సర్వేలో ఇదే విషయం స్పష్టమవుతుందన్నారు.కరోనా వలన ఆర్థిక సమస్యలు వచ్చినా ఏపీ అభివృద్ధిలో ముందుకు దూసుపోతుందన్నారు. సీఎం జగన్ సుపరిపాలన వలనే ఇది సాధ్యమందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, మహిళలు,అగ్రవర్ణపేదలకు అండగా నిలబడిన ఘనత సీఎం జగన్‌దన్నారు. చంద్రబాబు ఉత్తర కుమార ప్రగల్బాలు మానుకోవాలని హితవు చెప్పారు. రాష్ట్రంలో అన్నినియోజకవర్గాల్లో సీఎం జగన్‌కు సంపూర్ణ మద్దతు లభిస్తోందన్నారు.

# రాజంపేటలో మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

### కలెక్టర్ గిరీషా పిఎస్



**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** రాష్ట్రంలోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో అన్నమయ్య జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ గిరీషా పిఎస్ వెల్లడించారు. శనివారం అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యువత లక్ష్యసాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తే ఎంత కష్టమైన సాధించవచ్చు అన్నారు. ఉద్యోగం కోసం నిరుద్యోగులు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే జాబ్‌మేళాను నిర్వహించడం ద్వారా వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించామన్నారు. నూతనంగా అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వీలైనంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాజంపేట మెగా జాబ్‌మేళాకు వేలాదిగా నిరుద్యోగులు తరలిరావడం వారికి ఉద్యోగాలు రావడం చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా ఎస్‌పి గంగాధర్, సబ్‌కలెక్టర్ అహ్మద్‌ఖాన్, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు కోటిరూపాయలు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ట్రస్ట్‌లలో ఎంతో ప్రాధాన్యత ఉన్న, పేదప్రజలకు ఉచితంగా వైద్యసేవలందించే ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు కోటి రూపాయలు విరాళాలందాయి. శనివారం హైదరాబాద్‌కు చెందిన ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఎవికె ప్రసాద్,ఎవి ఆంజనేయప్రసాద్ విరాళాల డిడిలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి అందజేశారు. అన్నమయ్యభవనంలో దాతలతో బాటు బోర్డు సభ్యుడు సనత్‌కుమార్ ఉన్నారు.

# తిరుమలలో వారాంతపు రద్దీ -వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు



**తిరుమల,ఏప్రిల్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు మొదలుకావడానికి ముందే తిరుమలకు భక్తులు పోటెత్తారు. వారాంతం శనివారం కావడంతో ఎంతో పవిత్రత ఉన్న శనివారం వెంకన్నను దర్శించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయనే విశ్వాసం భక్తులు వ్యక్తం చేస్తున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం శనివారం సాయంత్రానికి లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం- 2 క్యూకాంప్లెక్స్ నిండిపోయి భక్తుల సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసారు.

# ఇకపై నిత్యాన్నప్రసాదాలకు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటలను ప్రోత్సహించే దిశగా, గోఆధారిత వ్యవసాయం చేసే రైతులకు సహకారం అందించేందుకు తిరుమలతిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఇప్పటికే ఏడుకొండల వేంకటేశ్వరునికి ప్రతిరోజూ మూడుపూటలా రుచిగా శుచిగా భక్తితో తయారుచేస్తున్న నిత్యనైవేద్యప్రసాదాలను ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే వినియోగిస్తున్నారు. ఇకపై రానున్న రోజుల్లో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ్డిస్తున్న నిత్యాన్నప్రసాదాలను ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులను వినియోగించాలని శనివారం టిటిడి బోర్డు నిర్ణయించింది. రసాయనాలు వాడని, ఎరువులు వాడని వ్యవసాయంతో పండించిన ఆరోగ్యకరమైన ఆహారపంటలతో ఉత్పత్తిచేసిన 12రకాల ఉత్పత్తులను సేకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిమగ్నమైంది. ఆంధ్రప్రదేశ్ రైతుసాధికారసంస్థ, మార్క్‌ఫెడ్‌లతో ఒప్పందం కుదుర్చుకుని ధరల నిర్ణయంపై బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సనత్‌కుమార్‌లతో కమిటీ ఏర్పాటుచేసింది. గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో తిరుమలేశునికి నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి వీలుగా 12 రకాల ఆహారపదార్థాలు అవసరమవుతాయి. రానున్న రోజుల్లో బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, ఉద్దిపప్పు సేకరించేందుకు నిర్ణయించింది. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగంచని పంట ఉత్పత్తులను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటామని, భక్తులకు ఆరోగ్యకరమైన అన్నప్రసాదాలు పంపిణీచేయనున్నారు. ఇప్పటికే కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ అయిన వేంకటేశ్వరునికి నిత్యనైవేద్య సమర్పణ కూడా ప్రత్యేకంగానే ఉంటుంది. ఆలయంలోపల కట్టెలపొయ్యిమీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారుచేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్నలడ్డులను అందిస్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ,దోస,జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా(పంచామృతం) ,శుద్దన్నం, పాయసం ,నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది. ఇదేగాక ఆలయంలో స్వామివారికి ప్రకృతిసిద్ధంగా దేశీయ గోవుల నుంచి సేకరించిన పాలు, వెన్న,నెయ్యిని స్వామివారి అభిషేకం, సుప్రభాత సేవలో వినియోగిస్తున్నారు. ఇందుకు తిరుమల, తిరుపతిలోని టిటిడి గోశాలల్లో దేశీయ గోవులను సంరక్షిస్తున్నారు. 130వరకు దేశవాళీ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా వినియోగిస్తున్నారు. ఏటా టిటిడికి శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీ కోసం 7వేల టన్నుల శనగలు, 896టన్నుల రెడ్‌గ్రామ్‌దాల్, 215 టన్నుల బ్లాక్‌గ్రామ్‌దాల్, 474టన్నుల బెల్లం, 54టన్నుల ధనియాలు, 25టన్నుల పసుపు, 237 టన్నుల సోనామసూరి బియ్యం ,22టన్నుల జీలకర్ర, 83టన్నుల ఎండుమిర్చి, 284టన్నుల పెసరపప్పు, 25టన్నుల శనగకాయలు అవసరం. ఇప్పుడు ఈ ఆహారపదార్థాలన్నిటినీ ప్రకృతి వ్యవసాయంతో పండించిన రైతుల నుంచి కొనుగోలు చేస్తారు.

# శివయ్య దర్శనానికి పెరిగిన భక్తుల తాకిడి

### పరివారదేవతలకు అభిషేకాలు - శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిటలాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను



పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. అనూహ్యంగా పెరిగిన రద్దీ: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. శివానందైక నిలయం జనంతో కిట కిట: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# 29న అనకాపల్లిలో బిసిల బహిరంగ సభ

### బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని ,కేంద్రంలోబిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్29న అనకాపల్లిలో బిసిల బహిరంగసభ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జాతీయ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లోని బిసిభవన్‌లో ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ రాష్ట్ర కన్వీనర్ దుర్గానరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బిహార్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలల్లో పర్యటించి బిసి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో భారీ బహిరంగసభలు జరపాలని తీర్మానించడం జరిగిందన్నారు. బిసిలు పార్టీలకు అతీతంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని త్వరలో దేశవ్యాప్త పర్యటన చేస్తానని కృష్ణయ్య పేర్కొన్నారు. ఏపీ కన్వీనర్ దుర్గా నరేష్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిలుల పెట్టి, చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిఆవస్, రాష్ట్ర మహిళా కన్వీనర్ హేమలత, అనంతయ్య, రాజేందర్, సురేష్, పృథ్వీగౌడ్, వరప్రకాశ్, విక్రం, రాకేశ్ రాయుడు, మురళి ,నూకరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కూడా కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి

**కర్నూలు రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త** మండల పరిధిలోని వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని కూడా చైర్మన్ కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు,ఆలయ ఈఓ సీతారామిరెడ్డిలు కోట్ల హార్షవర్ధన్‌రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి శాలువా కప్పి సన్మానం చేశారు. అమ్మవారికి నిమ్మకాయల దండ,తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నందనపల్లె గ్రామస్తుల కోరిక మేరకు నందనపల్లె బస్టాప్ సమీపాన వల్లీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం కోసం వచ్చానని వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నామన్నారు.

# ప్రజల వద్దకే పాలన వైఎస్సార్సీ ఘనత

### - సచివాలయాల ద్వారా మెరుగైన పాలన

### - ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి

**వేంపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నాల్గో రోజు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి నవరత్నాల సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగారు. గ్రామంలోని సమస్యలపై ఆయన దృష్టి సాఇంచి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నట్లు చెప్పారు. పేదరిక



నిర్మూలనకై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటా వెలుగులు నింపాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రాచనేని వేణు, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, ఇడుపులపాయ సర్పంచి చలపతి, మాజీ ఉప సర్పంచి శంకరయ్య, యువ నాయకుడు కావలి క్రిష్ణతేజ, శ్రావణ్, గోపీ, మహేష్, దర్బార్, అంజి, హుసేన్‌పీరా, చాను, అజీమ్, హరినాథ్, బాబా, తదితరులు పాల్గొన్నారు. - రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గండిరోడ్డులోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం నుండి నాలుగురోడ్ల కూడలి వరకు వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. అనంతరం అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రాష్ట్రం మీదుగా సంబల్పూర్-కోయంబత్తూరు మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తూర్పు తీర రైల్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా సంబల్పూర్-కోయంబత్తూరు-సంబల్పూర్‌ల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సాంభల్పూర్ నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 08311 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 19 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం ఉదయం 10:55 గంటలకు సాంభల్పూర్ నుంచి బయల్దేరి గురువారం రాత్రి 9:45 గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కోయంబత్తూరు నుంచి సంబల్పూర్ వెళ్లే నెంబర్ 08312 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి జూన్ 30 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు కోయంబత్తూరు నుంచి బయల్దేరి శనివారం రాత్రి 9:15 గంటలకు సంబల్పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో, బర్గార్‌రోడ్, బాలంగీర్, తిత్లాఘర్, కశింగ, మునిగుడ, రాయఘడ్, పార్వతిపురం, బొబ్బిలి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, భీమవరం, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, పెరంబూరు, కాట్పాడి, జోలార్ పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

### - ఎమ్మెల్యే ఏలూరి, టిడిపి మహిళా అధ్యక్షురాలు అనిత

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను అంతమొందించి, అంబేద్కర్ ఆవయాలను తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా ఇంకొల్లులో జరిగిన ఎస్సీ,ఎస్టీ, బి.సి, మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జై భీమ్ జై తెలుగుదేశం బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, చీరాల టీడీపీ ఇన్‌చార్జి ఎం.ఎం.కొండయ్యలు మాట్లాడారు. నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలాలను దళితులకు అందించకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రజలు కంకణ బద్దులు కావాలన్నారు. తెలుగుదేశంపార్టీ ఎస్సీ,ఎస్టీ,బి,సి, మైనార్టీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల రూపకల్పన చేసిందన్నారు.కాని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పథకాలను నిలిపి వేసిందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బి.సి, మైనార్టీలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చెందిందన్నారు. తండ్రి శవం పక్కనే సంతకాలతో ఏర్పడిన పార్టీ టీడీపీ కాదన్నారు. దళిత బిడ్డను పార్లమెంట్‌లో స్పీకర్‌గా కూర్చోపెట్టిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో జై భీమ్ జై తెలుగుదేశం కార్యక్రమానికి సింహాద్రి యాదవ్,సలగల రాజశేఖర్‌బబు, దేవతోటి నాగరాజు, దేవతోటి సుందరరావు, షేక్‌అబ్దుల్ రజాక్, కోడూరి బ్రహ్మాచారి, గుంజి వెంకట్రావు, వలేరు మార్కు,బేతపూడి సురేష్, తిరుమలశెట్టి శ్రీను, షేక్ జమాలుద్దీన్, పావులూరి రవీచంద్ర, కిరణ్, బెజ్జం అఃల్, పర్చూరు నియోజకవర్గ తెలుగు యువతప్రధాన కార్యదర్శి దేవతోటి నాగరాజు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సేవల దిశగా కృషి

### - టిటిడి బోర్డుఎక్స్అఫిషియోసభ్యుడు సత్యనారాయణ

**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు మరింత మెరుగైన సేవలందించే దిశగా కృషి చేస్తానని రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్, టిటిడి బోర్డు ఎక్స్అఫిషియో సభ్యుడు సత్యనారాయణ తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో బోర్డులో ఎక్స్అఫిషియో సభ్యుడుగా పనిచేసే భాగ్యం కలిగిందన్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సత్యనారాయణ కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోపలకు విచ్చేశారు. ఈయనకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు.

# బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందాం :

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ




**జగ్గయ్యపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** నిరంకుశ, ప్రజా వ్యతిరేక, మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సిపిఐ ఏపి రాష్ట్ర కార్యదర్శి ్క రామకృష్ణ పిలుపునిచ్చారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో నిర్వహించిన ప్రచార భేరి ర్యాలీలో పాల్గొన్న రామకృష్ణ ఎన్టీఆర్ విగ్రహ కూడలిలో ప్రసంగించారు. బిజెపి కేంద్ర పరిపాలనపై విమర్శలు ఆరోపణలు గుప్పిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై ఆయన నిప్పులు చెరిగారు. కేంద్రాన్ని ప్రశ్నించాలన్నా, అభివృద్ధి పర్చాలన్నా, కేంద్ర ప్రభుత్వ తప్పిదాల గురించి మాట్లాడాలన్నా సిఎం జగన్మోహనరెడ్డికి నోరు పెగలదన్నారు. ప్రధాని నరేంద్రమోడి ముందు సిఎంకు ఏమాత్రం ప్రశ్నించే పరిస్థితి లేదన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గురించి, ప్రత్యేక హోదా, కడప స్టీల్‌ప్లాంట్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి మాట్లాడలేదని అందువల్ల రాష్ట్రానికి మేలు జరుగటం లేదన్నారు. అప్పులు చేసినా ఫర్వాలేదు కాని శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ఎక్కడైనా ఒక ప్రాజెక్టు కట్టారా అంటూ ప్రశ్నించారు. పది వేల మందికి ఉద్యోగాలు ఇవ్వలేకపోయారని, వాలంటీర్లు గౌరవ వేతనం పొందే వారేనని, వారు ప్రభుత్వ ఉద్యోగులు కారని అన్నారు. అసమర్థత వలన ఇవాళ రాష్ట్రాన్ని దివాళా తీసే పరిస్థితికి తీసుకువచ్చారన్నారు. ఎన్నికల ముందు 25 మంది ఎంపిలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానన్న జగన్మోహనరెడ్డి ఏమీ చెయ్యలేని అసమర్థతతో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారన్నారు. దేశవ్యాప ంగా 21 పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బిజెపి ప్రభుత్వం సంగతి చూడటం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేండ్లలో రాష్ట్రంలో ఏమి సాధించారో చెప్పాలన్నారు. ఒకటవ తేదీన జీతాలిచ్చే పరిస్థితిలేదన్నారు. రాబోవు కాలంలో రాష్ట్రానికి పది లక్షల కోట్ల అప్పు ఉండబోతుందని, దీనికి వడ్డీ ఎవరు చెల్లించాలో ఈప్రభుత్వం చెప్పాలని డిమాండ్‌చేశారు. ధరలు పెరిగిపోయి సామాన్య ప్రజలు జీవించటం దుర్భరంగా మారిందన్నారు. బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంతో రాజకీయపార్టీలు, ట్రేడ్ సంఘాలు సంఘటితంగా పనిచేసి మోడి ప్రభుత్వాన్ని గద్దెదించటం ఖాయమని అన్నారు. కాగా కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి తదితర వాపపక్షాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఈడిగపల్లె సమీపంలో ఘోర రోడ్డుప్రమాదం

## ఆటోను ఢీ కొన్న లారీ - యువకుడి దుర్మరణం

## ముగ్గురికి తీవ్రగాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం



**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** బి.కొత్తకోట మండలం కోటావూరు పంచాయితీ ఈడిగపల్లె సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొనడంతో ఓ యువకుడు అక్కడిక్కడే దుర్మరణం చెందగా మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో బెంగుళూరుకు రెఫర్ చేశారు. పోలీసుల కథనం మేరకు పిటిఎం మండలం బెట్టకొండ గ్రామానికి చెందిన వెంకటేష్(23) పిటిఎంలోని బేకరీలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపత్యంలో వెంకటేష్, ఇతని స్నేహితులు బి.కొత్తకోట మండలం బీసికాలనీకి చెందిన అజయ్(20) ఎస్‌సి కాలనీకి చెందిన నరేష్(21)దేగానిపల్లెకు చెందిన వృద్వీ(22)లు శనివారం సొంతపనులపై ఆటోలో మదనపల్లెకు వెళ్ళారు. అనంతరం అక్కడి నుంచి తిరిగి ప్రయాణంలో స్వగ్రామానికి బయలుదేరారు. దారిలో బి.కొత్తకోట మండలం ఈడిగపల్లె సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో వెంకటేష్ అక్కడిక్కడే దుర్మరణం చెందగా అజయ్, నరేష్, వృద్వీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో ఆటో ముందుబాగం పూర్తిగా ద్వంసమైంది. గమనించిన స్థానికులు వెంటనే బి.కొత్తకోట పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులను 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడ అజయ్, వృద్వీల పరిస్తితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యంకోసం బెంగుళూరకు రెఫర్ చేశారు. సమాచారం అందుకొన్న బి.కొత్తకోట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. ఈ ఘటనతో బెట్టకొండ గ్రామంలో విషాధం అలుముకొంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ చెప్పారు.

# అద్దంకిలో న్యాయ సేవా శిబిరం

- నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నిర్వహణ
- పోలీస్ శాఖ నుండి ప్రత్యేకంగా ఐదు స్టాల్స్ ఏర్పాటు
- ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి హాజరు



**అద్దంకి, ఏప్రిల్, 15 ప్రభాతవార్త** అద్దంకి పట్టణంలో నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో న్యాయసేవా అవగాహన శిబిరం జరిగింది. ఈ సదస్సుకు ప్రకాశంజిల్లా జడ్జి ఎ. భారతి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పేదరికం నిర్మూలన, వయోవృద్ధుల సంరక్షణతోపాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఐదు అంశాలపై ప్రత్యేక స్టాల్స్‌ను కూడ ఏర్పాటు చేసారు. పేదరిక నిర్మూలనకు సమర్థవంతంగా చేపట్టవలసిన చర్యలను, 2015 పథకం సూచిస్తున్న అంశాల అమలు, వయోవృద్ధులకు కొరకు 2016లోని చట్టం న్యాయ సలహా పథకం, ప్రజలకు ఉచిత న్యాయ సేవలకు సంబంధించి ఈ సదస్సులో వివరించారు. ముందుగా జిల్లా జడ్జి ఎ.భారతిచే కోర్టు అవరణలో మొక్కను నాటించారు. ఆనంతరం పోలీసు వారు ఏర్పాటు చేసిన అవగాహన శిబిరాలను జిల్లా జడ్జి ప్రారంభించారు. సభలో న్యాయవాది సమకూర్చిన దుస్తులను 30మందికి జిల్లా జడ్జి భారతిచే పంపిణీ చేసారు. అద్దంకి పోలీసు వారి ఆధ్వర్యంలో ప్రమాదాలను నివారించేందుకు నిర్వహిస్తున్న నో యాక్సిడెంట్ డే స్టాల్ ఏర్పాటు చేసిన ప్రత్యేక చిత్ర పటాలను, అందు కోసం తీసుకున్న చర్యలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్ అకర్షణగా నిలిచింది.

ఇక దొంగతనాల నివారణ కొరకు ఏర్పాటు చేసిన స్టాల్, దిశ యాప్‌స్టాల్, స్పందనస్టాల్, సంకల్పం స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన పలు చిత్రమాలికలు విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎ.భారతితోపాటు జిల్లా లీగల్ సర్వీసెస్ సీనియర్ సివిల్ జడ్జి కె. శ్యాంబాబు, అద్ ంకి సీనియర్ సివిల్ జడ్జి బాబు నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. బుజ్జప్ప, బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, అద్దంకి తహాశీల్దార్ సుబ్బారెడ్డి, అద్దంకి సి.ఐ. ఎం. రోశయ్య, సిజె భారత్, తదితర అధికారులు, న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం తగ్గదు

## -సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గదని తేలిపోయిందని అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను పూర్తి స్థాయిలో నడిపేందుకు మూలధనం సేకరణ కోసం బిడ్డింగ్ నిర్వహణ కూడా ఖాయమని అర్ధమైంది. ఈసారి మూలధనసేకరణ కోసం ఉన్న పోటీని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం ఏప్రిల్ 20 వరకూ బిడ్ల కోసం ఆసక్తి వ్యక్తీకరణ చేసే గడువు కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో ఇవాళ బిడ్ దాఖలు చేసిన సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కు మూలధనం సమకూర్చడం ద్వారా తయారైన స్టీల్‌ప్లాంట్ కాపాడుకునేందుకు విరాళాలు సేకరించి ఆ మొత్తం తామే ఇవ్వాలని వీవీ లక్ష్మీనారాయణ నిర్ణయించారు. ఇందుకోసం విశాఖలో విరాళాలు సేకరించాలని ఆయన నిర్ణయించారు. దీంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ బిడ్ల వ్యవహారం మరో మలుపు తిరిగినట్లయింది. ఇవాళ విశాఖ స్టీల్‌ప్లాంట్ బిడ్ కోసం ఆసక్తి వ్యక్తీకరణ చేసిన జేడీ లక్ష్మీనారాయణ కీలకవ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ తెలుగు వారందరికీ బిడ్డ లాంటిదని దానిన జాగ్రాత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇందుకోసం తాను వైజాగ్ స్టీల్ బిడ్ దాఖలు చేశానన్నార. అలాగే ఈ స్టీల్‌ప్లాంట్ బిడ్‌కు కొత్త విధానంలో నిధులు సేకరించబోతున్నట్లు లక్ష్మీనారాయణ వెల్లడించారు. దీంతో ఈ కొత్త విధానంపై చర్చ మొదలైంది. లక్ష్మీనారాయణ చెబుతున్న కొత్త విధానం ప్రకారం క్రౌడ్ ఫండింగ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్ వంటి విధానాల్లో నిధులు విరాళాల రూపంలో సేకరించబోతున్నరు 8.5 కోట్ల మంది నెలకు వంద రూపాయలు చొప్పున ఇస్తే రూ. 850 కోట్లు జమ అవుతాయని ఇలా నాలుగు నెలల పాటు ఇస్తే స్టీల్‌ప్లాంట్ కోసం అవసరమైన బిడ్ ్ంగ్ మొత్తం సమీకరించవచ్చుని సీబీఐ మాజీ జేడీ తెలిపారు. దీంతో ఇప్పుడు వివి లక్ష్మీనారాయణ విరాళాల సేకరణ ఆసక్తి రేపుతోంది.

# తెలుగువారి ప్రతిష్టను ఇనుమడింపచేసిన కందుకూరి వీరేశలింగం

## రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి

**సచివాలయం. ఏ ప్రిల్ 15. ప్రభాతవార్త.** గొప్ప సంఘ సంస్కర్త శ్రీ కందుకూరి వీరేశలింగం గారి జయంతి సందర్భంగా నాటక రంగ కళాకారులకు రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్ద మేనేజింగ్ డైరెక్టర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక రుగ్మతలను రూపుమాపాలనే ధ్యేయంతో నాటక, సాహిత్య, కళా రంగాల్లో ఎనలేని సేవలు చేసి తెలుగు వారి ప్రతిష్టను ఇనుమడింపజేసిన శ్రీ కందుకూరి వీరేశలింగం చిరస్మరణీయులనా ్నరు. శ్రీ కందుకూరి వీరేశలింగం జన్మదినమైన ఏప్రిల్ 16వ తేదిన ఏటా తెలుగు నాటక రంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ సాహిత్య చదువరిగా, రచయితగా కందుకూరి సృజన, ధారణ, పాండిత్యం అపారమన్నారు. ఆధునిక తెలుగు వచన వికాసానికి పలు రంగాలలో పునాదులు వేసిన కారణంగా కందుకూరి వారిని, పింగళి లక్ష్మీకాంతం గారు గద్య తిక్కన అని పిలిచారన్నారు. అటువంటి గొప్ప సంఘ సంస్కర్తను మనం ఈ రోజు స్మరించుకోవడం గొప్ప అదృష్టమని రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్ద ఎండి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నవయుగ వైతాళికుడు, శ్రీ కందుకూరి వీరేశలింగం తెలుగు నాటక, సాహిత్య, కళా రంగాల్లో ఎనలేని సేవలు చేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్ద చైర్మన్ పోసాని కృష్ణమురళి అన్నారు. ఎంతో సామాజిక స్పృహ కలిగిన సంఘసంస ్కర్తగా, రచయితగా వీరేశలింగంకు అనేక విశిష్టతలు ఉన్నాయన్నారు. అనేక విషయాలలో ఆంధ్రులకు ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు, ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన వ్యక్తి కందుకూరి వీరేశలింగం అన్నారు.

175 సంవత్సరాల క్రితం రాజమహేంద్రవరంలో జన్మించిన శ్రీ కందుకూరి వీరేశలింగం గారు 1919 సంవత్సరంలో మరణించే వరకు నాటకం, సాహిత్యం, కళలు సామాజిక రుగ్మతలను రూపుమాపాలనే గొప్ప లక్ష్యంతో కృషి చేశారన్నారు. శ్రీ కందుకూరి వీరేశలింగం స్ఫూర్తివంతమైన జీవితం అందరికి ఆదర్శప్రాయమని రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్ద స్మరించుకుంది.

# ప్రేమపేరుతో విద్యార్థిని బలి

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్‌లో గత వారం రోజులక్రితం జరిగిన బి.టెక్ విద్యార్దిని అనుమానాస్పద మృతి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక్కగానొక్క కుమార్తెను ఉన్నతచదువులు చదివించి మెట్టినింటికి పంపించాల్సిన తల్లిదండ్రులకు ఆ కుమార్తె ఇక తిరిగిరాని లోకాలకు వెళ్ళిందనే వార్త నెల్లూరు జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులను కంటతడి పెట్టించింది. వరాలలోకి వెళితే.. ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్‌లో రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినికి అదే కాలేజి నిర్వాహకుడిలో ఒకరికి కారుడ్రైవర్‌గా పనిచేస్తున్న అనంతసాగరం మండలానికి చెందిన శశి అనేవ్యక్తి ప్రేమ పేరుతో వంచించి ఐదునెలల గర్భవతిగా చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం. విద్యార్దిని పలుమార్లు వివాహం చేసుకోమని అడుగగా తనకు అధికారబలం ఉందని ముఖం చాటేసినట్లుగా నిందితుడిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎట్టకేలకు బలవంతంగా విద్యార్థినికి అబార్షన్ చేయించేందుకు ఒక ఆర్.ఎమ్.పి ఇచ్చిన మందులు వాడగా అవి వికటించి తీవ్ర రక్తస్రావం అయినట్లు తెలిసింది. తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలో వున్నటువంటి విద్యార్థినిని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందిందని ధ్రువీకరించడంతో గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఆమె స్వగ్రామానికి తరలించడంతో అనేక అనుమానాలు వున్నాయని విద్యార్ది సంఘాలు ఆరోపించడంతో ఎట్టకేలకు నెల్లూరు రూరల్ పోలీసులు హత్యకేసుగా నమోదుచేశారు. శశి అతని స్నేహితులను అరెస్టుచేసి విచారణ చేస్తున్నారు.

# ఎస్సీకాలనీ ముఖద్వారం నిర్మాణాన్ని అడ్డుకున్న అగ్రవర్ణాలు

## - ఎస్సీలు, అగ్రవర్ణాల మధ్య ఉద్రిక్తత - పోలీసులు రంగప్రవేశం

**య ర్రగొండపాలెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త** యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎస్సీ వర్గానికి చెందిన మాదిగలు ఆర్చీ నిరా ్మణాన్ని మొదలుపెట్టారు. అయితే తాము పోలేరమ్మ గుడికి ఏవిధంగా వెళ్లాలని ఆగ్రవర్ణాలకు చెందిన రెడ్డి సామాజిక వర్గం వారు ఆర్చీ నిర్మాణం పనులను అడ్డుకున్నారు. దీంతో ఎస్సీలు,ఆగ్రవర్ణాల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాల వారిని అక్కడ నుండి చెదరగొట్టిన సంఘటన పట్టణంలోని ఇజ్రాయిల్ పేటవద్ద జరిగింది. ఇశ్రాయిల్‌పేటకు వెళ్లే ప్రధాన దారికి ఎస్సీ కాలనీ వాసులంతా ఒక్కటై అక్కడ ఆర్జీ పనులు చేపట్టారు. ఈ ఆర్చీ పూర్వకాలం నుంచి ఉందని మధ్యలో అది శిధిలమై పోవడంతో తిరిగి దానిని పుననిర్మాణం కోసం పిల్లర్లు నిర్మిస్తున్నామని కాలనీవాసులు తెలిపారు. పట్టణానికి చెందిన వైకాపా నాయకులు నిర్మాణం ఆపాలని అడ్డుపడినట్లు ఎస్సీలు తెలిపారు. మీరు నిర్మించే ఆర్చీ కింద నుంచి తాము పోలేరమ్మ గుడికి వెళ్ళాలంటే అశుభమని దీనిని నిర్మించవద్దని అడ్డుపడుతున్న తెలిపారు. అక్కడకు చేరిన ఎస్సీ వర్గానికి చెందిన మహిళలు, పురుషులు అంతా ఒక్కటై ఆర్చీ నిర్మించి తీరుతామని పిల్లర్లకు సిమెంట్ వేశారు. దీంతో రెడ్ల సామాజిక వర్గానికి చెందిన వారు అక్కడ గుమికూడి అడ్డుకోవడంతో ఎస్సీలంతా తిరగబడ్డరు. రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొనడంతో వైకాపా నాయకులు తహశీల్దారు రవీంద్రారెడ్డికి సమాచారం ఇవ్వడంతో తహశీల్దార్ నిర్మాణాన్ని ఆపాలని ఆదేశించారు. అయిన ఎస్సీలు వెనక్కు తగ్గకుండా నిర్మాణం చేపట్టారు.

ఈ విషయం తెలుసుకున్న ఎస్సై జి.కోటయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రస్తుతానికి నిర్మాణం జరుగుతున్న పనులను నిలివేశారు. దీంతో ప్రస్తుతానికి పరిస్దితి అదుపులోకి వచ్చింది. నిర్మాణం వద్ద పోలీసులు పికెటింగ్ ఏర్పాటుచేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం

## ఎమ్మెల్సీ కవితపై మరో సంచలన లేఖ విడుదల చేసిన సుఖేష్‌సింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ స్కాంలో నే రుగా ఎలాంటి సం బంధాలు లేకున్నా పరోక్షంగా ఈ కేసులో నిందితులుగా వున్న వారికి నిధులు సమకూర్చినట్లుగా చెబుతున్న ఘరానా చీటర్ సుఖేష్ సింగ్ బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితపై తాజాగా మరో సంచలన లేఖను విడుదల చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న సుఖేష్ సింగ్ ఇంతకు ముందు కవితపై ఒక లేఖను విడుదల చేసి లిక్కర్ స్కాంలో తాను కవితకు నిధులు ఇచ్చిన మాట నిజమేనని చెప్పడం తెలిసిందే. అయితే ఇదంతా అబద్దమని, సుఖేష్ సింగ్ ఎవరో తన కు తెలియదని కవిత చెప్పడం విదితమే. దీనికి సమాధానంగా శనివారం నాడు సుఖేష్ సింగ్ మరో సుధీర్ఘమైన లేఖను విడుదల చేస్తూ కవిత ఫోన్ నంబర్ సహా ఆమె తో తాను చాటింగ్ చేసినప్పటి స్క్రీన్ షాట్లను షేర్ చేశాడు. తాను చెబుతున్నదంతా నూటికి నూరుపాళ్లు నిజమేనని, దమ్ముంటే దీనిపై విచారణకు రావాలని సుఖేష్ సి ంగ్ సవాల్ చేశాడు. నాకు తెలుగురాదని బిఆర్ ఎస్ నాయకులు చెబుతున్నారు, నా మాతృ భాష తెలుగేనని, తనకు తమిళం సహా పలు భాష లు తెలుసునని అతను తెలిపాడు. తాను జైల్లో వున్నా కూడా అన్ని విషయాలను ధైర్యంగా బయటకు చెబుతున్నానని, ఇదంతా నిజమేనని బిఆర్ఎస్ నాయకులకు కవితకు వెల్లడిస్తున్నానని సుఖేష్ సింగ్ తెలిపాడు. కవితతో తాను మాట్లాడినప్పటి వీడియోలు, ఫోటోలు నా వద్ద వున్నా యి. ఒక్క కవిత మాత్రమే కాదు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌తోనూ తాను మాట్లాడానని, ఆప్ నేతలతో పాటు బిఆర్ఎస్ నేతలకు తాను డబ్బులు ఇచ్చిన మాట ముమ్మాటికీ నిజమేనని అతను తన లేఖలో తెలిపాడు. కవితను తాను సొంత అక్కలాగ గౌరవిస్తానని, లిక్కర్ స్కాంలో ధైర్యం వుంటే బిఆర్ఎస్‌తో పాటు ఆప్ నేతలు విచారణకు సహకరించాలని సుఖేష్ సింగ్ సవాల్ చేశాడు. కవితకు చెందిన 6209999999, 8985699999 నంబర్లను తన ఫోన్‌లో కవితక్కగా సేవ్ చేసుకున్నట్లు అతను తన లేఖలో తెలిపాడు. నన్ను అందరు దొంగగానూ, ఆర్థిక నేరగా డుగానూ అంటున్నారని, బిఆర్ఎస్, ఆప్ నేతలు కూడా ఇందులో భాగస్వాములేనని సుఖేష్ సింగ్ తన లేఖలో తెలిపాడు. తన వద్ద మొత్తం 703 చాట్స్ వున్నాయని, ఇందులో కేజ్రీవాల్, కవిత సహా అనేక మందితో మాట్లాడినవి వున్నాయని అతను తెలిపాడు

### కర్ణాటక ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులుగా తెలంగాణ నుంచి ఏఐసిసి ఐదుగురికి అవకాశం ఇచ్చింది. ఎమ్మెల్యే సీతక్క, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి, ఆదివాసి జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్యనాయక్, టిపిసిసి ఉపాధ్యక్షులు ఓటేదుల్లా కొత్వాల్‌లకు అవకాశం ఇచ్చింది. గతంలో పార్లమెంటు నియో జకవర్గాల పరిశీలకులుగా మాజీ వర్కింగ్ ప్రసిడెంట్ కుసుమకుమార్ మాండ్య లోకసభకు, పొన్నం ప్రభాకర్‌కు హావేరి, ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్ కొలార్ నియజోకవర్గాలకు పరిశీలకులుగా ఏఐసిసి నియమించింది.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయొద్దు

# స్టీల్‌ప్లాంట్ కార్మికుల మహా పాదయాత్ర

## - పలు కార్మిక సంఘాలు, కార్మికుల నిరసనలు

## పాదయాత్రలో పాల్గొన్న సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

**విశాఖపట్నం, ఏప్రిల్ 15,ప్రభాతవార్త** విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయొద్దని కోరుతూ పలు కార్మిక సంఘాలు, కార్మికనేతలు ఇప్పటివరకు చేపట్టిన ఉద్యమంను కేంద్రప్రభుత్వం




స్పందించకపోవడంతో శనివారం గాజువాక ఆధునిక దేవాలయం నుంచి ఆధ్యాత్మిక ఆలయం వరకు సాగుతున్న ఉక్కు సంకల్పమహాపాదయాత్ర కేంద్రపాలకుల్లో పెనుమార్పులకు ఇది ప్రేరణ కావాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆయన మహాసంకల్ప మహాపాదయాత్రలో పాల్గొని జనప్రభంజనంను చూసి ఇంత మంది కార్మికుల జనప్రభంజనం ప్రైవేటీకరణ వద్దని చెబుతుండంను ప్రభుత్వం గమనించాలన్నారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయడానికి చూస్తే తగిన మూల్యం చెల్లించకతప్పదన్నారు. శనివారం విశాఖ స్టీల్‌ప్లాంట్ కూర్మన్నపాలెం ప్రవేశ ద్వారం నుంచి సింహాచలం తొలిమెట్టు వరకు సాగిన మహాపాదయాత్రలో ఆయన తన సంఘీభావాన్ని ప్రకటించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికే మొగ్గుచూపుతుందన్న సంకేతాలు కార్మికుల్లో తీవ్ర నిరసనలకు కారణమవుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ విక్రయించడం సులువే గాని దాన్ని ఎంత కష్టపడి ఎందరో మహానుభావుల త్యాగాలతో సాధించుకున్నామన్న విషయాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. ఈ విషయమై రా ష్ట్ర ప్రభుత్వం సయితం ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు డి.ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ చేసిన ప్రకటన కార్మిక వర్గంలో అగ్నిజ్వాలలను రేపుతూ మానసిక వేదనకు గురిచేస్తుందన్నారు. మండుతున్న ఎండలను కూడా లెక్కచేయకుండా కార్మికులు మహాపాదయాత్రలో పాల్గొని ప్రైవేటీకరణను నిరసిస్తున్నారన్నారు. కేంద్రమంత్రి ఫగ్గం సింగ్ మాటను సయితం నమ్మలేని స్థితికి కేంద్రం తీసుకొచ్చిందన్నారు. గత రెండేళ్ళుగా కార్మికులు పలురకాలుగా ఎన్నో ఆందోళన కార్యక్రమాను నిర్వహిస్తున్నా కేంద్రం ప్రైవేటకరణవైపే

# హోమియో వైద్యులు జివి.చలపతి సేవలు ఎనలేనివి

## - ఆర్ట్సు కళాశాలలో హోమియో వైద్య హెల్త్‌కేర్ ప్రారంభ కార్యక్రమంలో ఆర్‌జె రత్నాకర్, ఎమ్మెల్యే అనంత



హోమియో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో** ప్రముఖ హోమియో వైద్యులు, దివంగత డాక్టర్ జివి.చలపతి హోమియో వైద్య అభివృద్ధిలో చేసిన సేవలు మరువలేనివని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్‌ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలు కొనియాడారు. నగరంలోని ఆర్ట్ ్స కళాశాల ఆవరణంలో నూతనంగా నిర్మించిన జివి చలపతి మెమోరియల్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను శనివారం ఆర్‌జె రత్నాకర్‌తోకలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రముఖ హోమియో వైద్యునిగా జివి చలపతి దేశంలోని అనేక ప్రాంతాల్లో శిక్షణను ఇచ్చి ఎందరినో వైద్యులుగా తయారు చేశారన్నారు. హోమియో వైద్యంలో డాక్టర్ చలపతి స్ఫూర్తితో ఎందరో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారని కొనియాడారు. నగర ప్రజలకు మరింత హోమియో వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా జివి చలపతి మెమోరియల్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభించడం గొప్ప కార్యక్రమం అన్నారు. తమ వంతు సహకారాన్ని సంస్థకు అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ట్ ్స కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, ఫస్ట్ రోడ్ శివాలయం మాజీ చైర్మన్ బిజె.వేణుతోపాటు, మార్కెట్ యార్డు చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్, వివేకా నంద జ్ఞాన కేంద్రం నిర్వహకులు రాజశేఖర్‌రెడ్డి, కార్పోరేటర్ శేఖర్‌బాబు, జివి చలపతి కుటుంబీకులు హోమియో వైద్యులు పాల్గొన్నారు.

# 18న రామప్పలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు

**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం ఘనంగా నిర్వహిం చనున్నారు. రామప్ప దేవాలయం గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసేందుకు ప్రపంచ వారసత్వ దినోత్సవం జరుపను న్నారు. ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్‌తో కలిసి ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, వెజిటేరియన్ స్టాల్స్ ఏర్పాటు చేయుట, ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో వి.ఐ.పి, వి.వి.ఐ.పిలు, వాహన పార్కింగ్ కోసం వేరు వేరుగా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు.

రామప్ప దేవాలయం ప్రాంగణంలో శానిటేషన్, పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రత పరిశుభ్రత పాటించాలని, పర్యాటకుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రామప్ప దేవాలయం దేదీప్యమానంగా వెలుగొందుటకు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో అలంకరణ చేయడం, అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయుటకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షార్ట్ సర్క్యూట్ అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుబాటులో ఫైర్ ఇంజన్ ఉంచేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నారు.

### త్సవాలకు హాజరుకానున్న ప్రముఖులు

ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా రామప్ప దేవాలయానికి ఈ నెల 18న ప్రముఖులు హాజరుకానున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కల ్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తెలంగాణ జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావు హాజరుకానున్నారు. అలాగే సీని ప్రముఖ హీరో చిరంజీవి, సంగీత దర్శకులు శివమణి, సింగర్ కార్తీక్, బలగం సినిమా టీం హాజరుకానున్నారు. వారసత్వ దినోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# తొలి షెడ్యూల్ పూర్తి

పవన్ కల్యాణ్ తన బ్లాక్‌బస్టర్ గబ్బర్‌సింగ్ దర్శకుడు హారీష్ శంకర్‌తో మరో మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం చేతులు కలిపారు.. ప్రఖ నిర్మాత సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రధాన తారాగణం ఇతర ముఖ్య నటీనటులపై తెరకెక్కించిన కీలక సన్నివేశాలతో ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈసినిమా మొదటి షెడ్యూల్ ఈ వారంలో ముగిసింది. ఎని మిది రోజులు పాటు జరిగిన మొదటిషెడ్యూల్‌లో మేకర్స్ పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.. స్టంట్ డైరెక్టర్ ద్వయం రామ్‌లక్ష్మణ్ పర్యవేక్షణలో పవన్‌కల్యాణ్ పవన్ కల్యాణ్ వెయ్యి



మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనగా హై ఓల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు తెరకెక్కిం చారు.. మరియు పలువురు పిల్లలతో వినోదభరితమైన సన్నివేశాలు తెరకెక్కించారు.. అలాగే రొమాంటిక్ సన్నివేశాలను, భారీగా రూపొందిన పోలీసు స్టేషన్ సెట్‌లో మరికొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. నాయిక శ్రీలీల తో పాటు నర్రా శ్రీను, చమ్మక్‌చంద్ర, గిరి, టెంపర్ వంశీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో నిండిన కథతో ఈచిత్రం భారీ స్థాయిలో రూపొందుతోంది.. అశుతోష్ రాజా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు నటిస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఇతర వివరాలు తదుపరి షెడ్యూల్ వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

## 'రామబాణం' ఆస్థాయిలో పెద్ద విజయం సాధిస్తుంది: గోపీచంద్

గోపీచంద్ హీరోగా చేస్తున్న చిత్రం రామబాణం.. ప్రమోషన్స్ జోరు పెంచారు.. శ్రీవాస్ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇప్పటికే ఈసినిమా ప్రామిసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ నెలకొల్పింది.. ఈసినిమా ఫస్ట్ సింగిల్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. కర్నూలులో గ్రాండ్‌గా జరిగిన ఈవెంట్‌లో సెకండ్ సింగిల్ పాటను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. మిక్కీ జే మేయర్ అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఈ పాటలో




గోపీచంద్, ఖుష్బూ, జగపతిబాబు, డింపుల్ హాయత్ అందరూ సంప్రదాయదుస్తుల్లో ఆకట్టుకున్నారు.. ఈసందర్భంగా హీరో గోపీచంద్ మాట్లాడారు.. నిర్మాత విశ్వప్రసాద్‌గారితో తనకు తొలి చిత్రమన్నారు. ఆయనకు విజయాలు వస్తున్నాయన్నారు.. ఇలాగే మంచి సినిమాలు చేస్తూ ఇంకా చాలా పెద్ద నిర్మాత అవ్వాలని ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలనకుంటున్నట్టు తెలిపారు. లక్ష్యం, లౌక్యం వంటి విజయవంతమైన చిత్రాలు చేశానని, ఈ చిత్రం కూడ ఆస్థాయలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. సినిమాను చాలా బాగా తీశారన్నారు. ప్రేక్షకుల ఆశీర్వాదం తప్పక ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో టీజీ వెంకటేష్, దర్శకుడు శ్రీవాస్, డింపుల్ హాయతి, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రానికి కూచిభొట్ల వివేక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 5న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

## 'నారాయణ అండ్ కో' నుంచి పాట

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. చిన్న పాపిరెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా శినవారం ఈచిత్రం మ్యూజిక్ జర్నీని స్టార్ట్ చేశారు. ఈచిత్రం నుంచి దండక డన్ డన్ అనే పాటను విడుదల చేశారు. ఫుల్



పైసా వసూల్ సాంగ్ ఇది. నాగవంశీ ఈ పాటను క్యాచిఫుల్ ట్యాపింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. రాహుల్ సిప్లిగంజ్ ఈ పాటను ఫుల్ ఎనర్జిటిక్‌గా ఆలపించారు. పూర్ణచారి లిరిక్స్ అందించారు. ఈ పాట కొరియోగ్రఫీ చాలా డిఫరెంట్‌గా ఉంది.. లాటరీ తగిలిన ఆనందలో నారాయణ అండ్ కో కింగ్స్‌లా ఫీలవుతూ రాజుల వస్త్రధారణలో హంగామా చేయటం ఆకట్టుకుంది.. ఈ పాటలో సుధాకర్ కోమాకులతోపాటు దేవి ప్రసాద్, ఆమని దాదాపు నారాయణ అండన కో అంతా సందడి



## మరో అరుదైన ఘనత

ప్రతిష్టాత్మక ఐఎండిబి ప్రముఖ భారతీయ సెలబ్రిటీల జాబితాలో ప్రముఖ నటి రష్మిక మందన్న చేరింది.. ఆమె 3వ స్థానంలో నిలిచింది. మంచి నటన, ప్రతిభ క్రేజ్‌తో ఈ వారం ఐఎండిబి పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ ఫీచర్ల జాబితాలో చేరినందుకు రష్మిక మందన్న అభిమానులు సంతోషంలో మునిగితేలుతున్నారు. కాగా ఇటీవల ఆమె తన పుట్టిరోజును జరుపుకున్న సంగతి తెలిసిందే.. కాగా ఇంటర్నెట్‌లో ఎక్కువగా మాట్లాడుకునే సెలబ్రిటీల్లో ఆమె ఒకరు. ఈసందర్భంగా ఐఎండిబి ట్వీట్ చేసింది.. 'గతవారం అభిమానులు ఆమె పుట్టినరోజును జరుపుకున్నారు. పుష్ప 2 టీజర్ విడుదలతో ఐయామ్ రష్మిక ఐఎండిబి పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ ఫీచర్‌లో3వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం ఆమె తెలుగు , తమిళ ద్విభాషా చిత్రం 'రెయిన్'లో నటిస్తోంది.. ఈచిత్రానికి శాంతరూలన్ దర్శకత్వం వహిస్తున్నారు.. అంతేకాకుం డా త్వరలో వెంకీ కుడుముల , నితిన్ తదుపరి చిత్రంలో,అల్లు అర్జున్ పుష్ప2 సెట్స్‌లోకి చేరనున్నారు.. హిందీలో ఆమె రణబీర్ కపూర్‌తో చేస్తున్న యానిమల్ విడుదలకు రెడీ అవుతోంది.

## మోహన్‌లాల్ కొత్త చిత్రం లుక్

కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ కొత్త చిత్రం 'మలైకొట్టై వలిబన్' ప్రకటన వచ్చినప్పటి నుంచి అందరూ సినిమా గురించి ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. అందుకు బ్రిలియంట్ డైరెక్టర్ లీజో జోస్ పెల్లిసరీ ఈచిత్ర దర్శకుడు రావటం మరో కార ణం.. విషు పర్వదినానా టీం చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. ఒక యాక్షన్ సీక్వెన్స్‌లో మోహన్‌లాల్ ఇంటెన్స్‌లుక్‌ను ఫస్ట్‌లుక్‌గా విడుదల చేశారు. ఈ సీన్ తెరపై చూస్తున్నపుడు ఎంత ఉత్కంఠగా ఉండనుందో ఈ ఫస్ట్‌లుక్



చూస్తే తెలుస్తోంది... జానీ మేరీ క్రియేషన్స్, సెంచరీ ఫిల్మ్స్, మాక్స్ ల్యాబ్ బ్యానర్లపై బేబీ జాన్, కొచుమొన్, అనూప్ నిర్మాతలుగా సంయుక్తంగా ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నా రు. జనవరి 18న రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ప్రారంభమైన షూటింగ్ అక్కడే కొనసాగుతోంది. ఎన్నో అంచనాలున్న ఈచిత్రం గురించి ప్రేక్షకులు చాలా ఎగ్జయిటింగ్‌తో ఉన్నారు. హైబడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రం మలయాళంతోపాటు ఇతర ప్రముఖ భాషలన్నింటిలో విడుదల కానుంది.. మధు నీలకందన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.. ప్రశాంత్ పిళ్లై సంగీతం అందిస్తున్నారు.

## వెట్రిమారన్ నుంచి మరో కల్ట్ మూవీ

వెట్రిమారన్ తమిళ చిత్ర పరిశ్రమలో ప్రముఖ దర్శకుడు, తెలుగులో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ దర్శకుడి విడుతలై సినిమా తెలుగులో విడుదల పార్ట్ 1 తొలిసారి విడుదలై అన్ని చోట్లా మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.. విడుదల పార్ట్ 1 పేరుతో తెరకెక్కిన ఈచిత్రం తాజాగా థియేటర్లలో విడుదలైంది.. ఈచిత్రం ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు




అందుకుంది.. వెట్రిమారన్ ఈ రా స్టోరీని అద్భుతమైన సన్నివేశాలతో తెరకెక్కించారు.. యాక్షన్ సీన్స్ రియలిస్టిక్‌గా ఉన్నాయి. రైలు ప్రమాదసన్నివేశం మొత్తం సినిమాకే హైలెట్‌గా నిలిచింది.. ప్రతి పాత్ర వెనుక ఆయన కృషి తెరపై కన్పించింది.. ఈసినిమాలో సమాజాన్ని ప్రశ్నించే సామాజిక సందేశం మరియు సాధారణ ప్రజలు వ్యవస్థ యొక్క మరోవైపు కూడ చూసేలా చేస్తుంది.. సూరి, విజయ్ సేతుపతి భవానీ శ్రీల నటన కూడ ప్రేక్షకులను ఆశ్చర్య పరిచింది.. వెట్రిమారన్ తెరకెక్కించిన ఈథ్రిల్లర్ మూవీ తప్పక చూడాల్సిందిగా ఉంది.. త్వరలో స్ట్రెయిట్ తెలుగు సినిమాకు దర్శకత్వం వహించే ఆలోచనలో ఆయన ఉనాన్రు. ఆర్ ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ , గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ బ్యానర్లపై ఎల్రెడ్ కుమార్ ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. . ఈచిత్రానికి ఆర్ వేల్‌రాజ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తారు. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు.. గీతా ఫిల్మ్


## 'ఏజెంట్' హై ఆక్టేన్ రోలర్ కోస్టర్ రైడ్: హీరో అఖిల్ అక్కినేని

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని , స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టు ఏజెంట్ .. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రమోషన్స్ జోరుపెంచారు. ట్రైలర్ ఈనెల 18న విడుదల అవుతుందని మేకర్స్ తెలిపారు. కాకినాడలో భారీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ప్లాన్‌చేస్తున్నారు. ఈసంరదర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అఖిల్ మాట్లాడుతూ, ఏజెంట్ మోస్ట్ మెమరబుల్ జర్నీ అన్నారు. మెంట్‌గా, ఫిజికల్‌గా నా జీవితాన్ని మార్చిన చిత్రమన్నారు. నేను మిమ్మల్ని ఇబ్బంది పెడతాను.. మీరు పడాలి..




అని సురేందర్‌రెడ్డిగారు నాకు మొదటి నుంచే చెప్పారన్నారు. ఆరోజే ఆయనకు మాటిచ్చానని అన్నారు. ఆ ప్రామిస్‌తో సినిమా పూర్తిచేశామన్నారు. ఇవాళ నేను కొత్తగా కన్పిస్తున్నానంటే కారణం సురేందర్‌రెడ్డి గారే అన్నారు.. ఏజెంట్ జర్నీ చాలా సంతృప్తి నిచ్చిందన్నారు.. అంతేకాదు మానసికంగా బలాన్ని ఇచ్చిందన్నారు.. ఈ జర్నీలో చాలా మంది భాగమయ్యారని అన్నారు.. సాక్షి చాలా గొప్పగా చేసిందన్నారు ఈసినిమాతో ఆమెకు మరిన్ని అవకాశాలు వస్తాయన్నారు.. మమ్ముట్టిగారు నాకు స్ఫూర్తి అన్నారు.. ఆయనతో స్క్రీన్ పంచుకోవటం చాలా గౌరవంగా ఫీలవుతున్నానని అన్నారు. ఈచిత్రానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారన్నారు.. ఇలాంటి సినిమాను అనిల్‌గారు లాంటి నిర్మాతలే చేయగలుగుతారని, ఏజెంట్‌తో ప్రేక్షకులకు బ్లాక్‌బస్టర్ మూవీ ఇస్తున్నామని ఆయన మొదటి రోజు నుంచే చెప్పారన్నారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, అనిల్ సుంకర, సాక్షి వైద్య, డినో మోరియా, రసూల్ ఎల్లోర్ తదితరులు మాట్లాడారు.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపా రెడ్డి సహనిర్మాతలు .

## 'సైంధవ్'లో మనోజ్ఞగా శ్రద్ధా శ్రీనాధ్




విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్ మూవీ సైంధవ్... ప్రస్తుతం వైజాగ్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. చిన్న విరామం తర్వాత ప్రధాన తారాగణంతో రెండో షెడ్యూల్ వైజాగ్‌లో జరుగుతోంది. ఈచిత్రంలో శ్రద్ధా శ్రీనాధ్ హీరోయిన్‌గా నటిస్తోంది. శనివారం ఆమె పాత్రను మనోజ్ఞగా పరిచయంచేశారు.. పోస్టరలో ఏదో లోతుగా ఆలోచిస్తున్నట్టు చాలా సీరియస్‌గా కన్పిస్తోంది.. చేతిలో లంచ్ బాక్స్‌తో కారులో కూర్చొని ఉంది.. కానీ ఆమె దృష్టి మరెక్కడో ఉంది.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి పరిచయం అవుతున్నారు. ఇతర నటీనటులను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈచిత్రాన్ని అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.

## 'ఊహాలో తేలాల' ఆల్బమ్ సాంగ్

అభయ్ ప్రొడక్షన్స్‌లో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రూపొందిన ఊహాలో తేలాల..ఆల్బమ్ సాంగ్ ఆవిష్కరణ తాజాగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది.. ధనుంజయ్ ఆధ్వర్యంలో రూపొందిన ఈఆల్బమ్ సాంగ్‌ను సంగీత దర్శకులు కోటి, ఆర్పీ పట్నాయక్ కలిసి ఆవిష్కరించారు. ఈ సాంగ్ లాంచ్ వేడుకకు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సిఇఒ రమణస్వామి నాయుడు,



రచయిత లక్ష్మీభూపాల, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, సుబ్బారావు వంటి వారు హాజరయ్యారు.. ఈసందర్భంగా అభయ్ ప్రొడక్షన్స్ అధినేత ధనుంజయ్ మాట్లాడారు.. ఈ ఆల్బమ్‌లోని పాటలు మనసుకు హత్తుకునేలా చిత్రీకరించటం జరిగిందన్నారు. మా డైరెక్టర్ ఫణి గణేష్ అద్భుతంగా ఈ పాటను చిత్రీకరించారనానరు. ప్రముఖ నేపథ్య గాయకులు కారుణ్య, చిన్మయి, యాసిన్ నజీర్ వంటి ప్లేబ్యాక్ సింగర్స్ ఆలపించిన ఆల్బమ్ అన్నారు. అలాగే ఇందులో నటించిన వారు కూడ జీవం పోశారన్నారు. వారందరినీ మీ ముందుకు తీసుకొస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.



తాజాగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నిఖిల్

# కాపడంలో జాగ్రత్తలు అవసరం



దెబ్బ తగిలినా, తలనొప్పిగా ఉన్నా ఎక్కువగా మన నోటి నుంచి వచ్చే మాట 'కాపడం పెట్టారా' అనే! సందర్భాలను బట్టి, వేడి, చల్లవి ఎంచుకుంటుంటాం. ఆ విషయంలో పొరపాటు చేయ ట్టేదు కదా? నిపుణులేం అంటున్నారో చదివేయండి.

**పెద్ద గాయాలు..** నొప్పి లాగేస్తుందని వేడి కాపడం పెడుతుంటారు. కానీ.. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితేసే అవకాశాలే ఎక్కువ. ఇలాంటప్పుడు చల్లటి కాపడం మేలు. ఇది వాపుని తగ్గించడమే కాదు ఇన్‌ఫ్లమేషన్‌నీ దరి చేరనీయదు. గాయం మాని, ఎముకల్లో నొప్పిలా అనిపిస్తే అప్పుడు వేడి కాపడాన్ని ఆశ్రయించొచ్చు.

**ఆర్థరైటిస్..** జాయింట్ల వద్ద నొప్పి, పట్టేసినట్లు అనిపించడం సాధారణమే. దీనికి టబ్‌లో గోరువెచ్చని నీటిని నింపి దానిలో కొద్దిసేపు ఉండటమో.. కాస్త ఎక్కువసేపు స్నానం చేస్తే ఉపశమనం దొరుకుతుంది. మరీ వేడి నీటితో కాపడం, స్నానం రెండూ మంచిది కాదు.

**తలనొప్పి..** ఎంత ఆలస్యంగా పడుకున్నా ఉదయాన్నే నిద్రలేవడం, విరామం లేకుండా పని చేయడం మనలో చాలావరకూ తలనొప్పికి కారణాలు. చల్లని నీటిలో ముంచిన వస్త్రాన్ని తలకు చుట్టండి. నుదురు, కళ్లను కప్పేలా ఉంచి చూడండి. పోటు వస్తున్నట్లుగా ఉండే తలనొప్పికి ఇది చక్కని పరిష్కారం. తలలో నరాలు లాగినట్లుగా, మెడ కూడా నొప్పి అనిపిస్తోంటే వేడి కాపడం ప్రయత్నించొచ్చు.

**బెణికిందా..** పనిహడావుడిలో, నిద్రలో కండరాలు పట్టేయడం, బెణకడం లాంటివి జరగడం మనకు పరిచయమే. అలాంటప్పుడు వాపు కనిపిస్తే మొదట ఐస్‌తో కాపడం పెట్టండి. తగ్గింది అనిపించాక తిరిగి వేడి కాపడం పెడితే కండరాలకు విశ్రాంతి లభిస్తుంది. అయితే మరీ శరీరం మీద భరించలేనంత వేడిని మాత్రం ఉపయోగించొద్దు. నొప్పి భరించలేనట్లుగా ఉంటే ఈ ఇంటి చిట్కా పక్కన పెట్టి వైద్యులను సంప్రదించడం మేలు. ❑

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ..

'మంచి ఉద్యోగం సాధిస్తే నా ఒక్కదానికే లాభం.. సేవా మార్గంలోకి వెళితే పదిమందికీ సాయపడొచ్చు'.. అని నమ్మింది **ఊహా మహంతి**. దానికోసం తన భవిష్యత్ పక్కన పెట్టి, తాత, నాన్నలకు సేవా వారసురాలైంది. గిరిజనులు, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఈ పాతికేళ్ల అమ్మాయిని గూర్చి తెలుసుకుందాం..

తాతగారు మహంతి గణపతిరావు సర్పంచిగా చేశారు. రాజకీయాలు మాని నేరుగా ప్రజలకి సాయపడొచ్చని 1991లో 'రూరల్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ' ప్రారంభించారు. దాని ద్వారా అప్పట్లోనే మా ఊరితోపాటు చుట్టుపక్కల గ్రామాలన్నింటిలో మద్య నిషేధాన్ని సాధించారు. ఆదివాసీల అభివృద్ధికీ కృషి చేశారు. ఆయన తదనంతరం బాధ్యతలను నాన్న సురేష్ మహంతి తీసుకున్నారు., మాది విజయనగరం జిల్లా గరుగుబిల్లి. అమ్మ సుధ, నాకో తుమ్ముడు. లా పూర్తిచేశా. చిన్నప్పట్నుంచీ నాన్న, తాతలను చూసి నేనూ వాళ్ల బాటలోనే నడవాలనుకున్నా. అయిదేళ్లగా మా సంస్థ ద్వారానే సేవలందిస్తున్నా.

గిరిజన గ్రామాల్లో కనీస వసతులూ కరవే ! అక్కడ పర్యటిస్తున్నప్పుడు చిన్నపిల్లలు, ఆడవాళ్ల కోసం ప్రత్యేక కార్యక్రమాలు అవసరం అనిపించింది. బ్యాగు, పుస్తకాలు కొనుక్కొనే స్థోమత లేక పిల్లలు చదువు మానేసేవారు. వారికోసం పుస్తకాలు, కలర్ పెన్సిళ్లే కాదు లంచ్‌బాక్స్, నీళ్ల సీసా వంటి 13 అత్యవసర వస్తువులతో ఏటా 1500 వరకు స్కూల్ బ్యాగులు అందిస్తున్నాం. గ్రామాల్లో సర్వే చేసి, ఆ వస్తువులను నిర్ణయించాం. నెలసరి శుభ్రతపై అవగాహన లేకపోవడం, ఆ సమయంలో ఎంతోమంది అమ్మాయిలు స్కూలు మానేయడం గమనించా. దీంతో అనారోగ్య సమస్యలే కాదు.. చదువులోనూ వెనకబడేవారు. వీటిపై అవగాహనతోపాటు శానిటరీ న్యాప్కిన్లనీ అందిస్తున్నాం. దీంతో విద్యార్థుల హాజరే కాదు. ఉత్తీర్ణులవుతున్న వారి శాతమూ పెరిగింది. కరోనా ఉద్ధృతంగా ఉన్న సమయంలోనూ నిత్యావసర సరకులు, మందులు వంటివి అందించాం. వలసదారులకు వాహనాలూ, బస ఏర్పాటు చేశాం.

**నేర్పించడమే కాదు...** చిన్న సమస్యలకీ ఎవరిని సంప్రదించాలో తెలియదిక్కడి గిరిజనులకు. వాళ్ల అమాయకత్వాన్ని అసరాగా తీసుకొని అక్రమ రవాణా, ఆడపిల్లలను వ్యభిచార గృహాలకు అమ్మేయడం లాంటివీ ఎక్కువే వీటిపైనా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. ఉపాధి లేకపోవడమే అసలు సమస్య కాబట్టి, టైలరింగ్, బ్యూటీ, ఎలక్ట్రీషియన్, సెల్‌ఫోన్ రిపేరింగ్‌ల్లో శిక్షణిప్పిస్తున్నాం. ఉద్యోగ అవకాశాల్నీ చూపిస్తున్నాం. గ్రామాల్లో తిరిగి వారికి అవసరమైన వస్తువులు, మందులు వంటివీ పంపిణీ చేస్తుంటాం. వీటన్నింటికీ విదేశాల నుంచి వచ్చే నిధులే ఆసరా. బాల్య వివాహాలు ఇక్కడ సర్వసాధారణం. అధికారుల సాయంతో ఎన్నింటిని ఆపి ఉంటానో. కానీ.. చెప్పినంత సులువు కాదది. అవతలి వాళ్ల కోపాన్ని తట్టుకుంటూనే నచ్చజెప్పాలి. మొదట్లో భయమేసినా.. ఒకమ్మాయి భవిష్యత్తు ముందు భయం చిన్నదనిపించేది. వాళ్లలో ఒకరిలా కలిసిపోయి చిన్నవయసులో పెళ్లి, గర్భం కారణంగా వచ్చే అనారోగ్యాలను వివరిస్తుంటా. దీంతో వాళ్లూ అర్థం చేసుకుంటారు.





**అలా అన్నవారే......** మొదట్నుంచీ టాపర్‌నే. చదువయ్యాక సేవ చేస్తానంటే 'ప్రాక్టీస్ పెట్టుకోక ఎందుకివన్నీ? ఇంత చదువూ చదివి ఊళ్లు పట్టుకొని తిరుగుతావా' అంటూ చాలామంది ప్రశ్నించారు. కానీ ఇంతమందికి సాయపడుతున్నానన్న ఊహే నాకు సంతృప్తినిస్తుంది. మొదటిసారి గిరిజన పిల్లలకు బ్యాగులిచ్చినప్పుడు పరిగెత్తుకుంటూప వచ్చి నన్ను హత్తుకున్నారు. బాల్య వివాహాన్ని తప్పించుకున్న అమ్మాయిలు చూపే కృతజ్ఞత, వాళ్ల అమ్మానాన్నలు 'మీ వల్లే మా అమ్మాయి బాగా చదువుకుంటోంది. ఉద్యోగం చేసుకుంటోంది' అంటోంటే ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఒకప్పుడు నన్ను వారించిన వారే ఇప్పుడు మెచ్చుకుంటున్నారు. కలిసి పని చేస్తున్నారు కూడా. అదీ విజయమేగా! సివిల్స్ సాధింఇ.. సేవలను విస్తృతం చేయాలనుంది. గిరిజన ప్రాంతాలవాళ్లు.. ముఖ్యంగా అమ్మాయిలు వాళ్లకాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయాలన్నది నా కోరిక. ❑

# వ్యాయామనికి కొంత సమయం..

మనకుండే పనుల్లో సమయం దొరక్క వ్యాయామం చేసేందుకు జిమ్‌కి వెళ్లడానికి సంకోచిస్తాం. ప్రస్తుతం తీసుకుంటున్న రిఫైన్డ్ ఆహార పదార్థాలు కావచ్చు. వాతావరణం ప్రభావం కావచ్చు చిన్నవయసులోనే ఎన్నో అనారోగ్యా లకు గురవుతున్నాం. ఇంటిల్లిపాది బాధ్యతలు చూసుకునే మనం

- యోగా, ధ్యానం చేయడం వల్ల శరీరాకృతి చక్కగా ఉంటుంది. రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు తగ్గడమే కాక, నెలసరి సమస్యలు కూడా అదుపులోకి వస్తాయి.
- వ్యాయామాలు చేయటం వల్ల బరువు కూడా తగ్గొచ్చు. రోజూకొంత సమ యం




వీటన్నింటినీ అధిగమించాలంటే ఇంట్లో అయినా సరే కొంత సమయం కేటాయించి వ్యాయామం తప్పనిసరిగా చేయాల్సిందే నంటున్నారు నిపుణులు.

- శరీరం పూర్తిగా సహకరిస్తేనే వ్యాయామం చేయాలని గుర్తుంచుకోండి. ధ్యానంతో మొదలుపెట్టి యోగా, బరువులు ఎత్తడం వంటివి చేయొచ్చు. ప్రారంభంలో మరీ ఎక్కువ సమయం కేటాయించి శరీరం అలిసిపోయేలా మాత్రం వ్యాయామం చేయకూడదు. రోజూ కొంత సమయ పెంచుకుంటూ పోవాలి.
- . ప్లాంక్‌లు, పుషప్‌లు శరీరాన్ని ధృఢంగా ఉంచేందుకు బాగా తోడ్పడతాయి. క్రమంగా థైరాయిడ్ సమస్య అదుపులోకి వస్తుంది.

తేలికపాటి బరువులు ఎత్తడం వల్ల కండరాలు దృడంగా మారతాయి. వీలైతే వాకింగ్‌నూ ఎంచు కోండి. శరీరానికి అలసట కలిగించి హాయిగా నిద్ర పట్టేలా చేస్తుంది. ఒత్తిడి కూడా దరిచేరదు. ❑

## చెలీ చిట్కా

వేపాకులు ఎండబెట్టి కాల్చండి. ఆ బూడిదను మొక్కలపై చల్లండి. ఇలా వారానికోసారి చేస్తే మొక్కలకు కీటకాల బెడద ఉండదు.



# వారి గురించి ప్రార్థించు చాలు..

'నా నీతికి ఆధారమగు దేవా, నేను మొఱ్ఱపెట్టునప్పుడు నాకుత్తరమిమ్ము, ఇరుకులో నాకు విశాలత కలుగజేసినవాడవు నీవే నన్ను కరుణించి నా ప్రార్థన నంగీకరింపుము' (కీర్తన 4:1). దావీదు రాజుకు తనకు ఎదురవుతున్న సమస్యల్లో తన బలాన్ని, సైనికుల బలాన్ని ఆశ్రయించకుండా దేవుడి శక్తిని ఆశ్రయిస్తున్నాడు. దేవుడికే తన బాధను వ్యక్తం చేసుకున్నాడు. అవును దావీదుకు దేవుడిపై అపారమైన నమ్మకం, విశ్వాసం ఉంది కాబట్టే తన ప్రతికూల పరిస్థితుల్లో దేవుడి బలాన్నే నమ్ముకున్నాడు. ఆయనపై విశ్వాసంతో తన శత్రువులతో పోరాడకుండా, వారినుంచి తప్పించుకుని పారిపోయేందుకు ప్రయత్నించేవాడు. వారి కీడుకు ప్రతికీడు తలపెట్టకుండా దేవుడే వారిని శిక్షించాలని ప్రభువును వేడుకున్నాడు. తనపై వస్తున్న నిందల్లోను, తన అనారోగ్య పరిస్థితుల్లోనూ ప్రభువు కృప, దయను ఆధారం చేసుకుని, ప్రార్థించాడు. ఇదే విధంగా మన ఆధ్యాత్మిక జీవితం కూడా ఉండాలి. మనపై ఎవరైనా దాడికి దిగినా, లేక మనపై నిందల్ని వేసినా, హింసించినా, అవమానించినా చాలా త్వరగా రియాక్ట్ అవుతాం. వారిపై ప్రతీకారాన్ని తీర్చుకునేందుకు ప్రయత్నిస్తాం. కానీ పరిశుద్ధాత్మ దేవుడు మాత్రం వారిని క్షమించమని, దాని గురించి ఆలోచించ వద్దని, వారి సంగతి నేను చూసుకుంటాను, అది నాపని నువ్వు, విశ్వాసంతో నన్ను వెంబడించు' అని ప్రేరేపిస్తుంటాడు. యోబు కూడా తనను అవమానించిన తన స్నేహితుల గురించి దేవుడి సన్నిధిలో ప్రార్థించాడు. తద్వారా రెండింతల మేలును పొందాడు. కాబట్టి మనల్ని అవమానించేవారు లేదా ఇబ్బంది పెట్టేవారు ఎవరైనా వారిని క్షమించమని వేడుకుంటూ, వారి రక్షణ గురించి ఓపిగ్గా ప్రార్థించడమే అసలైన భక్తిజీవితం. దేవుడు మనకు అట్టి కృపను అనుగ్రహించుగాక.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పసిపిల్లలతో ప్రయాణాలలో జాగ్రత్త

**ఒక్క రోజు ఊరెళ్లాలన్నా మోయలేనంత లగేజీ తయారవుతుంది. అలాంటిది పసి పిల్లల్ని వెంటపెట్టుకెళ్లాలంటే బ్యాగుల కొద్దీ లగేజీ సర్దుకోవాల్సిందే! ఈ క్రమంలో వారికి అవసరం ఉన్నవే కాదు. అవసరం లేనివీ ముందు జాగ్రత్తగా బ్యాగులో పెట్టుకోవాల్సి వస్తుంది. ఇక పసిపిల్లతో ప్రయాణాలంటే చాలామంది తల్లులు అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రమంలో అత్యవసరం కాకపోతే ప్రయాణాలు మానుకునే వారూ లేకపోలేదు. అయితే కొన్ని సింపుల్ చిట్కాలు పాటించడం వల్ల పసి పిల్లలతో ప్రయాణాల్ని సౌకర్య వంతంగా ఆస్వాదించచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..**

- ❖ పసి పిల్లల్ని వెంట తీసుకెళ్తున్నప్పుడు ఒకటి లేదా రెండు జతల దుస్తులు అదనంగా బ్యాగులో పెట్టుకోవడం మంచిది అలాగే అన్నీ లగేజీ బ్యాగులో పర్దేయ కుండా.. ఒక జత మీకు అందుబాటులో ఉండేలా హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచుకుంటే వెంటనే మార్చడానిక వీలుగా ఉంటుంది.
- ❖ దుస్తులతో పాటు డైపర్లు, వైప్స్, చర్మ సంరక్షణ ఉత్పత్తులు.. తీసుకెళ్లడమూ మర్చిఒవద్దు. దూర ప్రయాణాలైతే క్లాత్ డైపర్లు వాడడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. ఎందు కంటే ఇవి ఎక్కువ తేమను పీల్చుకొని ఎక్కువ సమయం పాటు పొడిదనాన్ని అందిస్తాయి. అలాగే సౌకర్యవంతంగానూ ఉంటాయి.
- ❖ కొంతమంది అవసరం ఉన్నా లేకపోయినా.. పిల్లల ఆట వస్తువులన్నీ బ్యాగులో సర్దుతుంటారు. దానివల్ల లగేజీ బరువు తడిసి మోపెడవుతుంది. కాబట్టి ఈ బరువు తగ్గింఉకోవాలంటే పిల్లలు ఎక్కువగా ఆడుకునే రెండు మూడు ఆట వస్తువుల్ని తీసుకెళ్లడం మంచిది.
- ❖ లాంగ్ డ్రైవ్స్‌కి వెళ్లే వారు. మధ్యమధ్యలో వాహనాన్ని ఆపి.. బేబీకి ఆహారం తినిపించడం, నిర్ణీత వ్యవధుల్లో డైపర్లు మార్చడం వంటివి చేయాలి. అలాగే పచ్చటి ప్రదేశాలున్న చోట కాసేపు సమయం గడిపితే మనసుకు ఆహ్లాదంగానూ ఉంటుంది.
- ❖ కొంతమంది తల్లులు బహిరంగ ప్రదేశాలో పాలివ్వడానికి వెనకాడుతుంటారు. ఇలాంటివారు నర్సింగ్ ప్యాడ్స్, నర్సింగ్ కవర్స్-అప్స్ వెంట తీసుకెళ్తే సౌకర్యంగా ఉంటుంది. అలాగే బాటిల్ ఫీడింగ్ తీసుకునే పిల్లల కోసం అదనంగా పాల బాటిళ్లు, వేడి నీళ్లు, ఫార్ములా.. వంటివి తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి. ఘనాహారం తినే పిల్లల కోసం తినడానికి సిద్ధంగా ఉన్న పదార్థాల్ని/మిక్స్‌లను తీసుకెళ్లడం మంచిది.
- ❖ వాతావరణ మార్పులు పిల్లలపై త్వరగా ప్రభావం చూపుతాయి. కొంతమంది చిన్నారులకు నీళ్ల మార్పిడి వల్ల జలుబు, దగ్గు.. వంటివి తలెత్తచ్చు. కాబట్టి పిల్లలకు సంబంధించిన మందులు టానిక్స్, వెంటే ఉంచుకోవాలి. తద్వారా వెళ్లిన చోట ఇబ్బంది పడాల్సి అవసరం రాదు.
- ❖ కొంతమంది బేబీ స్ట్రోలర్, బేబీ క్యారియర్.. వంటివి తీసుకెళ్లడం అనవసరం అనుకుంటారు. కానీ ప్రయాణాల్లో రవాణా కోసం వేచి చూడాల్సి వస్తే.. పాపాయిని ఎత్తుకోవడానికి ఇవి సౌకర్యవంతంగా ఉంటాయి. కాబట్టి బరువు అనుకోకుండా వీటిని వెంట పెట్టుకెళ్లడమే మంచిది.
- ❖ చిన్నపిల్లలతో హడావిడి ప్రయాణాలు వద్దు. అది విమానమైనా, రైలైనా, బస్సైనా సరే. నిర్ణీత సమయానికంటే ముందే ఎయిర్‌పోర్ట్/ రైల్వే స్టేషన్, బస్టాండ్‌కు చేరుకోవడం మంచిది. అలాగే దిగేటప్పుడు కూడా అలర్ట్ ఉండాలి.



- ❖ పిల్లలతో ప్రయాణించినప్పుడు ముందు సీట్లను, అది కూడా కిటికీ ఉన్న సీట్లను ఎంచుకోవడం మంచిది. తద్వారా అక్కడ కాస్త ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉంటుంది. వెంట తీసుకెళ్లిన బేబీ సీట్స్/ స్ట్రోలర్‌ని అక్కడ ఫిక్స్ చేస్తే.. ఇటు మీకు, అటు వారికి సౌకర్యవంతంగా ఉంటుంది.
- ❖ ప్రయాణాల్లో పిల్లల్ని తోటి ప్రయాణికులకు అప్పగించడం, ఒంటరిగా వదిలిపెట్టి వాష్‌రూమ్‌కి వెళ్లడం సరికాదు. కాబట్టి చిన్నపిల్లల్ని వెంటపెట్టుకొని ఊర్లకు వెళ్లేవారు.. ఒంటరిగా కాకుండా, భాగస్వామిని లేదంటే ఇతర కుటుంబ సభ్యుల్ని వెంట తీసుకెళ్లడం మంచిది.
- ❖ పసి పిల్లలతో కలిసి వెకేషన్లకు వెళ్లాలనుకునే వారు. చిన్నారులకు సౌకర్యవంతంగా ఉండే ప్రదేశాల్ని ఎంచుకోవడం మంచిది. ఈ క్రమంలో బాగా వేడిగా లేదంటే బాగా చల్లగా ఉంటే లొకేషన్స్ కాకుండా సాధారణ ఉష్ణోగ్రతలుండే ప్రదేశాల్ని ఎంఒకోవాలి. అలాగే కొంతమంది పిల్లలకు బీచ్ వాతావరణం కూడా పడకపోవచ్చు. ❑

# పొట్టుతో వంట రుచులు

పీలర్‌తో చకచకా తొక్క తీసేసి చెత్తబుట్టలో వేసేయకండి. మాలోనూ ఎంతో టాలెంట్ ఉంది' అంటున్నారు కూరగాయలు, పండ్ల తొక్కలు. అవును నిజమే మనం పారేసే తొక్కల్లో విటమిన్లు, మినరళ్లు ఉంటాయి. వీటితో టీ, సాస్, చిప్స్, చట్నీ.. మరెన్నో రుచికరమైన వంటకాలు చేసుకోవచ్చు.

## బీరకాయ పొట్టు చట్నీ



**కావాల్సినవి :** బీరకాయ పొట్టు-పెద్ద కప్పు, నువ్వులు, చింతపండు గుజ్జు, నూనె-రెండు చెంచాల చొప్పున, పచ్చిమిరపకాయలు-నాలుగైదు, వెల్లుల్లి రెబ్బలు-ఏడెనిమిది, తాలింపు దినుసులు-అర చెంచా, ఎండుమిర్చి-రెండు, ఉప్పు-సరిపడా.

**తయారీ :** పొయ్యిమీద బాండీ పెట్టి నువ్వులను చిన్న మంటపై వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో నూనెవేసి వేడయ్యాక శుభ్రం చేసిన బీరకాయ పొట్టును వేసి రెండు, మూడు నిమిషాలు వేయించాలి. మొదట నువ్వులను పొడి చేసుకోవాలి. ఆపై చల్లారిన బీరకాయ పొట్టు, పచ్చిమిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, చింతపండు గుజ్జు, తగినంత ఉప్పు జత చేసి మెత్తగా చేసుకోవాలి. పొయ్యి మీద కడాయి పెట్టి నూనె వేసి తాలింపు గింజలు, ఎండు మిరపకాయలు వేసి వేయించాలి. ఈ పోపును చట్నీలో కలిపిగతే సరి. అంతే కారంకారంగా, రుచికరమైన బీరకాయ పొట్టు చట్నీ సిద్ధం. దీన్ని దోశలు, చపాతీలతోపాటు అన న్నంలో కూడా కలిపి తినొచ్చు. సొరకాయ, క్యారెట్, కీరా తొక్కలతో కూడా ఇలా చేసుకోవచ్చు.

## సొరకాయ పొట్టు వేపుడు



**కావాల్సినవి :** సొరకాయ పొట్టు-కప్పు, ఉల్లిపాయలు-రెండు (చిన్న ముక్కలుగా), పచ్చిమిరప కాయల తరుగు-రెండు పెద్ద చెంచాలు, ఉప్పు-తగినంత, కరివేపాకు రెబ్బలు-రెండు, జీలకర్ర, ఆవాలు-అరచెంచా, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-చిటికెడు, వేయిం చిన పల్లీలు-పావు కప్పు, నూనె-రెండు పెద్ద చెంచాలు.

**తయారీ :** పొయ్యి వెలిగించి పాన్ పెట్టాలి. నూనె వేసి వేడయ్యాక జీలకర్ర, ఆవాలు వేసి, వేగాక పచ్చిమిర్చి తరుగు వేసి వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ ముక్కలను వేయాలి. ఇవి లేత గోధుమ రంగులోకి మారిన తర్వాత అల్లం వెల్లుల్లి ముద్ద వేసి మరోసారి కలపాలి. ఇప్పుడు సొరకాయ పొట్టు, పసుపు, కరివేపాకును వేసి వేయించాలి. ఈ కూరను కలుపుతూనే ఉండాలి. పొట్టు మొత్తం పూర్తిగా వేగిన తర్వాత పల్లీలు వేసుకోవాలి. చివరగా ఉప్పు వేసి రుచి చూడాలి. బీరకాయ పొట్టుతో కూడా ఇలా చేసుకోవచ్చు.

## క్యారెట్ పీల్ సాస్



**కావాల్సినవి :** క్యారెట్ తొక్కలు-రెండు కప్పులు, వేయించిన వాల్‌నట్స్, చీజ్-పావు కప్పు చొప్పున, వెల్లుల్లి రెబ్బలు-రెండు, ఉప్పు, మిరియాల పొడి-చిటికెడు చొప్పున, ఆలివ్ నూనె-పావుకప్పు. **తయారీ :** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ బ్లెండర్‌లో వేసి కాస్త బరకగా బ్లెండ్ చేసుకోవాలి. ఆలివ్‌నూనె పోసి మరోసారి బ్లెండ్ చేసి మెత్తగా చేసుకోవాలి. ఈ సాస్‌ను శాండ్‌విచ్‌లపై రాసుకోవచ్చు. పాస్తా తయారీలోనూ వాడుకోవచ్చు.

## వాటర్‌మెలన్ రిండ్ దోశ



**కావసినవి :** పుచ్చకాయ తొక్కల తరుగు-అరకప్పు, బియ్యప్పిండి, రవ్వ-పావు చొప్పున, శనగపిండి-చెంచా, నీళ్లు-అరకప్పు, ఉప్పు, నూనె-తగినంత. తయారీ : నూనె తప్ప పై పదార్థాలన్నింటినీ మిక్సీ జార్‌లో వేసి మెత్తగా అయ్యేలా చేయాలి. కావాలనుకుంటే మరిన్ని నీళ్లు పోసుకోవచ్చు. ఇప్పుడిది దోశ పిండిలా తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని ఓ ఇరవై నిమిషాలు పక్కన పెట్టాలి. పొయ్యి మీద పెనం పెట్టి వేడయ్యాక నూనె రాసి ఈ పిండతో దోశలను వేసి రెండు వైపులా చక్కగా కాల్చుకోవాలి. కొబ్బరి చట్నీతో తింటే బాగుంటాయి.

## యాపిల్ పీల్ చిప్స్



**కావాల్సినవి :** యాపిల్ తొక్కలు - కప్పు, చక్కెర-మూడు చెంచాలు, దాల్చిన చెక్క పొడి-చెంచా.

**తయారీ :** బేకింగ్ ట్రేలో పర్చ్‌మెంట్ కాగితం వేసి దానిపై యాపిల్ తొక్కలను పరవాలి. దీనిపై చక్కెర, దాల్చిన చెక్క పొడి మిశ్రమం వేసి తొక్కలన్నింటికీ బాగా పట్టేలా కలపాలి. అవెన్‌ను 150 డిగ్రీల సెల్సియస్‌లో ప్రీహీట్ చేసుకోవాలి. ఆ తర్వాత తొక్కలను ట్రే మొత్తం పరిచి అవెన్‌ఓ అదే ఉష్ణోగ్రత వద్ద అరగంట బేక్ చేయాలి. అంతే యమ్మీ యమ్మీ యాపిల్ పీల్ చిప్స్ రెడీ. క్యారెట్, చిలగడ దుంప, ఆలూ, కమలాపండు తొక్కలతోనూ చిప్స్ చేసుకోవచ్చు. అయితే తయారీ విధానం దీంతో పోలిస్తే కాస్త భిన న్నంగా ఉంటుంది.

**లాభాలు...** కొన్ని కూరగాయలు, పండ్ల తొక్కల్లో పోషకాలు అధిక మోతాదులో ఉంటాయి. ఇన్ని పోషక విలువ లున్న ఈ తొక్కలను వృథాగా పారేయకుండా వాటితో సూపులు, రైతా, పచ్చళ్లు, కూరలు, టీలు తయారుచేసుకోవచ్చు. ఈ తొక్కలను శుభ్రం చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచి అవసరమైనప్పుడు వాడుకోవచ్చు. 1. క్యారెట్ పొట్టు, ఆలూ తొక్క, కొత్తిమీర, తోటకూర కాడలను బ్రోత్, స్టాక్‌లలో ఉపయోగించొచ్చు. 2. యాపిల్, పొటాటో తొక్కతో చిప్స్ చేసుకోవచ్చు. 3.యాపిల్ తొక్కతో జామ్‌లు, క్యాండీలు, టీలు,చిప్స్ తయారుచేయొచ్చు. ❑

# ఢిల్లీకేపిటల్స్‌కు వరుసగా ఐదో ఓటమి




## 23పరుగుల తేడాతో ఆర్సీబీ గెలుపు

**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ పరాజయం చవిచూసింది బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలోశనివారం జరిగిన మ్యాచ్‌లో23 పరుగుల తేడాతో ఆర్సీబీ జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 174 పరుగులుచేయగా ఛేదనలో ఢిల్లీ కేపిటల్స్ 151/9కే పరిమితం అయింది. సీజన్‌లోబోణీ కొట్టని ఢిల్లీటీమ్ పాయింట్లపట్టికలో చివరకే పరిమితం అయింది. నాలుగోమ్యాచ్‌ఆడిన ఆర్సీబీ వరుసగా రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపు దిశగా వచ్చింది.
ఢిల్లీ కేపిటల్స్‌కు మొదటినుంచి వరుస షాకులు వచ్చాయి. ఓపెనర్ పృథ్వీషా తర్వాత వచ్చిన మిచెల్‌మార్ష్ యశ్‌ధూల్; అభిషేక్‌పోరెల్‌లు పూర్తిగా నిరాశపరిచారు. కెప్టెన్ డేవిడ్ వార్నర్ 19 పరుగులుచేసాడు. మనీష్‌పాండే 50 పరుగులు చేసి మిడిల్ ఓవర్లలో నిలకడగా ఆడాడు. కానీ బంతులు, పరుగులమధ్య అంతరంపెరిగిపోవడంతో ఆతడు ఒత్తిడికి గురయి టీమ్‌స్కోరు 98 పరుగులవద్ద ఏడో వికెట్‌గా క్రీజును వీడాడు. అలాగే అక్షర్‌పటేల్ 21, లలిత్‌యాదవ్‌నాలుగు, అమాన్‌ఖాన్ 18కూడా ఒత్తిడిని అధిగమించలేకపోయారు. చివరిలో అన్రిచ్‌నోకియా 23 నాటౌట్‌గా 4 బౌండరీలు కొట్టి ఢిల్లీటీమ్ ఓటమి అంతరాన్ని తగ్గించాడు. ఆర్సీబీ బౌలర్లలో విజయ్‌కుమార్‌మూడు మహ్మద్‌సిరాజ్‌రెండు పార్నెల్ హాషరంగా హర్షల్‌పటేల్ ఒక్కోవికెట్‌తీసారు. తొలుతటాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన రాయల్‌ఛాలెంజర్స్ జట్టు ఆరువికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ 50 పరుగులుచేసాడు. కెప్టెన్ డుప్లెసిస్ 22 పరుగులు చేసాడు. గ్లెన్ మాక్స్‌వెల్ 24 పరుగులుచేయగా మహిపాల్ లూమర్ 26పరుగులుచేసాడు.క్రీజులోఉన్నంతసేపు దూకుడుగా ఆడారు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ బౌలర్లలో కుల్దీప్ మార్ష్ రెండేసి వికెట్లు, అక్షర్ లలిత్‌యాదవ్‌చెరొక వికెట్‌తీసారు.



# డీకే.. కామెంట్రీ చెప్పుకోపో!

## డకౌట్‌పై దినేశ్ కార్తీక్ ఫ్యాన్స్ ఫైర్

**బెంగళూరు:** ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ గత ఏడాది ఐపిఎల్‌లో చెలరేగిపోయాడు. ఆర్సీబీని అనేకసార్లు విజయ తీరాలకు చేర్చిన క్రికెటర్‌గాను బెస్ట్ ఫినిషర్‌గాను పేరు తెచ్చుకున్నాడు. ఐపిఎల్ గతసీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 330 పరుగులుసాధించిన డీకే జాతీయ జట్టులోకి వచ్చాడు. ప్రపంచ కప్‌వంటి ఐసిసి టోర్నీల్లో ఆడే ఛాన్స్ రాబట్టాడు. ఇదేక్రమంలో ఐపిఎల్ 2023లో గత ఎడిషన్ మాదిరిగానే మెరుస్తాడని అందరూ ఊహించారు. అయితే అందుకు విరుద్ధంగా పూర్తిగా నిరాశపరిచాడు. దినేశ్‌కార్తీక్ ఇప్పటివరకూ ఈసీజన్‌లో ఆర్సీబీ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడిన డీకే మొత్తంచేసిన పరుగులు పదిమాత్రమే. ఢిల్లీకేపిటల్స్‌తో మ్యాచ్‌లో మరోసారి డకౌట్ అయ్యాడు. దీనితో ఫ్యాన్స్ డీకేపై ఫైర్ అయ్యారు. అంచనాలు అందుకోలేక పోతున్నావు.
ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఎక్కువ సార్లు డకౌట్ అయింది నువ్వే. వెళ్లి కామెంట్రీ చెప్పుకో పో అయినా చాలా మంది డీకేను ధోనీతో పోల్చారు కదా దయచేసి ఇప్పటికైనా అలాచేయడం మానేయండి లేదంటే అలాంటి వాళ్లను జైల్లో పడేయాలి. ధోనీ వరస్ట్ సిట్యూయేషన్‌కూడా డీకే బెస్ట్‌కంటే మెరుగ్గానే ఉంటుందని గుర్తుపెట్టుకోండి అని ఫ్యాన్స్ ట్రోలింగ్ డీకేకు చికాకు పుట్టిస్తోంది.
ఈ డకౌట్‌తో డీకె చెత్తరికార్డు సాధించాడు. ఐపిఎల్‌లో 15సార్లు ఔట్‌అయిన బ్యాటర్‌గా మన్‌దీప్‌సింగ్‌తోకలిసి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 23 పరుగులతేడాతో గెలిచింది.

# అరంగేట్రంలోనే విజయ్‌కుమార్ అదుర్స్

**బెంగళూరు:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఆర్సీబీ రెండు వరుస విజయాల తర్వాత రెండో విజయం నమోదుచేసింది. శనివారం ఢిల్లీకేపిటల్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 23 పరుగుల తేడాతో విజయం అందుకున్నది. ఆర్సీబీ తరపున తొలి ఐపిఎల్ మ్యాచ్ ఆడిన బౌలర్ విజయకుమార్ వైశాక్ అందరినీ ఆకర్షించాడు. తొలిమ్యాచ్‌లోనే మూడు కీలక వికెట్లుతీసి ఢిల్లీపతనం శాసించాడు. పామ్‌లో ఉన్న డేవిడ్ వార్నర్ వికెట్‌ను తీసుక్ను విజయ్‌కుమార్ తొలి ఐపిఎల్ వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. తర్వాత ఆల్‌రౌండర్లు అక్షర్‌పటేల్, లలిత్‌యాదవ్‌ల వికెట్లుతీసి మొత్తం 4 ఓవర్లలో 20 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. ఆర్సీబీ తరపున డెబ్యూ ఐపిఎల్‌మ్యాచ్ ఆడుతూ బౌలింగ్‌లో బెస్ట్‌బౌలింగ్‌ఫిగర్స్ నమోదుచేసాడు. కర్ణాటకకు చెందిన విజయ్‌కుమారక్ష 2020:21 సీజన్లఓ విజయహజారే ట్రోఫీలో కర్నాటక తరపున దేశవాళీ క్రికెట్‌లో అరంగేట్రంచేసి లిస్ట్‌ఎ మ్యాచ్ ఆడాడు. సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫీద్వారా టి20 క్రికెట్‌లోకి వచ్చాడు. కర్ణాటక తరపున రంజీట్రోఫీసీజన్‌బరిలోకి ప్రవేశించాడు. ఇప్పటివరకూ పది ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లో 38 వికెట్లు 14 టి20ల్లో 22 వికెట్లు, ఏడు లిస్ట్‌ఎ మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసాడు. యార్కర్లు,నకల్‌బాల్స్ వేయడంలో విజయ్ స్పెషలిస్టు. ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌తో ఆడిన తొలిమ్యాచ్‌లోనే తన బౌలింగ్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలుపెట్టాడు. సిఎస్కే,ముంబయి ఇండియన్స్, ఎల్లెస్జీలకు నెట్‌బౌలర్‌గా వెళ్లాలనిచూసినా ఫ్రాంచైజీలు ఆసక్తిచూపలేదు. కెకెఆర్ నెట్‌బౌలర్‌గా ఛాన్స్ వచ్చింది. ఇక ఆర్సీబీ ఆటగాడు రజత్‌పాటీదార్ గాయపడటంతోఆతనిస్థానంలో విజయ్‌కుమార్‌ను రీప్లేస్‌చేసుకుంది.

# ఫ్రాంచైజీలు వెళ్లొచ్చు.. ఆటగాళ్లకు నో!

## సౌదీ లీగ్‌పై బిసిసిఐ కసరత్తులు

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్లు మరేదేశంలోనూ క్రికెట్ లీగ్‌ల్లో ఆడేదిలేదని ఇప్పటికే బిసిసిఐ స్పష్టంచేసినా ఐపిఎల్‌కు మించిన లీగ్‌ను రూపొందిస్తున్నసౌదీ అరేబియా ఫ్రాంచైజీ యజమానులకు సౌదీ కూడా భారీ ఆఫర్ ఇవ్వడంతో ఇపుడు వీరిపరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆ ఆఫర్‌పై బిసిసిఐ స్పందించినట్లు తెలుస్తోంది. తమ టాప్ ఆటగాళ్లు ఆడకపోయినా విదేశీలీగుల్లో భాగస్వామ్యం కాకుండా ఫ్రాంచైజీలను మాత్రం అడ్డుకోబోమని తెలిపింది. ప్రస్తుతం భారత క్రికెట్‌కు ఆడుతున్న టాప్ ప్లేయర్ అయినా సరే విదేశీ లీగుల్లో పాల్గొనేందుకు అనుమతించబోమని, ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అక్కడికి వెళితే ఆపలేమని అది వారి వ్యక్తిగత నిర్ణయం అని చెపుతోంది. ఇప్పటికే ఐపిఎల్‌ఫ్రాంచూఐజీలు దక్షిణాఫ్రికా,దుబాయ్ లీగ్‌ల్లో జట్లను సొంతంచేసుకున్నాయి. ప్రపంచంలో ఏ లీగులో అయినా తమ జట్టు ఉండాలనికోరుకోవడంలో ఆయా ఫ్రాంచేజీల తప్పులేదని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇపుడు సౌదీప్రారంభించే లీగ్‌లో అక్కడి దేశానికి విదేశీ ఆటగాళ్లు అంటే టీమిండియా ఆటగాళ్లు ఆడాలంటే ఇపుడు బిసిసిఐ అనుమతులు తప్పనిసరి అవుతున్నాయనే చెప్పాలి.




# వన్డే కప్‌కు బుమ్రా అయ్యర్ రెడీ!

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా మిడిలార్డర్ బ్యాటర్‌శ్రేయస్ అయ్యర్‌ల ఫిట్‌నెస్‌పై బిసిసిఐ కీలక అప్‌డేట్ ఇచ్చింది. బుమ్రాకు సర్జరీ విజయవంతం అయిందని తెలిపిన బిసిసిఐ ప్రస్తుతం ఈ స్పీడ్‌స్టర్ వెన్నునొప్పినుంచి పూర్తిగా కోలుకున్నట్లు తెలిపింది. ఇకశ్రేయస్ అయ్యర్‌కు వచ్చేవారం సర్జరీ జరగనుందని పేర్కొంది. వెన్నునొప్పితో బాధపడుతున్న అయ్యర్ రెండువారాలపాటు వైద్యులపర్యవేక్షణలోనే ఉంటాడని, తర్వాతనే ఎన్‌సిఎకు వస్తాడని బిసిసిఐ వెల్లడించింది. వెన్ను దిగువభాగంలో తీవ్ర నొప్పితో అల్లాడుతున్న జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ జరిగింది. ఆతడు ఇపుడు పూర్తిగా కోలుకున్నాడు. స్పెషలిస్టులసూచనమేరకు ఈఫాస్ట్‌బౌలర్ ఆరువారాలపాటు రీహ్యాబిలిటేషన్ సెంటర్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో ఆతడు ఎన్‌సిలో శిక్షణకు వస్తున్నట్లు బిసిసిఐ తెలిపింది. అయ్యర్‌కూడా వచ్చే వారం సర్జరీకి వెళుతున్నాడని, సర్జరీ పూర్తి అయ్యాక ఎన్‌సిఎకు వస్తాడని బిసిసిఐ స్పష్టంచేసింది. కాగా బుమ్రా మాదిరిగానే అయ్యర్‌కూడా పూర్తిగా కోలుకుంటే టీమిండియా మరింత పటిష్టం అవుతుంది. వన్డే వరల్డ్‌కప్‌నాటికి బుమ్రా జట్టులోకి వస్తాడని తెలుస్తోంది. మరోవైపు అయ్యర్‌సైతం ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు దూరం అయినా ప్రపంచకప్ టోర్నీకి అందుబాటులోకి వచ్చే ఛాన్స ఉంది.

# తుస్సుమనిపించిన కొత్తపెళ్లికొడుకు మార్ష్

**బెంగళూరు:** పెళ్లిచేసుకున్న వెంటనే నాలుగురోజులకే జట్టులోకి వచ్చిన కొత్తపెళ్లికొడుకు మిచెల్‌మార్ష్ బెంగళూరుజట్టుతో జరిగిన మ్యాచ్‌లో తుస్సుమనిపించాడు. మరోసారి మ్యాచ్‌లో డకౌట్ అయి ఫ్యాన్స్‌కు తీరని నిరాశ మిగిల్చాడు.అసలు ఢిల్లీ కేపిటల్స్‌కు కాలం కలిసిరాలేదు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌ల్లోను ఓటమి చవిచూసింది. ఎంతో ఇరగదీసేస్తాడని అంచనాలువేసిన మిచెల్‌మార్ష్‌కూడా డకౌట్‌తో పూర్తిగా నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్‌గాపేరున్న మార్షల్ డకౌట్ కావడంతో ఆజట్టు స్థైర్యాన్ని దెబ్బతీసింది. నాలుగు బతులు ఆడిన మార్ష్ ఖాతా తెరవకుండానే పార్నెల్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ క్యాచ్‌కు వెనుదిరిగాడు.ఐపిఎల్‌లో తొలిరెండుమ్యాచ్‌లు ఆడిన మిచెల్‌మార్ష్ వరుసగా నాలుగుపరుగులేచేసాడు. అనంతరం పెళ్లికోసం ఆసీస్‌కువెళ్లాడు.వారంరోజులు అక్కడే ఉన్నమార్ష్ తన ప్రేయసినే వివాహంచేసుకుని కొత్తపెళ్లికొడుకు ట్యాగ్‌తో ఇండియాకువచ్చాడు. లేడీలక్‌తో అయినా మార్ష్ ఐపిఎల్‌లో చెలరేగుతాడని అందరూ నమ్మితే బోల్తా కొట్టించాడు. కామెంటేటర్లుసైతం కొత్తపెళ్లికొడుకు రష్ అంటూ వ్యాఖ్యానించారు. బౌలింగ్‌లో రెండు వికెట్లతో మెరిసినా బ్యాటింగ్‌లోమాత్రం పూర్తిగా నిరాశపరిచాడు. ఐపిఎల్‌లో 32 మ్యాచ్‌లు ఆడిన మార్ష్ కేవలం 546 పరుగులుమాత్రమేచేసాడు. 27 వికెట్లుతీసాడు. మార్ష్‌ను ఢిల్లీకేపిటల్స్ 6.5 కోట్లకు సొంతంచేసుకుంది. ఐపిఎల్‌కుముందు భారత్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో మార్ష్ చెలరేగాడు. రెండు అర్థసెంచరీలతో సిరీస్‌ను ఆస్ట్రేలియా గెలిచేందుకు ముఖ్య కారణం అయ్యాడు. అయితే ఐపిఎల్‌లో మాత్రం ఫామ్‌మెరుగుపరుచుకోలేకపోతున్నాడు.



# చోక్సీకే కోర్టు తీర్పు అనుకూలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** రూ.13వేల కోట్ల మోసం కేసులో భారత్‌లో వాంటెడ్‌గా ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ న్యాయ పోరాటంలో విజేతగా నిలిచినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆంటిగ్వా, బార్బుడా హైకోర్టు చోక్సీకి న్యాయ పోరాటంలో విజేతగా నిలిచినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆంటిగ్వా, బార్బుడా హైకోర్టు చోక్సీకి అనుకూలంగా తీర్పునిచ్చింది. అతను అక్కడ ఉండడానికి అనుమతినిచ్చింది. అప్పీల్‌లతో సహా అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన పరిష్కారాలను చోక్సీ పూర్తి చేయడానికి ఇది లోబడి ఉంటుందని కూడా పేర్కొంది. గత నెలలో, లియోన్-ప్రధాన కార్యాలయ ఏజెన్సీకి అతను చేసిన విజ్ఞప్తి ఆధారంగా రెడ్ నోటీసుల ఇంటర్‌పోల్ డేటాబేస్ నుంచి అతని పేరు తొలగించారు. భారత దేశంనుంచీ పారిపోయిన చోక్సీ ఆంటిగ్వా, బార్బుడాలో ఆశ్రయం పొందాడు. దాదాపు 10 నెలల తర్వాత 2018లో ఇంటర్‌పోల్ చోక్సీపై రెడ్ నోటీసు జారీచేసింది. తనపై రెడ్ నోటీసు జారీ చేయాలని కోరుతూ సిబిఐ దరఖాస్తును చోక్సీ సవాలు చేశారని, ఈ కేసు రాజకీయ కుట్ర ఫలితంగా జరిగిందని ఆరోపించారు. భారత దేశంలోని జైలు పరిస్థితులు, అతని వ్యక్తిగత భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై కూడా అతను ప్రశ్నలు లేవనెత్తాడు. 7,080.86 కోట్ల రూపాయలను చోక్సీ మోసగించాడని, దేశంలోని రూ.13వేల కోట్లకు పైగా బ్యాంకింగ్ స్కామ్‌లో ఇది ఒకటిగా నిలిచిందని సిబిఐ తన ఛార్జ్‌షీట్లలో పేర్కొంది.



నీరవ్ మోడీ రూ.6వేల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. చోక్సీ కంపెనీలకు రూ.5వేల కోట్లకుపైగా రుణ ఎగవేతపై కూడా సిబిఐ విచారణ చేస్తోంది. 2021 మేలో ఆంటిగ్వా మరియు బార్బుడాలోని తన అభయారణ్యం నుంచి చోక్సీ అదృశ్య మయ్యాడు. పొరుగున ఉన్న డొమినికాలో కనిపించాడు. అక్కడ అతను అక్రమంగా ప్రవేశించడంతో నిర్బంధించారు. దీనిపై ఆయన కోర్టుకు వెళ్లడంతో ఉపశమనం లభించింది.

# విమానాల సంఖ్య కుదిస్తున్న ఎయిరిండియా!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** టాటాల కిందకు వచ్చిన తర్వాత ఎయిరిండియా ఫేట్ మారి పోయింది. ఈ క్రమంలో తాజాగా కంపెనీకి ఉన్న రద్దీ కారణంగా కొన్ని రూట్లలో విమానాల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించింది. సిబ్బంది, విమానాల కొరతతో ఎయిరిండియా తాత్కాలికంగా ఒమన్, దుబాయ్, అబుదాబి, ఖతార్‌లకు విమానాల ఫ్రీక్వెన్సీని తగ్గించాలని నిర్ణయించింది. ఏప్రిల్ చివరి వారం నుంచి మే చివరి వరకు ఢిల్లీ-మస్కట్, ఢిల్లీ-దుబాయ్, ఢిల్లీ-అబుదాబిల మధ్య ఎయిరిండియా రెండు వైపులా ఒక వారపు విమానాన్ని రద్దు చేసిందని తెలిసింది. నెట్‌వర్క్ అలైన్మెంట్ కారణంగా ఎయిరిండియా విమానాల రద్దు జరిగినట్లు ఒక అధికారి తెలిపారు. ఏప్రిల్ 29 నుంచి మే 27 వరకు శనివారాల్లో తన వారపు ఢిల్లీ-మస్కట్ విమానాలను, ఏప్రిల్ 30 నుంచి మే 28 వరకు ఆదివారం వరకు ఢిల్లీ-దోహా విమానాలను నిర్వహించదు. అలాగే ఢిల్లీ-దుబాయ్ విమానాలను మే 2 నుంచి మే 30 వరకు మంగళవారం, మే 3 నుంచి మే 31 వరకు ఢిల్లీ-అబుదాబి విమానాలను బుధవారాల్లో నడపదు. ఎయిరిండియా ఈద్-ఉల్-ఫితర్ తర్వాత మధ్యప్రాచ్యానికి విమానాలను తగ్గిస్తుంది.



ఎందుకంటే ఆ దేశాల్లో ఈదా సెలవుల తర్వాత ట్రాఫిక్ బాగా పడిపోతుంది. ఇదేసమయంలోఇండియాలో స్కూళ్లకు వేసవి సెలవులు ఉంటున్నందున దేశీయ ట్రాఫిక్ పెరుగుతుందని ఎయిరిండియా అధికారి వెల్లడించారు. అంతర్జాతీయ కార్యకలాపాలను వేగంగా విస్తరించాలని చూస్తున్న ఎయిరిండియా టాటా గత ఆరు నెలలుగా సిబ్బందితో పాటు విమానాల కొరతతో పోరాడుతోంది. ఎయిరిండియా బోయింగ్777 విమానాలకు పైలట్ల కొరత కూడా ఉన్నందున డిమాండ్‌ను తీర్చడానికి తాత్కాలిక ప్రాతిపదికన విదేశీపైలట్లను నియమించుకోవాలని కంపెనీ చూస్తోంది.

# వాణిజ్యం

## టాప్ 5 సిఎన్‌జి కార్లు ఇవే..

**ముంబై, ఏప్రిల్ 15:** ప్రస్తుతం దేశీయ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ కార్లకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ అండ్ సిఎన్‌జికార్లు విడుదలవుతున్నాయి. భారతీయ విఫణిలో సిఎన్‌జి కార్లకు డిమాండ్ భారీగానే ఉంది. ఈ తరుణంలో తక్కువ ధరలో సిఎన్‌జి కొనాలనుకునే వారు ఈ బెస్ట్ కార్లను ఎంపిక చేసుకోవచ్చు. మారుతిసుజుకి కంపెనీకి చెందిన ఆల్టో800 మన జాబితాలో చెప్పుకోదగ్గ బెస్ట్ సిఎన్‌జి కారు. మార్కెట్లో తక్కువ ధర వద్ద లభించే వాహనాల్లో మారుతీ సుజుకి 800 సిఎన్‌జి ఉత్తమ మైలేజ్ అందిస్తుందని రుజువైంది. ఎస్-ప్రెస్సో సిఎన్‌జి కూడా మారుతి సుజుకి కంపెనీకి చెందిన బెస్ట్ సిఎన్‌జి కారు. ఇది కేజీకి 32 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుంది. ఎల్‌ఎక్స్ఐ వేరియంట్‌లో మాత్రమే సిఎన్‌జి ఆప్షన్‌లభిస్తుంది.ఇందులో ఒకలీటరు పెట్రోల్‌ఇంజిన్ 56బిహెచ్‌పి పవర్ 82 ఎన్‌ఎమ్ టార్క్ అందిస్తుంది. మారుతి సుజుకి ఆల్టో కే10 కేజీకి 34 కిలోమీటర్ల మైలేజీ అందిస్తూ ఉత్తమ సిఎన్‌జి కారుగా నిలిచింది. ఇందులోని 1.0 లీటర్ కే10 సిరీస్ ఇంజిన్ 56 బిహెచ్‌పి పవర్ 82ఎన్‌ఎమ్ టార్క్ అందిస్తుంది. వ్యాగన్ ఆర్ సిఎన్‌జి ఉత్తమ మైలేజ్ అందించే మారుతి సుజుకి బ్రాండ్. ఒకకేజీ సిఎన్‌జితో 34.05 కిలో మీటర్ల మైలేజ్ అందిస్తుంది.

# బులియన్ మార్కెట్ కళకళ




**ముంబై, ఏప్రిల్ 15:** బులియన్ మార్కెట్లో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ తరుణంలో శనివారం దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.550, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.600 మేర పెరిగింది. కాగా కిలో వెండి ధర రూ.1600 మేర పెరిగింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.61,950గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,650, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,800లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.57,300, 24 క్యారెట్లు రూ.62,500, కోల్‌కతాలో 22 క్యారెట్లు 56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. విశాఖపట్నంలో 22క్యారెట్లు రూ.56,650, 24 క్యారెట్లు రూ.61,800లుగా నమోదైంది. ఇక వెండి విషయానికి వస్తే ఢిల్లీలో కిలో వెండి ధర రూ.79,600లు, ముంబైలో కిలో వెండి రూ.79,600, చెన్నైలో కిలో వెండి ధర రూ.83 వేలు, బెంగళూరులో కిలో వెండి ధర రూ.79,600, కేరళలో కిలో వెండి రూ.83వేలు, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ.79,600లుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.83 వేలు, విజయవాడలో కిలో వెండి ధర 83వేల రూపాయలుగా, విశాఖపట్నంలో కిలో వెండి ధర 83వేల రూపాయలుగా నమోదయ్యాయి.

# జియో సినిమాకు ఇక డబ్బులు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** జియో సినిమా ఒటిటి ప్లాట్‌ఫారమ్ వినియోగదారులకు షాక్ ఇవ్వనుంది. ప్రస్తుతం ఫ్రీగా సర్వీస్ అందిస్తున్న జియో సినిమా త్వరలో ఛార్జీలు వసూలు చేయనుంది. ఇండియన్‌ప్రీమియర్ లీగ్‌ను జియో సినిమా కోట్లు పెట్టి దక్కించుకుంది. ప్రస్తుతం జియో సినిమాలో ఐపిఎల్ మ్యాచ్‌లో ఫ్రీగా అందిస్తోంది. దీంతో జియో సినిమా ఒటిటి సబ్‌స్క్రిప్షన్ భారీగా పెరిగిపోయింది. వ్యూస్ కూడా భారీగా వస్తున్నాయి. అయితే ఐపిఎల్ ముగిసే నాటికి జియో సినిమా ఒటిటికి డబ్బులు వసూల్ చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా జియో సినిమా ప్లాట్‌ఫారమ్‌లో 100 కంటే ఎక్కువ సినిమాలు, టివి సీరియల్‌లను జోడించాలని కూడా ప్లాన్ చేస్తున్నారు. తద్వారా వాల్ట్ డిస్నీ, నెట్‌ఫ్లిక్స్ వంటి దిగ్గజాలకు పోటీ ఇవ్వాలని జియో ప్లాన్ చేస్తోంది. "రిలయన్స్ మీడియా, కంటెంట్ బిజినెస్ ప్రెసిడెంట్ జ్యోతి దేశ్‌పాండే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విస్తరణ తర్వాత జియో ఛార్జింగ్ ప్రారంభిస్తుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. ధరకు సంబంధించి ఇంకా వ్యూహం ఖరారు కానప్పటికీ, త్వరలోనే ఖరారు కానుంది. వచ్చే నెలలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ముగిసేలోపు కొత్త టైటిల్స్ ప్రవేశపెడతామని, అప్పటి వరకు వీక్షకులు మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించవచ్చుని" చెప్పారు. ఐపిఎల్ తర్వాత జియో సినిమాలో సబ్‌స్క్రిప్షన్ చార్జీని ప్రవేశపెట్టవచ్చు. అటువంటి పరిస్థితిలో, మీరు సినిమా లేదా టివి సీరియల్ చూడడానికి రుసుము చెల్లించవలసి ఉంటుంది. ఎంత రుసుము వసూలు చేస్తారనేది జియో సినిమా త్వరలో తెలియచేస్తోంది. ముఖేష్ అంబానీ గ్లోబల్ మీడియా, ఆన్‌లైన్ స్ట్రీమింగ్ దిగ్గజంగా మారడానికి ఈ వేదికను సిద్ధం చేస్తున్నారు.

# చాట్‌జిపిటికి పోటీగా కృత్రిమ మేధ : ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** కనీసం ఆరు నెలల పాటు కృత్రిమ మేధ (ఏఐ) వ్యవస్థలను నిలిపివేయాలని పిలుపునిస్తూ బహిరంగ లేఖపై సంతకం చేసిన టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ ఇప్పుడు సొంతంగా కొత్త కృత్రిమ మేధస్సు సంస్థను ఏర్పాటు చేయనున్నారు.



మస్క్ తన ఏఐ సంస్థను ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారని కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ అనే కొత్త కృత్రిమ మేధస్సు కంపెనీని స్థాపించనున్నారని తెలిపాయి. నెవాడాలో కేంద్రంగా పనిచేయనున్న ఈ కొత్త కంపెనీలో మస్క్ ఏకైక డైరెక్టర్ ఉన్నారు. ఆయన కుటుంబ కార్యాలయాల డైరెక్టర్ జారెడ్ బిర్చాల్‌ను కార్యదర్శిగా పేర్కొంటూ రిజిస్టర్ అయింది. కాగా కృత్రిమ మేధస్సు అభివృద్ధి గురించి గతంలో ఆందోళన వ్యక్తం చేసిన మస్క్ తన కొత్త ప్రాజెక్టుకు నాయకత్వం వహించడానికి శాస్త్రవేత్త ఇగోర్ బాబూస్కిన్‌తో సహా ఇద్దరు మాజీ పరిశోధకులను నియమించినట్లు తెలిసింది. ప్రస్తుతానికి ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ గురించి పూర్తి వివరాలు రహస్యంగా ఉంచినప్పటికీ మస్క్ సత్యాన్ని అన్వేషించే ఏఐ మోడళ్లను రూపొందించడంపై దృష్టిసారించారని తెలుస్తోంది. ప్రముఖ ఏఐ లాంగ్వేజ్ మోడల్ చాట్‌జిపిటికి పోటీగా దీటైన ఏఐ వ్యవస్థను అభివృద్ధి చేయాలని చూస్తున్నట్లు సమాచారం. మస్క్ గతంలో చాట్‌జిపిటిని విమర్శించారు. దీన్ని రాజకీయ పక్షపాతం కోసం, కొందరు వ్యక్తుల నియంత్రణ కోసం అభివృద్ధి చేశారని ఆరోపించారు. అణుబాంబుల కంటే ఏఐ ఎక్కువ ప్రమాదకరం అని, దీనిబదులు అణ్వాయుధాలను తయారీకి అనుమతించడం ఉత్తమం అని వాదించాడు.

# ఐసిఐసిఐ వడ్డీరేట్లు పెంపు

**ముంబై, ఏప్రిల్ 15:** ఐసిఐసిఐ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లు పెంచింది. రూ.2కోట్ల నుంచి రూ.5కోట్ల మధ్య ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. 7 రోజుల నుంచి 10సంవత్సరాల వరకు మెచూరిటీ ఉన్న డిపాజిట్లపై 4.75శాతం నుంచి 6.75శాతంమధ్య వడ్డీరేట్లు పొందవచ్చు. ఐసిఐసిఐ బ్యాంకు ఇప్పుడు ఒక సంవత్సరం నుంచి 15 నెలల కాల వ్యవధితో డిపాజిట్లపై గరిష్టంగా 7.25శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 7 రోజుల నుంచి 29 రోజులలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీరేటును ఇస్తుంది. 30 రోజుల నుంచి 45 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై ఐసిఐసిఐబ్యాంకు 5.50శాతం వడ్డీరేటును అందచేస్తోంది. ఐసిఐసిఐ బ్యాంకు ప్రకారం 46 రోజుల నుంచి 60 రోజుల వరకు డిపాజిట్‌అవధి 5.75శాతం చొప్పున వడ్డీని పొందనున్నాయి. అయితే 61 రోజుల నుంచి 90 రోజులలో ఒకదానికి 6శాతం చొప్పున వడ్డీ లభించనుంది. 91 నుంచి 184 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లు ఇప్పుడు 6.50శాతం వడ్డీని పొందుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.